సూర్య 17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 20 మార్చి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 145
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com చూడండి.

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం శుద్ధ ఏకాదశి తె.4.00, పుష్యమి రా.12.26 వర్జ్యం ఉ.7.23 నుంచి 9.05 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.11.44 నుంచి 12.32 వరకు

## ఎన్‌డిఏ జోరు
# విపక్షాల బేజారు

- తమిళనాట బీజేపీ విస్తరణకు కేఎన్ లక్ష్మణన్ సేవలు నిరుపమానం
- ప్రధాని మోడీ భావోద్వేగం
- పిఎంకెతో పొత్తు ప్రతిపక్ష పార్టీలకు నిద్రలేకుండా చేస్తోంది
- ఎన్‌డీఏ కూటమికి తమిళనాడు ప్రజల గట్టి మద్దతు
- ప్రధాన మంత్రి 'నరేంద్ర మోడీ'


6 లో

లోక్‌సభ ఎన్నికలను దృాఎష్టిలో ఉంచుకుని ప్రధాని 'నరేంద్ర మోదీ' దక్షిణ భారతదేశంపై దృాఎష్టి సారించారు. బీజేపీ నేతృాఎత్వంలోని ఎన్‌డీఏ కూటమికి తమిళనాడు తన మద్దతును గట్టిగా ప్రకటించిందని మోదీ మంగళవారం ప్రకటించారు. తమిళనాడులోని సేలంలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఏప్రిల్ 19న ప్రతి ఒక్క ఓటు బీజేపీ-ఎన్‌డీఏకు వేయాలని తమిళనాడు నిర్ణయించింది. తమిళనాడులో బీజేపీకి ప్రజలు ఇస్తున్న మద్దతు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ మద్దతు ప్రతిపక్ష పార్టీలకు నిద్రలేకుండా చేస్తున్నాయని అన్నారు.

# కేంద్రం స్పందించాలి

- సీఏఏ అమలు వద్దంటూ ఇండియన్ ముస్లింలీగ్ పిటిషన్
- దీనిపై స్పందించాలంటూ కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు
- మూడు వారాలలోపు సమాధానం చెప్పాలని ఆదేశాలు

సీఏఏ అమలు మీద ఇండియన్ ముస్లింలీగ్ దాకలు చేసిన పిటిషన్ మీద స్పందించాలంటూ సుప్రీంకోర్టు కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. మూడు వారాలలోపు ఈ విషయం మీద కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఏప్రిల్ 8లోగా తమ స్పందన తెలియజేయాలని సుప్రీం కేంద్రాన్ని కోరింది. దీని మీద తదుపరి విచారణ ఏప్రిల్ 9న ఉంటుందని ప్రకటించింది.


6 లో

## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్

- నేడు బాధ్యతలు స్వీకరణ
- ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా పనిచేస్తున్నారు
- తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్‌గా అదనపు బాధ్యతలు


3 లో

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు


5 లో

- కీలక వడ్డీ రేట్లపై ఈ వారంలో నిర్ణయం తీసుకోనున్న అమెరికా ఫెడ్
- అమ్మకాలకు మొగ్గు చూపిన ఇన్వెస్టర్లు
- 736 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

## పంథా మార్చిన కేసీఆర్


3 లో

- తెరపైకి బహుజన వాదం
- రానున్న కాలం బీఆర్ఎస్‌దే అనే ధీమా

## కట్టుదిట్టంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి



2 లో

- ప్రభుత్వ వెబ్‌సైట్లలో ప్రజా ప్రతినిధుల ఫోటోలు, ఆడియో వీడియోలు తొలగించాల్సిందే
- ప్రభుత్వ ఆస్తులపై రాజకీయపరమైన ప్రకటనలు ఉండరాదు

## బాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై
# విచారణ వాయిదా

- చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు
- స్కిల్ కేసులో చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో సీఐడీ పిటిషన్
- తదుపరి విచారణను ఏప్రిల్ 16కి వాయిదా వేసిన సుప్రీంకోర్టు

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వచ్చే నెలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.. ఏప్రిల్ 16వ తేదీన ఈ పిటిషన్‌పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నట్టు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం పేర్కొంది.


2 లో

## పట్టు బిగిస్తున్న
# సీఎం రేవంత్ రెడ్డి

- సరికొత్త అస్త్రాలకు పదును
- పకడ్బందీగా వ్యూహాత్మక అడుగులు
- విపక్షాలను దెబ్బకొట్టే రీతిలో వ్యూ
- బీఆర్ఎస్ అస్థిత్వంపై బలంగా దెబ్బ కొడుతున్న వైనం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్ష పదవి హోదాలో వేస్తున్న పాచికలు ఫలితాలను ఇస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను శాసించే దిశగా పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. సంస్థగతంగా అధికార పక్షాన్ని బలోపేతం చేయడం ఒకవైపు, ప్రతిపక్ష పార్టీల నుంచి ఆపరేషన్ ఆకర్ష ద్వారా తమ వైపు తిప్పుకోవడం మరో వైపు అనే సిద్ధాంతాన్ని శరవేగంగా అమలు చేస్తున్నారు.


3 లో

## ఇక పిఠాపురం
# నా స్వస్థలం

- నియోజకవర్గంలో కలియదిరిగిన జనసేనాని పవన్ కళ్యాణ్
- తొలిసారి పర్యటనకు అనూహ్య జనస్పందన
- భీమవరం, గాజువాక, పిఠాపురం నియోజకవర్గాలు నాకు 3 కళ్లు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నానని ఇటీవల ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత పవన్ కళ్యాణ్ తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో తొలిసారి పర్యటించారు.


2 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## రాష్ట్రంలో పాతతరం
# రాజకీయాలు రావాలి

- ఎన్నికల తర్వాత అభివృద్ధిపైనే అందరూ దృష్టి సారించాలన్న లోకేశ్
- విమర్శలు విధానపరంగా మాత్రమే ఉండాలన్న యువనేత
- మంగళగిరిలో బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేశ్ కార్యక్రమంలో వ్యాఖ్యలు

పాతతరం రాజకీయాల్లో విమర్శలు విధానపరంగానే ఉండేవి.. ఎన్నికల తర్వాత అధికార ప్రతిపక్ష నేతల దృాఎష్టి అభివృాఎద్ధిపైనే ఉండేది. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పుడు ఇలాంటి రాజకీయమే కావాలి. పాత తరం రాజకీయం రావాలి అంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, యువనేత నారా లోకేశ్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడేపల్లిలో మంగళవారం నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేశ్ కార్యక్రమంలో అమరావతి ఐకాన్ అపార్ట్ మెంట్ వాసులను లోకేశ్ కలుసుకున్నారు.


2 లో

## 27 నుంచి జగన్
# బస్సు యాత్ర


7 లో


- ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర ప్రారంభం
- తొలుత ఇడుపుల పాయ వైఎస్సార్ ఘాట్ వద్ద సీఎం జగన్ నివాళులు
- ఉదయం కార్యకర్తలతో ఇంటరాక్షన్, సాయంత్రం బహిరంగ సభలు
- 27న ప్రొద్దుటూరులో వైఎస్ జగన్ తొలి బహిరంగ సభ

# ఢిల్లీకి పురందేశ్వరి

- బీజేపీ హైకమాండ్ నుంచి పిలుపు
- 21లోపు బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థులను ప్రకటించే అవకాశం

ఎన్నికలకు సమయం సమీపిస్తుండటంతో.. ఏపీలో రాజకీయం వేడెక్కుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఢిల్లీకి వెళ్లారు. టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా 10 అసెంబ్లీ, ఆరు లోక్‌సభ సీట్లలో ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను హైకమాండ్‌కు అందించనున్నారు. అలాగే పొత్తుపై విమర్శలు చేస్తూ పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు రాసిన లేఖపైనా సమాలోచనలు చేస్తారని తెలుస్తోంది.


2 లో




# రాష్ట్రంలో రాజకీయ శాంతి భద్రతలపై ఈసీ దృష్టి పెట్టాలి : చంద్రబాబు

అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికల వేళ వైసీపీ మరింత రాజకీయ హింసకు దిగుతోందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మరో 50 రోజుల్లో కుర్చీ దిగి ఇంటికి పోయే ముందు కూడా జగన్ హింసా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని చంద్రబాబు మండి పడ్డారు. ఓటమి భయంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న వైసీపీ మూకలు టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నాయని అన్నారు. ప్రజాగళం సభకు వచ్చారన్న కారణంతో గిద్దలూరు నియోజకవర్గం, గడికోటకు చెందిన మూలయ్యను గొడ్డళ్లతో నరికి దారుణంగా చంపేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం, చాగలమర్రిలో ఇమామ్ హుస్సేన్ అనే 21 ఏళ్ల యువకుడిపై కత్తులతో దాడి చేసి బలి తీసుకున్నాయి. మాచర్లలో టీడీపీ కార్యకర్త సురేష్ కారును తగలబెట్టారు. ఈ మూడు ఘటనలపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. వైసీపీ గూండాల హత్యా, ఫ్యాక్షన్ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నా. బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుంది. ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి వైసీపీకి అత్యంత అనుకూలమైనవారే. వైసీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్న ముగ్గురు ఎస్పీల అండచూసుకునే వైసీపీ గూండాలు చెలరేగుతున్నారు. కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలపై తక్షణం దృష్టి సారించాలి. ఎన్నికల ముంగిట పెచ్చరిల్లుతున్న రాజకీయ హింస, శాంతి భద్రతల పరిస్థితిపై సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడు కోరారు.

## బాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై

# విచారణ వాయిదా

**● ఏప్రిల్ 16న మళ్లీ విచారణ ! ● హెూలీ తర్వాత విచారిస్తామన్న ధర్మాసనం**



న్యూఢిల్లీ : ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వచ్చే నెలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.. ఏప్రిల్ 16వ తేదీన ఈ పిటిషన్‌పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నట్టు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం పేర్కొంది.

చంద్రబాబు కుటుంబం ఒక డైరీ పెట్టి... అందులో అధికారుల పేర్లు నమోదు చేస్తున్నట్లు చెవుతోందని, తాము అధికారంలోకి వస్తే... అందరిపై చర్యలు తీసుకుంటామని బెదిరిస్తోందని ప్రభుత్వం తరవు న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్ ప్రధాన ఉద్దేశం ఏమిటని ప్రభుత్వ న్యాయవాదులను జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు. బెయిల్ రద్దు చేయాలని కోరుతున్నట్లు ముకుల్‌రోహత్గి చెప్పారు. స్కిల్ కేసులో బెయిల్ మంజూరు తర్వాత... చాలా పరిణామాలు చోటు చేసుకున్నాయని, నిందితుడి కుటుంబ సభ్యులు అధికారులను, దర్యాప్తు సంస్థను బెదిరిస్తున్నారన్న ముకుల్ రోహత్గి అన్నారు. వెంటనే బెయిల్ రద్దు చేయడానికి అనేక కారణాలు ఉన్నాయని, తక్షణం విచారణ చేపట్టాలని ముకుల్ రోహత్గి కోరారు.

కాగా ప్రభుత్వం లేవనెత్తిన ప్రతి అంశానికి తాము సమాధానం ఇస్తామని చంద్రబాబు తరవు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశిస్తూ.. తదుపరి విచారణ మూడు వారాల తరువాత చేపట్టనున్నట్లు ప్రకటించింది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో హైకోర్టు చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ మరోసారి సుప్రీంకోర్టు విచారణ జరుపనుంది. చంద్రబాబుకు బెయిల్ మంజూరులో తమ వాదనలు, ఆధారాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిందన్న అంశాన్ని కోర్టు పరిగణలోకి తీసుకోలేదని సీఐడీ ప్రధానంగా పిటిషన్‌లో పేర్కొంది.

స్కిల్ కేసులో చంద్రబాబును ఏపీ సీఐడీ అరెస్ట్ చేయగా.. ఆయన రాజమండ్ర సెంట్రల్ జైలులో 50 రోజులకు పైగా రిమాండ్‌లో ఉన్నారు.. ముందు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు.. ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే.. దీంతో. స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టు మెట్లు ఎక్కింది.. ఆ పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం విచారణ జరిగింది. ఈ సందర్భంగా బెయిల్ రద్దుపై ఏప్రిల్ 16న పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని ధర్మాసనం పేర్కొంటి.. విచారణను వాయిదా వేసింది.

## టీడీపీ నేతను వైసీపీ కార్యకర్తలు దారుణంగా నరికి చంపారు



అమరావతి: గిద్దలూరు నియోజకవర్గం గడికోటలో టీడీపీ నేత మూలయ్యను వైసీపీ వర్గీయులు అత్యంత దారుణంగా నరికి చంపారని టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. వైసీపీ రాక్షస జాతికి చెందిన పార్టీ అని విమర్శించారు. మూలయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. తమ కార్యకర్తలు, నేతలపై దాడులు చేసిన వారిని, హత్యలు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. చిలకలూరి పేట ప్రజాగళం సభకు పెద్ద ఎత్తున జనాలను తరలించాడనే అక్కసుతో మూలయ్యను గొడ్డలితో నరికి చంపారని అచ్చెన్న అన్నారు. సొంత బాబాయ్ ని గొడ్డలితో నరికి చంపిన నాయకులను వైసీపీ కార్యకర్తలు ఆదర్శంగా తీసుకున్నారని చెప్పారు. వైసీపీకి ఫ్యాన్ గుర్తును రద్దు చేసి, గొడ్డలి గుర్తును ఈసీ కేటాయించాలని అన్నారు. మూలయ్యను హతమార్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూలయ్య కుటుంబానికి టీడీపీ అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు.

## కాకినాడ ఎంపీ అభ్యర్థిని ప్రకటించిన పవన్



మంగళగిరి: తెదేపా, భాజపాతో పొత్తులో భాగంగా జనసేనకు రెండు పార్లమెంట్, 21 అసెంబ్లీ నియోజకవర్గాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాకినాడ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అభ్యర్థిని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గ నేతలతో పవన్ సమావేశమయ్యారు. కాకినాడ ఎంపీ అభ్యర్థిగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పోటీ చేస్తారని ప్రకటించారు. ఉదయ్ తన కోసం ఎంతో త్యాగం చేశారని, భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి

# కట్టుదిట్టంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి

**● ప్రభుత్వ వెబ్ సైట్లలో ప్రజా ప్రతినిధుల ఫోటోలు, ఆడియో వీడియోలు తొలగించాల్సిందే ● ప్రభుత్వ ఆస్తులపై రాజకీయపరమైన ప్రకటనలు ఉండరాదు ● ప్రభుత్వ ఉద్యోగులు పార్టీల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక ● ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించండి ● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**



అమరావతి: రాష్ట్రంలో జరగనున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ప్రభుత్వ యంత్రాంగాన్నిఆదేశించారు. మంగళవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనాతో కలిసి కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ వెబ్ సైట్లన్నిటిలో ప్రజా ప్రతినిధులకు సంబంధించిన ఫోటోలు, ఆడియో, వీడియోలు వంటివి వెంటనే తొలగించాలని రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులకు సంబంధించిన పొటోలను,ఫ్లెక్సీలను తొలగించాలని ప్రభుత్వ ఆస్తులపై గల రాజకీయపరమైన ప్రకటనలన్నీ తొలగించాలని ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఏశాఖనుంచైనా ఫిర్యాదులు వస్తే సకాలంలో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి కార్యదర్శులకు స్పష్టం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు పార్టీల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటే అలాంటి వారిపై విచారణ జరిపి ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యల తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు సంబంధించిన కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను వివరిస్తూ ఎన్నికల షెడ్యూల్ వెలువడి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక కొత్త పథకాలు ప్రకటించడానికి వీలులేదని స్పష్టం చేశారు. బడ్జెట్ ప్రావిజన్ ఉన్నప్పటికీ నూతన ప్రాజెక్టులు, పథకాలు, రాయితీలు, గ్రాంట్లు మంజూరు, హామీలు, శంకుస్థాపనలు పూర్తి నిషేధమని సీఈవో స్పష్టం చేశారు. వర్క్ఆర్డర్ ఉన్న క్షేత్ర స్థాయిలో పనులు మొదలు కాని పనులు చేపట్ట కూడదని తెలిపారు. పనులు పూర్తయిన వాటికి నిధులు విడుదలలో ఎలాంటి నిషేధం లేదని స్పష్టం చేశారు. వివిధ రకాల ఫించన్లు పంపిణీకి ఎలాంటి అభ్యంతరాలు లేవని చెప్పారు. కోడ్ అమలులోకి వచ్చాక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై సమీక్షలు లేదా వీడియో సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద వివిధ రిజిష్టర్డ్ లబ్దిదారులకు యదావిధిగా ఉపాధి పనులు కల్పించవచ్చని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రాకముందు ఏవైనా పనులకు సంబంధించి టెండర్లు పలిచి ఉంటే ఆప్రక్రియను కొనసాగించుకోవచ్చని కాని టెండర్లను ఖరారు చేయడానికి వీలులేదని సీఈవో మీనా కార్యదర్శులకు తెలియజేశారు. అదే విధంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రసార మాధ్యమాల్లో ప్రభుత్వ నిధులతో జారీ చేసే అన్ని రకాల అడ్వర్టైజ్మెంట్లను నిలిపి వేయాలని పేర్కొన్నారు. పీఎం, సీఎం సహాయ నిధి కింద గుండె, కిడ్ని, కేన్సర్ వంటి రోగులకు అత్యవసర చికిత్సల కోసం సకాలంలో నిధులు మంజూరుకు ఆయా శాఖలకు ఎలాంటి అభ్యంతరం లేదని ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఏ రాజకీయ పార్టీకైనా అనుకూలంగా వ్యవహరించినా లేదా ఆయా పార్టీలు నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా, గిఫ్టులు, ఇతర లబ్దిలు పొందినా అలాంటి వారిపై సిసిఏ నిబంధనలు ప్రకారం ఐపీసీ సెక్షన్ 171, 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 123,129,134,134 ఎ నిబంధనలు ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఇఓ ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు.ఇంకా ఈసమావేశంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించిన పలు సందేశాలను నివృాఎత్తి చేశారు.

ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ కుమార్,వై.శ్రీలక్ష్మి,కె.విజయా నంద్,వర్చువల్‌గా యం.టి కృాఎష్ణబాబు, అనంతరాము పాల్గొన్నారు. ముఖ్య కార్యదర్శులు శశిభూషణ్ కుమార్, హరీశ కుమార్ గుప్త, ప్రవీణ్ ప్రకాశ్, సునీత, కాంతిలాల్ దండే, చిరంజీవి చౌదరి, వాణీ మోహన్, పలువురు కార్యదర్శులు,కమీషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జగన్‌కు ప్రాణహాని ఉందని గతంలో డీజీపీ చెప్పారు



అమరావతి:తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి నేడు మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం జగన్ 'మేమంతా సిద్ధం' పేరిట ఈ నెల 27 నుంచి బస్సు యాత్ర చేస్తుండడంపై ఆయన స్పందించారు. ఈ ఐదేళ్లలో తొలిసారిగా జనంలోకి వస్తున్న జగన్ ను స్వాగతిస్తున్నాం అని వ్యంగ్యం ప్రదర్శించారు. ఎన్నికల కారణంగానే బస్సు యాత్ర పేరుతో జగన్ బయటికి వస్తున్నారని విమర్శించారు. జగన్ ప్రాణాలకు ప్రమాదం ఉందని గతంలో డీజీపీ చెప్పారని, అలాంటప్పుడు బస్సు యాత్ర చేసేందుకు జగన్ ను ఎలా అనుమతిస్తారని ఆనం వెంకటరమణారెడ్డి నిలదీశారు. జగన్ కు ప్రాణాపాయం లేదంటే గతంలో డీజీపీ చెప్పిన మాటలు అబద్ధమా? అని ప్రశ్నించారు. జగన్... హెలికాప్టర్ల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. గతంలో చేసినట్టు పరదాలు కట్టుకుని బస్సు యాత్ర చేస్తారా? అని ఎద్దేవా చేశారు. ఐదేళ్లుగా ప్రజలకు దూరమైనందుకు క్షమాపణ చెప్పి ఆ తర్వాతే బస్సు యాత్ర చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో పాతతరం రాజకీయాలు రావాలి

**● ఎన్నికల తర్వాత అభివృద్ధిపైనే అందరూ దృష్టి సారించాలన్న లోకేశ్ ● విమర్శలు విధానపరంగా మాత్రమే ఉండాలన్న యువనేత ● మంగళగిరిలో బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేశ్ కార్యక్రమంలో వ్యాఖ్యలు**



అమరావతి: పాతతరం రాజకీయాల్లో విమర్శలు విధానపరంగానే ఉండేవి.. ఎన్నికల తర్వాత అధికార ప్రతిపక్ష నేతల దృాఎష్టి అభివృాఎద్ధిపైనే ఉండేది. ఆంధ్రప్రదేశ్ కు ఇప్పుడు ఇలాంటి రాజకీయమే కావాలి. పాత తరం రాజకీయం రావాలి అంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, యువనేత నారా లోకేశ్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడేపల్లిలో మంగళవారం నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేశ్ కార్యక్రమంలో అమరావతి ఐకాన్ అపార్ట్ మెంట్ వాసులను లోకేశ్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. గతంలో చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య లాంటివారు ముఖ్యమంత్రులుగా ఉన్నవుడు విమర్శలు కేవలం విధానపరంగా మాత్రమే ఉండేవని, రాజకీయాలు హుందాగా ఉండేవని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చాక రాజకీయాల్లో హుందాతనం పూర్తిగా నశించిందని ఆరోపించారు. వ్యక్తిగత, విద్వేషపూరిత వ్యాఖ్యలతో రాజకీయ నేతలు ముఖాముఖాలు చూసుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. రాజకీయాల్లో ఇది వాంఛనీయం కాదని లోకేశ్ అభిప్రాయపడ్డారు. విధ్వంసం, కక్ష సాధింపు, డబ్బుతోనే రాజకీయాలు సాధ్యంకాదన్న విషయం గమనించాలని జగన్ కు హితవు పలికారు. అంతులేని సంపద ఉన్నా ఎన్నికల్లో పార్టీని గెలిపించలేదనే విషయం ఇతర రాష్ట్రాల్లోని పార్టీలను చూసి తెలుసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో తగిన ఎకోసిస్టమ్ ను ఏర్పాటు చేస్తేనే పరిశ్రమలు తరలివస్తాయని, హైదరాబాద్ ఐటీ హబ్ గా మారిందంటే దానికి చంద్రబాబు ముందుచూపుతో ఏర్పాటు చేసిన వాతావరణమేనని లోకేశ్ పేర్కొన్నారు. అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ ఏర్పాటువల్ల అక్కడి ప్రజల తలసరి ఆదాయం పెరిగిందన్నారు. చిత్తూరు జిల్లాలో సెల్ ఫోన్ తయారీ పరిశ్రమను చంద్రబాబు అభివృాఎద్ధి చేశారని చెప్పారు. అప్పులు చేయడం ఏ ప్రభుత్వానికైనా సహజమేనని, అభివృాఎద్ధిలో ముందంజలో ఉన్న సింగపూర్, అమెరికా, చైనా, యూరప్ దేశాలు కూడా అప్పులు చేస్తాయని లోకేశ్ వివరించారు. అయితే, తెచ్చిన అప్పులను మౌలిక సదుపాయాలు, అభివృాఎద్ధి కార్యక్రమాలకు వెచ్చించడం వల్ల ఆయా దేశాల్లో సంపద వృాఎద్ధిచెందిందని, పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి ఆస్కారం ఏర్పడిందని వివరించారు. తెచ్చిన అప్పులను సద్వినియోగం చేయకుంటే ఏం జరుగుతుందనే దానికి ప్రస్తుతం శ్రీలంక ఎదుర్కొంటున్న పరిస్థితే చక్కటి ఉదాహరణ అని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రుల అభీష్టానికి వ్యతిరేకంగా, అనివార్యంగా జరిగిన రాష్ట్ర విభజనతో కట్టుబట్టలతో బయటకు వచ్చి ప్రయాణం ప్రారంభించాల్సి వచ్చిందని లోకేశ్ చెప్పారు. అయినప్పటికీ రేయింబవళ్లు శ్రమించి, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలతో పోటీపడి చంద్రబాబు ఏపీకి పరిశ్రమలు తెచ్చారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృాఎద్ధి వైపు నడిపించారని చెప్పారు. అన్నివిధాలా ఆలోచించి, 5 కోట్లమందిని ఒప్పించి అమరావతిని రాజధానిగా నిర్ణయించారని గుర్తుచేశారు.

అభివృాఎద్ధి వికేంద్రీకరణ అంటే ఏమిటో చంద్రబాబు చేసి చూపించారని తెలిపారు.

ప్రపంచంలోని అభివృాఎద్ధి చెందిన దేశాల్లో ఎక్కడా మూడు రాజధానులు లేవని లోకేశ్ అన్నారు. అవగాహన , అనుభవంలేని జగన్ మూడుముక్కలాటతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని తీవ్రంగా మండిపడ్డారు. జగన్ పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాలేదు కానీ విశాఖలో ఆయన 550 కోట్లతో విలాసవంతమైన ప్యాలెస్ కట్టుకున్నారని విమర్శించారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృాఎద్ధి వికేంద్రీకరణ తమ పార్టీ విధానమని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆగిపోయిన రాజధాని పనులు ప్రారంభిస్తామని లోకేశ్ ఈ సందర్భంగా అమరావతి వాసులకు హామీ ఇచ్చారు.

# ఢిల్లీకి పురందేశ్వరి



అమరావతి... ఎన్నికలకు సమయం సమీపిస్తుండటంతో.. ఏపీలో రాజకీయం వేడెక్కుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఢిల్లీకి వెళ్లారు. టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా 10 అసెంబ్లీ, ఆరు లోక్‌సభ సీట్లలో ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను హైకమాండ్‌కు అందించనున్నారు. అలాగే పొత్తుపై విమర్శలు చేస్తూ పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు రాసిన లేఖపైనా సమాలోచనలు చేస్తారని తెలుస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల కేటాయింపు విషయంలో బీజేపీ నేతలు పంచాయితీ పెట్టారు. ఈ క్రమంలోనే వీలైనంత తొందరగా అభ్యర్థుల లిస్ట్‌ను విడుదల చేసి ప్రచారం ప్రారంభించాలని జాతీయ నేతలు యోచిస్తున్నారు బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో బీజేపీ పెద్దలు పురంధేశ్వరితో ఏపీలో రాజకీయ పరిణామాలు, టికెట్లు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పాడేరు, అనపర్తి, ఆదోనితో పాటు మరికొన్ని సీట్లపై కమలం పార్టీ అభ్యంతరం తెలువుతున్నట్లు తెలుస్తోంది. కొన్ని సీట్లలో మార్పులు ఉంటాయని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 21లోవు బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఇక పిఠాపురం నా స్వస్థలం

**● నియోజకవర్గంలో కలియదిరిగిన జనసేనాని పవన్ కళ్యాణ్ ● తొలిసారి పర్యటనకు అనూహ్య జనస్పందన ● భీమవరం, గాజువాక, పిఠాపురం నియోజకవర్గాలు నాకు 3 కళ్లు**

పిఠాపుర్ : పిఠాపురం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నానని ఇటీవల ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత పవన్ కళ్యాణ్ తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో తొలిసారి పర్యటించారు. పిఠాపురం తనకు ప్రత్యేక నియోజకవర్గం అని, ఈ ప్రాంతాన్ని తన స్వస్థలం చేసుకుంటానని పవన్ స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా తనకు పిఠాపురం అంటే తనకు చాలా ఇష్టమన్నారు. పిఠాపురం నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

పిఠాపురంలో మంగళవారం (మార్చి 19న) నిర్వహించిన ఓ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. 2019లో పిఠాపురం నుంచి పోటీ చేయాలంటే ఆలోచించాను. ఈ చోటును ఓ నియోజకవర్గంగా చూడలేదు. ఉమ్మడి నియోజకవర్గంలో కీలక స్థానం ఇది. ఇక్కడ ఉండే కొన్ని గొడవలు, కులాల విషయాలు అన్ని చూశాను. కులాల ఐక్యత ఉంటూనే కావు సమాజం పెద్దన్న పాత్ర పోషించాలి. ఈరోజు తన కల సాకారం కానుంది. భీమవరం, గాజువాక, పిఠాపురం నియోజకవర్గాలు నాకు 3 కళ్లు. నా గెలువు కోసం ఆలోచించకుండా, పార్టీ కోసం ప్రజల కోసం ఆలోచిస్తుంటే.. మిమ్మల్ని అసెంబ్లీకి పంపించే బాధ్యత మేం తీసుకుంటామని పిఠాపురం నేతలు, ప్రజలు చెప్పడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. పిఠాపురం నుంచే ఆంధ్రప్రదేశ్ దశా దిశ మార్చే ప్రయత్నం చేద్దాం. తనకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

***పిఠాపురం నుంచి భారీ ఎత్తున జనసేనలో చేరికలు***

పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ పర్యటన సందర్భంగా పెద్ద ఎత్తున స్థానిక నేతలు జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. పిఠాపురం ప్రజలు తనను ఆశీర్వదించి విజయం చేకూర్చాలని పవన్ కళ్యాణ్ కోరారు. ఉప్పాడలో ప్రతిసారి రోడ్డు కోతకు గురై మత్స్యకార కుటుంబాలు ఎంత ఇబ్బంది పడుతున్నాయో తెలుసు, దీన్ని ఏపీకి మోడల్ నియోజకవర్గంగా చేద్దామని పిలువునిచ్చారు. ఎమ్మెల్యే అభివృాఎద్ధి చేస్తే ఎలా ఉంటుందో చూపిద్దామన్నారు. తాను అందర్నీ కలువుకుని వెళ్లే వ్యక్తినని, ఒక్కసారి తనతో కలిసి వస్తే ఎప్పటికీ పార్టీని వీడరని చెప్పారు.

***నోటాకు వేసిన ఓట్లు జనసేనకు..***

నోటాకు ఎక్కువ ఓట్లు వేశామనివ గతంలో కొందరు తనకు చెప్పారని, ఈసారి ఆ ఓట్లు జనసేన పార్టీకి వేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. మధ్య తరగతి మనుషులు ఎక్కువగా ఉన్న ప్రజలు తన నియోజకవర్గంలో ఉన్నట్లు చూశానన్నారు. సహజ వనరుల్ని ఎవరూ దోపిడీ చేయకుండా తన వంతు పోరాటం చేస్తానన్నారు.

## ప్రధానమంత్రి సభలో క్రౌడ్ మేనేజ్‌మెంట్ బాధ్యత ఎవరిది?



అమరావతి: ఈ నెల 17న చిలకలూరిపేట వద్ద ప్రధాని నరేంద్ర మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ హాజరైన ప్రజాగళం సభలో భద్రతా వైఫల్యాలు చోటుచేసుకున్నాయంటూ టీడీపీ నేత దేవినేని ఉమా ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన సభలో క్రౌడ్ మేనేజ్ మెంట్ బాధ్యత ఎవరిది? అని సూటిగా ప్రశ్నించారు. ప్రజాగళం సభలో భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రధాని పాల్గొన్న సభ భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృా ఎద్ధి ఆగిపోయిందని... అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని ఆ సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారని ఉమా వెల్లడించారు. అనేక పథకాలకు కేంద్రం నిధులు ఇస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజం అని స్పష్టం చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారని ఉమా పేర్కొన్నారు.



## తెలంగాణాలో ద్రోణి ప్రభావం

**మూడు రోజుల పాటు హైదరాబాద్, పలు జిల్లాల్లో వర్షాలు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కూడా వర్షాలు కురుస్తున్నాయి. ఈ సీజన్ లో మార్చి నెల ఆరంభంలోనే మండుతున్న వేసవి నుండి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కాస్త ఉపశమనం కలిగించినప్పటికీ, ఈ వర్షాలు అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. పంట చేతికి వచ్చే సమయంలో కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు ఆందోళన పడుతున్నారు.బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి కారణంగా రానున్న 24 గంటల్లో గ్రేటర్ హైదరాబాద్లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. ఇక తెలంగాణ రాష్ట్రంలోనూ అత్యధిక జిల్లాలలో వర్షాలు కురుస్తాయని ఉరుములు, మెరువులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్లవానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మరో మూడు రోజులపాటు అనేక జిల్లాలలో ఒక మోస్తరువర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఇక ఇప్పటికే అనేక జిల్లాలలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అన్నదాతలు పంటలు కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు. చేతికొచ్చిన వరి ధాన్యం నేల రాలుతుండగా, వర్షాల కారణంగా ఉద్యాన పంటలు కూడా దెబ్బతింటున్నాయి. ఇక అకాల వర్షాలు మామిడి రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి.అనేక ప్రాంతాలలో వడగళ్ల వానలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇక ఈరోజు తెల్లవారుజాము నుంచే హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో వర్షాలు కురుస్తున్నాయి. సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో కూడా వర్షాలు కురుస్తున్నాయి.

# పట్టు బిగిస్తున్న రేవంత్ రెడ్డి

- సరికొత్త అస్త్రాలకు పదును
- పకడ్బందీగా వ్యూహాత్మక అడుగులు
- విపక్షాలను దెబ్బకొట్టే రీతిలో వ్యూ
- బీఆర్ఎస్ అస్థిత్వంపై బలంగా దెబ్బ కొడుతున్న వైనం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్ష పదవి హోదాలో వేస్తున్న పాచికలు ఫలితాలను ఇస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను శాసించే దిశగా పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. సంస్థగతంగా అధికార పక్షాన్ని బలోపేతం చేయడం ఒకవైపు, ప్రతిపక్ష పార్టీల నుంచి ఆపరేషన్ ఆకర్ష ద్వారా తమ వైపు తిప్పుకోవడం మరో వైపు అనే సిద్ధాంతాన్ని శరవేగంగా అమలు చేస్తున్నారు. వాస్తవానికి ఆపరేషన్ ఆకర్ష విధానానికి తాను వ్యతిరేకమని ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు అధికార పక్షంలో ఉన్న కేసీఆర్ ను అనేకమార్లు తూలనాడారు. కాంగ్రెస్ పార్టీ వారిని బి.ఆర్.ఎస్ పార్టీలో చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆ దిశగా ఫిర్యాదుల పరంపరను చివరిదాకా కొనసాగించారు. పిసిసి అధ్యక్షుని హోదాలో రేవంత్ రెడ్డి కేసీఆర్ పై రాజీలేని రాజకీయ పోరాటాన్ని చేశారు . ఈ క్రమంలోనే జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. అయితే కేవలం 64 స్థానాలు తోనే అధికారం దక్కించుకోవడంతో రేవంత్ రెడ్డి తన రాజకీయ పంథా ను మార్చారు. సరికొత్త ఆస్త్రాలకు పదును పెడుతున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో వాడి వేడిగా కొనసాగుతోంది. సమీప భవిష్యత్తులో రాజకీయ పరిస్థితుల్లో మరింతగా విషమించే అవకాశాలు లేకపోలేదని చెప్తున్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. గతంలో తెలంగాణ రాష్ట్రంలో ఒక వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీని నిర్వీర్యం చేసే పనిలో ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే పనిలో కాంగ్రెస్ పార్టీ వేస్తున్న అడుగులు, ఆపరేషన్ ఆకర్ష కేసీఆర్ కు షాక్ ఇస్తున్నాయి.

ఇప్పటికే బీఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలను ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అస్తిత్వంపై బలంగా దెబ్బ కొడుతున్నారు. లోక్సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోవు మరో నలుగురు ,ఐదుగురు కీలక నేతలను పార్టీలో చేర్చుకోవడానికి కాంగ్రెస్ అగ్ర నేతలు వేగంగా చక్రం తిప్పుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేలుగా ఉన్నవారిని కాంగ్రెస్ బాట పట్టించే పనిలో పడ్డారు.

ముఖ్యంగా బీఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరే అర్థ బలం ఉన్నవారిని లోక్సభ బరిలో నిలపాలని కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం మూడు స్థానాలను మాత్రమే గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ ఈసారి లోక్సభ ఎన్నికలలో అన్ని స్థానాలను కైవసం చేసుకోవడానికి వ్యూహాత్మకంగా ముందుకు వెళుతోంది.

ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రకటన చేశారు. రేవంత్ రెడ్డి మాటలు వెనుక పెద్ద వ్యూహం ఉన్నట్టు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని గులాబీ ఎమ్మెల్యేలను, ముఖ్య బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేందుకు రంగ సిద్ధం చేశారని వ్యాఖ్య వినిపిస్తుంది. ఇప్పటికే చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పటికే మాజీ మేయర్ రామ్మోహన్ పార్టీ లో చేరారు.

ఇక ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న మరో ఇద్దరు మాజీ మంత్రులు, మరో ఇద్దరు సీనియర్ ఎమ్మెల్యేలు, తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేయగా ఎన్నికల నోటిఫికేషన్ లోవు వీరు చేరికలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు చెప్పారు. మొత్తంగా తెలంగాణ రాష్ట్రంలో లోక్సభ ఎన్నికలలోపే కేసీఆర్ పార్టీకి చెక్ పెట్టే ప్లాన్ లో ఉన్న రేవంత్ రెడ్డి అదును చూసి కేసీఆర్ పైన, బిఆర్ఎస్ పార్టీ అస్తిత్వం పైన బలంగా దెబ్బ కొడుతున్నారు.

## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్

- నేడు బాధ్యతలు స్వీకరణ
- ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా పనిచేస్తున్నారు
- తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్‌గా అదనపు బాధ్యతలు



హైదరాబాద్: తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేయడంతో తెలంగాణకు కొత్త గవర్నర్గా ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్కు అదనపు బాధ్యతలు అప్పగించడం తెలిసిందే. కొత్త గా నియమితులైన గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ మంగళవారం (మార్చి 19న) రాత్రి హైదరాబాద్ కు రానున్నారు. మంగళవారం రాత్రి 8.20 గంటలకు రాంచీలోని రాజ్ భవన్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 8.40కి స్థానిక బిర్సా ముండా ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాత్రి 9.10కి రాంచీ ఎయిర్ పోర్టు నుంచి విమానంలో హైదరాబాద్ కు వచ్చారు. రాత్రి 10.55 గంటలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుని. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి రాత్రి 11.35 గంటలకు హైదరాబాద్ లోని రాజ్ భవన్ కు చేరుకున్నారు.. బుధవారం (మార్చి 20న) ఉదయం 11:15 నిలకు తెలంగాణ గవర్నర్గా సిపి రాధాకృష్ణన్ అదనపు బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. అనంతరం తెలంగాణ కొత్త గవర్నర్గా ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణకు పూర్తి స్థాయి గవర్నర్గా నియమించే వరకు తెలంగాణ గవర్నర్గా సీపీ రాధాకృష్ణన్ కొనసాగనున్నారు.

# పంథా మార్చిన కేసీఆర్

- తెరపైకి బహుజన వాదం
- రానున్న కాలం బీఆర్ఎస్‌దే అనే ధీమా




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన రాజకీయ అంతా నువ్వు మార్చినట్టు కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో పార్టీకి ఇబ్బందులు తలెత్తిన పరిస్థితులలో కేసీఆర్ తన విధానాన్ని మార్చుకున్నారు.ఇంతవరకు తెలంగాణ ఉద్యమ సెంటిమెంటు ను రగిలించిన ఆయన గత పదేళ్ళ కాలంలో ప్రగతి మంత్రాన్ని జపించారు. నవ తెలంగాణ అభివృద్ధి అంటూ అనేక పథకాలను ప్రవేశ పెట్టారు. సంక్షేమ పథకాలను సైతం పరుగులు పెట్టించారు. అయితే ఇలాంటి పరిస్థితుల్లో తన పార్టీ తిరుగులేదని భావించిన క్రమంలో అనూహ్యంగా రాష్ట్రంలో ఆ పార్టీ అధికారాన్ని కోల్పోయింది. అనుకోని ఈ పరిణామాలతో షాక్ గురైన కేసీఆర్ వరుస దెబ్బలు తగులుతున్నాయి. ప్రజల్లో మళ్ళీ పట్టు సాధించేందుకు తరునోపాయాలను ఆయన ఆలోచిస్తున్నారు. ఇలాంటి క్రమంలోనే అనుకోని రీతిలో బహుజన వాదం తెరపైకి వచ్చింది. ముఖ్యంగా భోజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కెసిఆర్ పార్టీలో చేరడంతో, ఈ అవకాశాన్ని అంది వుచ్చుకోవాలని భావించారు. కొత్త వస్త్రాల కోసం పదును పెడుతున్న పరిస్థితుల్లో దళిత బహుజన వాదం ను ఎత్తుకోవాలని నిర్ణయించారు. ఆ దిశగానే సంకేతాలు ఇచ్చారు. పార్టీ సంస్థ గత నిర్మాణాన్ని, పార్టీ రూపు రేఖలు మార్చనున్నట్లు ప్రకటించాను.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మరింత వుంజుకుంటుందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఎర్రవల్లి లోని తన నివాసానికి వస్తున్న పార్టీ నేతలు కేసీఆర్ ఇదే విషయాలను తాజాగా ప్రస్తావిస్తుండటం విశేషం. తమ పార్టీలో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కు భవిష్యత్తులో ఉన్నత పదవుల్లో అవకాశం కల్పిస్తామని చెప్పారు. ప్రవీణ్ కుమార్ను బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తామని కేసీఆర్ చెప్పారు. పార్టీ నిర్మాణం చేసుకుందామని, కమిటీలు వేసుకుందామని తెలిపారు. రానున్న రోజుల్లో మనం అద్భుత విజయం సాధిస్తామన్నారు. బహుజన సిద్ధాంతం అమలు దిశగా దేశానికి తెలంగాణను టార్చ్ బేరర్గా చేద్దామని కేసీఆర్ పిలువునిచ్చారు.

14 ఏళ్లు రాష్ట్ర సాధన కోసం, 10 ఏళ్లు ప్రగతి సాధన కోసం తన ఉద్యమం సాగిందని కేసీఆర్ చెప్పుకొచ్చారు. కోటానుకోట్ల మంది బహుజనుల చైతన్య స్రవంతి కోసం ఆలోచన చేసినవాళ్లు. మనకు నిర్దిష్టమైన అవగాహన ఉండాలి. ఒకసారి కమిట్ అయినంక వెనక్కు రావద్దు అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ నడుమ జరిగిన సమీక్ష లో మనవాళ్లు చెప్పిన అంశాలు ఆశ్చర్యం కలిగించిందన్నారు. దళిత బంధు పథకంతో మనకు దెబ్బ పడ్డదని అంటున్నారు కానీ, అట్లాంటి ఆలోచన సరికాదు. దళిత బంధు పొందిన కుటుంబాలు బాగుపడ్డాయి. దళిత సమాజం దీన్ని పాజిటివ్గా ఎందుకు తీసుకోలేకపోయిందో బహుజన యువ మేధావులు విశ్లేషించాలి. దళిత శక్తితోపాటు బహుజన శక్తి కలిసిపోవాలే అనే సిద్ధాంతం కోసం కాన్షీరాం పోరాటం చేసిండు. దాన్ని మనం కొనసాగించాలన్నారు.

మన ప్రజలు మన రాష్ట్రం అనే పద్ధతిలోనే ముందుకుసాగాలి. అధికారం ఉంటే ఒకతీరు లేకుంటే ఓ తీరు ఉండొద్దు. అగాధంలో ఉన్న తెలంగాణకు బీఆర్ఎస్ పాలనలో ధైర్యం వచ్చింది.. ఇవి ఎక్కడ పోవు.. వచ్చేటయిన ఎక్కువిస్తాడేమో నని ఆశకు పోయి మోసపోయింద్రు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు నమ్మి అటు మల్లింద్రు... ఇప్పుడు ప్రజలకు అర్థమైతున్నది వాస్తవం. ఒకసారి ఓడితే నష్టమేమీ లేదు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తప్పు చేసినం అనుకుంటున్నారు ప్రజలు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 100 సీట్లు ఖాయం అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

## చేనేతపై జీఎస్టీ పన్ను అవివేక చర్య

- చేనేతపై జీఎస్టీ పన్ను తక్షణమే తొలగించాలి
- చేనేతపై జీఎస్టీ ఎత్తివేతకు కొరకు పార్లమెంటులో పోరాడుతా
- రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చేనేత పై జీఎస్టీ పన్ను అవివేక చర్య అని, చేనేత పై జీఎస్టీ పన్ను ఎత్తివేతకు కొరకు పార్లమెంటులో పోరాడుతానని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి అన్నారు. చేనేత కళాకారుల పై పన్నులు వేసి భారం మోపడం సరికాదని, చేనేత పై జీఎస్టీ పన్ను తక్షణమే తొలగించాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత మహావస్త్ర లేఖపై సంతకం చేసి జీరో జిఎస్టి ఉద్యమానికి రేణుకా చౌదరి మద్దతు పలికారు. జాతీయ చేనేత దినోత్సవ వ్యవస్థాపకులు యర్రమాద వెంకన్న నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారాస నాయకులు సంఘిషెట్టి జగదీష్, జాతీయ అవార్డు గ్రహీత గజం భగవాన్ పద్మశాలి సంఘం యువ నాయకులు జెల్లా నరేందర్ నేత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

- ఎకరాకు పది వేల పరిహారం ఇవ్వాలి
- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:వడగళ్ల వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు పది వేల పంట నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు.ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు పోతుగల్, సేవాలాల్ తండా, గన్నేవానిపల్లి,తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ గ్రామాల్లో వడగళ్ల వర్షం కారణంగా దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన అనంతరం సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు.అంతకు ముందు ముస్తాబాద్ మండల కేంద్రంలో నిన్న వడగళ్ల వర్షం కారణంగా చెట్టు,విద్యుత్ స్తంభం విరిగి పడిన సంఘటనలో మృతి చెందిన ఎల్సాని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం 10లక్షల సాయం అందించడంతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మృతుడికి రైతు భీమా చేయడం జరిగిందని, 5లక్షల రైతుభీమా సొమ్మును వెంటనే రైతు కుటుంబానికి వచ్చే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి తెలపడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి వేలాది రూపాయలు ఖర్చు పెట్టి పంటలు సాగు చేశారని,వడగళ్ల వానతో రెక్కల కష్టం నేలపాలవ్వడంతో రైతులు కన్నీరు పెడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు తక్షణమే ఛ10వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించాలని కోరారు.వడగళ్ల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను తక్షణమే సర్వే చేయించి పంట నష్టం అంచనా వేయించి రైతులకు నష్ట పరిహారం అందే విదంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి కోరారు.సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఈ అంశంపై వెంటనే స్పందించి రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసే విధంగా చర్యలు చేపట్టాలని వినోద్ కోరారు.

# ఉద్యమకారులకు ఊతం

- అన్ని జిల్లాల్లో సంస్థాగత నిర్మాణం
- రాష్ట్ర స్థాయి కమిటీకి సైతం తుదిరూపు తెలంగాణ
- ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా కార్యాచరణ
- సెక్యులర్ ప్రభుత్వాన్ని బలపరుద్దాం అంటూ పిలుపు
- ఉద్యమకారుల సంఘం ఆవిర్భావ సభలో పలు తీర్మానాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆవిర్భావ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, మరియు ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఈ సంఘం ప్రతి ఉద్యమకారున్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి 250 గజాల ఇళ్ల స్థలాన్ని కేటాయించే వైపుగా ప్రభుత్వంతో చర్చలు జరిపి ఉద్యమకారులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. గత ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యమకారులను గుర్తించకపోగా, సమైక్యవాదులను, తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చిన తెలంగాణ ద్రోహులకు పెద్దపీట వేసిందని విమర్శించారు. ఇప్పుడు నడుస్తున్న ప్రజాపాలనలో కచ్చితంగా ఉద్యమకారులకు సముచిత గౌరవం దక్కుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకు వంద రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలే నిదర్శనమని కొనియాడారు. త్వరలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం అన్ని జిల్లా కమిటీలను, తర్వాత రాష్ట్ర కమిటీని వేసుకొని తన కార్యకలాపాలను కొనసాగిస్తుందని తెలిపారు. మొన్న ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో ఉస్మానియా వేదికగా ఉద్యమించిన ఉద్యమకారులకు న్యాయం జరగలేదని, కానీ భవిష్యత్తులో తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని వారు తెలిపారు. సెక్యులర్ ప్రభుత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు ఉద్యమకారులకు గుర్తు చేశారు. ఈ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ ఇ. ఉపేందర్ తీర్మానాలను ప్రవేశపెట్టారు ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇళ్ల స్థలాన్ని వెంటనే కేటాయించాలి. ఉద్యమకారులందరినీ వెంటనే గుర్తించి గుర్తింపు కార్డులను మరియు ప్రశంసా పత్రాలను అందజేయాలి. తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానాన్ని కల్పించాలి. అన్ని జిల్లా కమిటీలను తదనంతరం పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీ నిర్మాణాలను పూర్తి చేయాలి. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేరే విధంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం పనిచేయాలిఅని తీర్మానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రహీమ్, అందె కృష్ణ, పద్మశాలి రాజు, దిషగొని శ్రీనివాస్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, బొర్రెల్లి సురేష్, సాంబశివ గౌడ్, బొమ్మెర సమ్మయ్య, మచన పల్లి రాజు, పృథ్వీ, ఆర్ ఎన్ శంకర్, దుబ్బ రంజిత్, లు పాల్గొన్నారు.

# బీసీల కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

## తెలంగాణ బిసి విద్యార్థి అధ్యకురాలుగా కొటేశ్వరి నియామకం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ కులాలకు 8 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం పట్ల 13 బీసీ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. అయితే మొత్తం సంఘం మహిళా విభాగం బీసీ కులాలు 139 యున్నప్పటికీ 56 బిసి కులాలు, వృత్తి కులాలు యున్న ప్రతి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని 13 బీసీ సంఘాల సమావేశంలో కోరారు. ఈరోజు బీసీ భవన్ లో 13 బీసీ సంఘాల సమావేశం అనంతయ్య, గుజ్జ కృష్ణ నాయకత్వంలో జరిగింది. ప్రతి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ఈ కులాలలో నాయకత్వం పెరుగుతుంది. ఆ కులానికి గుర్తింపు ఇచ్చినట్లు అవుతుంది. ఆ కులాలకు సమాజంలో గౌరవం పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ లో 56 కులాలకు కార్ రేషను ఏర్పాటు చేశారు. ప్రతి కార్పొరేషన్లకు ఒక చైర్మన్, 11 మంది డైరెక్టర్లను నియమించారు. దీని ద్వారా అత్యంత వెనుకబడిన కులాలకు నాయకత్వం పెరిగింది. ఈ కులాలకు గుర్తింపు లభించింది..రాష్ట్రంలో 12 ఫెడరేషన్లు యున్నవి. వీటిని కార్పొరేషన్లు మార్చాలని అలాగే పాలక మండళ్ళ ఏర్పాటు డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ / మెడిసిన్ / యం.బి.ఏ. / యం.సి.ఏ./ పి.జి./ డిగ్రీ తదితర కోర్సుల ఫీజులను ఎంత ఉంటే అంత మొత్తం ట్యూషన్ ఫీజులు, స్పెషల్ ఫీజులు ప్రభుత్వం భరించేది. కానీ 2014 ప్రభుత్వం పూర్తి ఫీజుల స్కీముకు గండి కొట్టి జారీచేశారు. పెంచిన ఫీజులు కట్టలేక బి.సి విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇంజనీరింగ్ లో 35 వేల కంటే ఎక్కువ యున్న ఫీజులను కట్టి ఆర్థికస్తోమత లేక, అప్పులు వుట్టక వేలాది మంది బి.సి. విద్యార్థులు చదువు మానుకుంటున్నారు. ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నారు. మైనార్టీ ముస్లింలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ జి.ఓ. జారీచేశారు. కాని బి.సి.లు ఉద్యమాలు చేస్తుంటే కూడా బి.సి. విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయడానికి జారీ చేయడం లేదు. పూర్తి ఫీజులు మంజూరు చేస్తే అధనంగా 150 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు రాదు. ఇతర కులాలకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ కేవలం బి.సి. విద్యార్థులకు మంజూరు చేయకపోవడం అన్యాయం కదా! బి.సి. లు చేసిన పాపం ఏమిటి? బి.సి.లలో వుట్టడమే పాపమా! బి.సి.లు పన్నులు కట్టడంలేదా! దేశ సంపద సృష్టించడం లేదా! ఎందుకింత బి.సి.ల పట్ల చిన్న చూపని కృష్ణయ్య ధ్వజమెత్తారు. నియామకపత్రం

తెలంగాణ బి.సి విద్యార్థి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలుగా కోటేశ్వరిని నియామక పత్రం జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదగా అందుకోవడం జరిగింది. ఈ సమావేశానికి 13 కులసంఘాల నాయకులు ఆర్. కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, అనంతయ్య, నీల వెంకటేశ్, రాజేందర్, కోటేశ్వరి, వంశీ కృష్ణ, నిఖిల్ పటేల్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణ గౌడ్, కృష్ణ యాదవ్, నరసింహ గౌడ్, విజయ కుమార్ గౌడ్, శివ కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులతో పాటు నిరుద్యోగుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పలు శాఖల ప్రధాన కార్యదర్శులతో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సమావేశ మయ్యారు. హాస్టల్ విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యపై ముఖ్య మంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డితో పలు శాఖల ప్రధాన కార్యదర్శులతో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, ఇతర బీసీ నాయకుల సమావేశం అయ్యారు.

IIFL FINANCE | గోల్డ్ లోన్స్

PUBLIC NOTICE

The branch of IIFL Finance Ltd. located at H.No: 6-80, 1st Floor, Old Bus Stand Road, Above TVS Showroom, SBI Bank Lane, Main Road, Mothkur, Yadadri, Telanagana - 508277 (TS) will be merging to below mentioned address with effect from 3rd April, 2024.

**New Address: IIFL Finance Ltd., H. No 1-8-316, 1st floor, Near Bus stand, Nalgonda Road, Bhongiri, Yadadri, Telangana-508116**

**Contact No. 9948384239.**

**All existing services can be availed at the new Location.**

పబ్లిక్ నోటీస్

H. No. : 6-80, 1వ అంతస్తు, పాత బస్ స్టాండ్ రోడ్, TVS షోరూమ్ పైన, SBI బ్యాంక్ లేన్, మెయిన్ రోడ్, మోత్కూర్, యాదాద్రి, తెలంగాణ - 508277 (TS) వద్ద గల ఐఐఎఫ్ ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్, క్రింద పేర్కొన్న చిరునామా వద్ద 3 ఏప్రిల్ 2024 నుండి మెర్జ్ కానుంది.

**కొత్త చిరునామా : ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్, H. No. 1-8-316, 1వ అంతస్తు, బస్టాండ్ దగ్గర, నల్గొండ రోడ్, భోంగిరి, యాదాద్రి, తెలంగాణ - 508116**

**నంబర్ : 9948384239.**

అమలులో ఉన్న ప్రస్తుత అన్ని సేవలను కొత్త ప్రదేశంలో పొందవచ్చు.

# సంపాదకీయం

editpage@suryaa.com

ప్రపంచ ప్రజానీకాన్ని ముచ్చేమటలు పట్టించి మూడు చెరువుల నీళ్లు తాపించిన ఈ కరోనా వైరస్ రక్కసి పుణ్యమా అని భారతదేశ సంప్రదాయ-ంమైన నమస్కారానికి ఎంతో విలువ పెరిగింది, మరో వైపు పాశ్చత్య సంస్కృతి లో భాగమైన షేక్ హ్యాండ్‌కు విలువ తగ్గి వెల వెల బోవడం, మస క బారడం అనేది నిజంగా ఓక గొప్ప ఆశ్చర్యకరమైన విషయమే. అంతా, అన్ని మన మంచికే అన్నట్లు యుద్ధోన్మాదంతో, అధికార అహం కారం తో, తాము సాధించిన టెక్నాలజీ విప్లవాన్ని, ప్రగతిని అడ్డం పెట్టుకొని ఇతర బలహీన దేశాలపై చీటికీమాటికి కయ్యానికి కాలుదువ్వుతూ ఇంత కాలం వీర్రవిగిన కొన్ని దేశాల నిరంకుశత్వానికి ఈ కరోనా వైరస్ అనే అంతుబట్టని వ్యాధి అయా దేశాల ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలం చేసి వారు ఒక మెట్టు క్రిందకు దిగేలా చేసింది అంటే ఈ రాక్షస కరోనా వైరస్ వారిని ఎంతగా భయభ్రాంతులకు గురిచేసిందో ఇట్టే ఊహించవచ్చు, అర్థం చేసుకోవచ్చు. ఓక విధంగా చెప్పాలంటే ఈ పాపిష్టి కరోనా వైరస్ ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందిని బలిగొన్నప్పటికి ఆపదలో అపన్న హస్తం అందించేందుకు కరోనా వైరస్ అంతగా ప్రభావం లేని దేశాలు సైతం తమ వంతు కర్తవ్యంగా, బాధ్యతగా ఈ మహమ్మారి దాటికి ఎక్కువగా ప్రభావితం అయిన దేశాలను ఆదుకునేందుకు ముందుకు రావడం ఎంతైనా

## ప్రపంచ ప్రజానీకాన్ని ఏకం చేసిన కరోనా

హర్షణీయం.

ఏదిఏమైనా ఈ కరోనా వైరస్ దాటికి ముఖ్యంగా ఐరోపా, అమెరికా, చైనా వంటి పలు దేశాల ప్రజానీకం గజగజ వణికి పోయిన నేపథ్యంలో ఈ వైరస్ ను నిర్మూలించే దిశగా, ఎవరికీ అయితే ఈ వ్యాధి ప్రబలిందో వారందరికీ సకాలం లో వైద్య సేవలు అందేలా వారి ప్రాణాలు గాలిలో, అనంత వాయువుల్లో కలిసి పోకుండా నిర్మూలించేందుకు యుద్ధప్రాతిపదికన జాలి, దయ అడుగడుగున మూర్తిభవించిన అయా దేశాల ప్రభుత్వాలు, ప్రజలు కూడా ఎంతో మానవతా దృక్పథం తో స్పందించి తగినంత ఆర్థిక సహాయం, ఆరోగ్యపరిరక్షణ చర్యలు వారికి సమకూరేలా చేయడం లో కృతకృత్యులు, విజయవంతమైన వైనాన్ని చూస్తే ఇంకా మానవత్వం అనేది ఈ ప్రపంచం లో ఏదో ఓక చోట మొగ్గ తోడుగుతూనే ఉందనడానికి నిదర్శనమే ఈ స్నేహ, అపన్న హస్తం. ఏమైనా ఈ అత్యంత ప్రమాదకరమైన కరోనా వైరస్ అనేది ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలను నిట్టనిలువునా కబలించినప్పటికి, బలిగొన్నప్పటికి అయా దేశాల భాషా, సంస్కృతి, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని ఏకం చేసింది అనే మాట జగమెరిగిన సత్యం. అంతేగాకుండా మానవత్వం ఉదయించిన కాంతి లాగా, జాలి, దయ అనేది మనుషుల్లో ఇదివరకు లేని విధంగా హృదయంతారాల నుంచి పుట్టుకు రావడం, ఇందులో భాగంగా అనేక దేశాల ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించడం ఓక ఆరోగ్యకరమైన పరిణామం. ఇందుకు సంబంధించి నరేంద్ర మోదీ సారథ్యం లోని మన దేశం ఎంతో ముందుచూపుతో వ్యవహరించడం, మన పాలకుల విజ్ఞత, మన దేశ ప్రజల దాత్రుత్వానికి నిదర్శనం. ప్రపంచ ప్రజానీకం వర్ధిల్లాలి!ప్రపంచవ్యాప్తంగా ఈ కరోనా వైరస్ అనే విష వాయువు మూలాన అశువులు బాసిన వారందరికి మనమంతా చాలా ఘనమైన రీతిలో నివాళు లు అర్పించాల్సిన అవసరం, బాధ్యత మనందరి భూజస్కందాలపై ఎంతైనా

# సోషల్ మీడియాలో భావ ప్రకటనా స్వేచ్ఛ

సోషల్ మీడియాలో భావ ప్రకటనా స్వేచ్ఛ వికారమా? విషాదమా? అశ్లీలమా? జీవితాల్లో అంధకారమా? చెప్పేది మంచి అయినప్పుడు 'వినదగునెవ్వరు చెప్పిన' అన్నది కరెక్టే. ద్వేషభావము, కోపము, బాధ కలిగించనివి మరియు అసత్యాలు కానివి చెప్పడమ్కెనా, వినడమ్కెనా మంచిదే. కానీ నేడు ఆ సంస్కృతి కనపడడంలేదు. సెల్ ఫోన్ విచ్చలవిడి వాడకం మొదల్కెన దగ్గరనుండి సంభాషణల విలువ అథః పాతాళానికి దిగజారి, ఉన్నావా? తిన్నావా? పడుకున్నావా? లాంటి తేలికపదాలు, బూతు కవరింగుల డబుల్ మీనింగ్‌ల దాకా విలువలేని మాటలే వినసొంపవు తున్నాయి. 'వ్యధాలాపన-వృధా కాలయాపన' జరుగుతోంది. వ్యక్తిగత విషయాలు వదిలేస్తే, సామాజిక, రాజకీయ విషయాలకు సంబంధించిన వితండవాదన, విపరీధ ధోరణి, విశృంఖల సంభాషణలు, వినలేని, రాయలేని మాటలతో కొత్తపుంతలు తొక్కుతూ జర్నలిజం పేరుతో ఫుల్ మాస్కులు తొడుక్కున్న అనేక చిన్నా చితకా యూట్యూబ్ ఛానల్స్, మిగతా సోషల్ మీడియా వేదికలు, వారు చెప్పిందే వార్త అన్నట్టు వారి వ్యక్తిగత అభిప్రాయాలను వినాల్సిందే అన్నట్లుగా ప్రజలకు విషయంలో విషాన్ని కలిపి బుర్రలోకి ఎక్కిస్తున్నారు. కొన్ని నేషనల్, మరియు లోకల్ న్యూస్ పేపర్లు, న్యూస్ ఛానల్స్ కూడా ఏదో ఒక రాజకీయ నీడలో అక్షరాలకు హంగులద్దుతూ ఆరంగులు ప్రజలకు పులిమే ప్రయత్నం చేస్తున్నాయి. యూట్యూబులో ఛానల్ ఓపన్ చేయలిగే జడపదార్థం కూడా జర్నలిజం ఆకారమ్కె, విశృంఖలతకు ప్రాకరమవుతోంది. పుంఖాను పుంఖాలుగా, ఆరోగ్యం, వ్కెరాగ్యం, భక్తి, ముక్తి, విరక్తి, విముక్తి, రాజకీయం, అరాచకీయం ఏద్కెనా వారి సొంత అభిప్రాయాల కలబోతను మనకు సూక్తిముక్తావళిగా వినిపిస్తున్నాయి. ఇక నిషేధించబడ్డ శృంగారాలు, శృతిమించడాలు కూడా ప్రసారాలకు కొత్తదారులు వెతుక్కుంటూ కోరుకున్నవాళ్ళకు కనువిందు చేస్తూనే ఉన్నాయి.'అంతా నాయిష్టం' అనుకుంటున్న కొన్ని మీడియా వేదికల్లో కనీసం మన వ్యక్తిగత అభిప్రాయం వ్యక్తం చేయడానికి కూడా రాజకీయ పార్టీల పర్మీషనో, సోషల్ మీడియా పర్మీషనో తీసుకువాలనే విషయం అవగాహన లేని అమాయకురాలు గీతాంజలి అనే అమ్మాయి ఇటీవల ప్రభుత్వం వద్దనుండి పొందిన లబ్ధిని సంతోషంగా మ్కెకుముందు వెలిబుచ్చిన కారణమే నేరమ్కె సోషల్ మీడియాలో కొందరు వ్యక్తుల ట్రోలింగ్‌లకు తీవ్ర మనస్థాపం చెంది రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఈ రాష్ట్ర ప్రజలు తలదించుకోవాల్సిన పరిస్థితి కల్పించి, వారి కుటుంబంలో తీవ్రమ్కెన విషాదాన్ని నింపింది. భరించలేని వికృత ట్రోలింగ్ ఒక ప్రాణాన్ని బలితీసుకుంది. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల నిపుణులతో సంప్రదింపుల తర్వాత 2000 నాటి చట్టప్రకారం అశ్లీల వెబ్‌సైట్లను, ఓ.టీ.టీ ప్లాట్‌ఫాంలను కొన్నింటిని తొలగించే చర్యతీసుకుంది. అధునాతన నాగరికతను ఉదాత్తంగా వంట బట్టించుకున్న వారు కొందరు దీన్ని వ్యతిరేకించినా చర్యలు మంచికోసం చేసినవిగా గుర్తించాలి. సోషల్ మీడియా వేదికగా ఎన్నో వ్యాపార, ఉద్యోగరంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధితో జీవితాలను మార్చుకుని కీర్తిగడించినవారెందరో ఉన్నారు. కానీ భావ ప్రకటనా స్వేచ్ఛ ముసుగులో వ్యక్తిగత హననం, అవాస్తావాల ప్రచారాలకు ఈ వేదికలను ఉపయోగించే వారిపై నియంత్రణకు కఠినమ్కెన చట్టాలు లేకపోవడం దురదృష్టం. ప్రభుత్వాల మీద బురదజల్లే వ్యక్తులు, ఛానళ్ళు మాత్రం కేసులపాలవుతున్నారు. వ్యవస్థీకృతంగా జరిగే నేరాలపైన చర్యలు అంత వేగవంతంగా లేకపోవడంవల్ల అనేక మంది ఇబ్బందుల పాలవుతున్నారు. కొన్ని సందర్భాల్లో మహిళలపై మహిళలే అసభ్యకరంగా పోస్టులు పెట్టడం ఈ సమాజంలోని భ్రష్టుత్వాన్ని బహిరంగపరుస్తోంది. పార్టీల పట్ల, లేదా ప్రభుత్వాల పట్ల, నాయకులపట్ల లేక ఈ సమాజం పట్ల ఏ మనిషికైనా ఉన్న వ్యక్తిగత అభిప్రాయాన్ని సున్నితంగా భావ వ్యక్తీకరణ చేయడంలో తప్పులేదు కానీతమకు భజన చేయనివారందరినీ బలితీసుకుంటామంటే మాత్రం అది ఆమోదించవలసిన విషయం కాదు. కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతికత సరైన రీతిలో ఉపయో గించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత

**– జోస్యుల వేణుగోపాల్, 9440436806**

# వైసీపీ వ్యూహాలు ఫలించేనా?



■ ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతం ■ వైసీపీ జాబితాలో సామాజిక సమీకరణాలు బాగా పాటించారన్న ప్రచారం ■ ఎప్పుడూ అధికారం పొందని కులాలకు కూడా అవకాశం ■ బీసీ ఓట్లను కొల్లగొట్టడానికి వైసీపీ తీవ్రస్థాయిలో ప్రయత్నం ■ నవరత్నాలు, ఇతర సంక్షేమ పథకాలు తమని గట్టెక్కిస్తాయని నమ్మకం

**- శిరందాసు నాగార్జున**
**9440222914**

2024 ఎన్నికల శంఖారావం మోగింది. ఏపీలో మే 13న ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ ఎన్నికల్లో వైసీపీ వ్యూహాలను రోజుకో రకంగా మార్చివేస్తోంది. ట్విస్టులపై ట్విస్టులు ఇస్తోంది. ఒంటరిగా పోటీ చేయడమే గాక, సింహం సింగిల్ గానే వస్తుందని ప్రచారం చేసుకుంటుంది. అంతకు మించిన విషయం ఏమిటంటే, ఈ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతం ప్రకటించి చరిత్ర సృష్టించింది. అలాగే, మహిళలకు కూడా ప్రాధాన్యత ఇచ్చింది. ఎమ్మెల్యే స్థానాలు బీసీలకు 48, ఎస్సీలకు 29, ఎస్టీలకు 7 కేటాయించింది. ఎమ్మెల్యే అభ్యర్థుల్లో మహిళలు 19 మంది, మైనార్టీలు ఏడుగురు ఉన్నారు. 11 ఎంపీ స్థానాల్లో బీసీ అభ్యర్థులను ప్రకటించింది. ఇదో రికార్డ్. ఎంపీ అభ్యర్థుల్లో అయిదుగురు మహిళలు ఉన్నారు. వైసీపీ జాబితాలో సామాజిక సమీకరణాలు బాగా పాటించారన్న ప్రచారం జరుగుతోంది. ఇది ఆ పార్టీకి బాగా కలిసివచ్చే అవకాశం.

టీడీపీ బీసీల పార్టీ అని ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, వైసీపీ మాత్రం మొదటి నుంచి బీసీలకు ప్రాధాన్యం ఇస్తోంది. ఉప ముఖ్యమంత్రి పదవి దగ్గర నుంచి, రాజ్యసభ సభ్యులు, శాసనస మండలి సభ్యులు, అనేక నామినేటెడ్ పోస్టులలో బీసీలకు భారీ స్థాయిలో అవకాశాలు కల్పించింది. ఎప్పుడూ అధికారం పొందని కులాలకు కూడా అవకాశం ఇచ్చింది. అలాగే, నిధులు లేకపోయినా కొత్త కార్పోరేషన్లు ఏర్పాటు చేసింది. అధికారాలు లేని ఉత్తుత్తి పదవులైనా, తమను గుర్తించి ఉన్నత స్థానాల్లో కూర్చోబెట్టారన్న భావన బీసీ వర్గాల్లో ఉంది. ఈ అంశాన్ని వైసీపీ విస్తృత స్థాయిలో ప్రచారం చేసుకుంటోంది. ఆ మేరకు బీసీ ఓట్లను కొల్లగొట్టడానికి వైసీపీ తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తోంది. టీడీపీ మాత్రం అవకాశం ఉ న్నప్పుడు కూడా నామినేటెడ్ పోస్టులలో బీసీలను నియమించలేదన్న విమర్శను ఎదుర్కొంటోంది. టీడీపీ హయాంలో కొన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయకుండా వదిలివేసింది, అర్హులు ఉన్నా బీసీలకు మాత్రం అవకాశం ఇవ్వలేదు. అయితే, వైసీపీలో అధినేత జగన్ తర్వాత ద్వితీయశ్రేణి నాయకులు విజయశాయిరెడ్డి, మిధున్ రెడ్డి, రామచంద్రారెడ్డి... ఇలా ఆ సామాజిక వర్గం వారే కనిపిస్తారు. నామ మాత్రపు పదవులు మాత్రం బీసీలకు, ఎస్సీలకు గణనీయంగా ఇచ్చారు. అదే టీడీపీలో చంద్రబాబు నాయుడు తర్వాత ద్వితీ-యశ్రేణి నాయకులు యనమల రామకృష్ణుడు, అచ్చెన్నాయుడు వంటి బీసీ నేతలే ఉంటారు. అలా కొద్ది మందికి మాత్రమే చంద్రబాబు ప్రాధాన్యత ఇచ్చేవారు. కానీ, ఇతర పదవుల విషయానికి వచ్చేసరికి బీసీలకు ప్రధాన్యత ఇవ్వలేదన్న విమర్శ ఉంది. జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడుల మధ్య ఓ సారూప్యత ఉంది. ఇద్దరూ తమ పక్కన ఉండే నాయకులు ఎవరైనా, వారి మాట వినరు. తమ ఆలోచనలకు అనుగుణంగానే ముందుకు వెళతారు. అధికారుల విషయంలో మాత్రం ఇద్దరూ ఒక్కటి కాదు. జగన్మోహన్ రెడ్డి అధికారుల మాట కూడా అసలు వినరు. తన ధోరణిలోనే పోతారు. చంద్రబాబు నాయుడు మాత్రం అధికారుల మాట వింటారు.

వైసీపీ అనుసరించిన మరో ముఖ్యమైన వ్యూహం ఏమిటంటే.. 34 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు, 14 మంది ఎంపీలకు టికెట్లు ఇవ్వలేదు. కొందరు సిటింగ్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలను మార్చివేసింది.ఇటు పార్టీలోనూ, అటు ప్రతిపక్షాల్లోనూ ఇది తీవ్ర విమర్శలకు దారి తీసింది. కానీ, ఆ పార్టీకి అంతకుమించి మరో మార్గంలేదు. ఎందుకంటే, వైసీపీలో ఎక్కువ మంది మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు ప్రజలలో పలుకుబడి అసలులేదు. అంతకు ముందు కాస్తో కూస్తో ఉన్నది కూడా పోయింది. వారు తమ తమ నియోకవర్గాలలో పనులు ఏమీ చేయలేదన్న విమర్శలు ఉన్నాయి. వ్యక్తిగతంగా కూడా ఏ పని చేయలేదన్న అసంతృప్తి ప్రజల్లో తీవ్రస్థాయిలో ఉంది. ఈ పరిస్థితుల్లో పాత వారికి టికెట్లు ఇస్తే, గెలిసే అవకాశం లేదని ఆ పార్టీ అధిష్టానం తెలుసుకుంది. వారికి టికెట్లు ఇవ్వకూడదని లేదా నియోజకవర్గాలు మార్చాలని నిర్ణయించింది. నియోజకవర్గం మారిస్తే, అక్కడ వారివి కొత్త ముఖాలవుతాయి. ఆ విధంగా లాభపడవచ్చన్నది వైసీపీ వ్యూహం. అది కాస్త ఫలించే అవకాశం ఉంది. నవరత్నాలు, ఇతర సంక్షేమ పథకాలు తమని గట్టెక్కిస్తాయని ఆ పార్టీ నమ్మకం. అందుకనే, ఈ వ్యూహాన్ని అనుసరించింది. టికెట్లు రాక కొందరు, అసంతృప్తితో కొందరు ఎంపీలు, ఎమ్మెల్యేలు పార్టీలు మారారు. నిజం చెప్పాలంటే, వైసీపీ అనుసరించిన ఈ వ్యూహం వారికి కూడా కలిసివచ్చింది. వైసీపీలో వారికి టికెట్లు ఇచ్చినా గెలిచే అవకాశంలేదు. ఇప్పుడు, వారు పార్టీలు మారడం, అక్కడ టికెట్లు పొందడం చెకచెకా జరిగిపోయాయి. ఇప్పుడు వారు కొత్తగా "వైసీపీలో మా చేతులు కట్టివేశారు. ఏం చేయలేకపోయాం" అని చెప్పుకుని పోటీ చేస్తారు. ఇలా అయితే, వారిలో కొందరు గెలిచే అవకాశం కూడా ఉంది. ఇక వైసీపీ, టీడీపీ, కాంగ్రెస్ కూటముల మేనిఫెస్టోల యుద్ధం మొదలు నాకుంది. వైసీపీ ఇంకెన్ని ట్విస్ట్ లు చేస్తుందో చూడాలి.

# పోటీకి ఆసక్తి చూపని కల్వకుంట్ల కుటుంబం

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో - 9391618181**

■ ఇప్పటికే అధికారం కోల్పోయి డీలాపడ్డ బిఆర్ఎస్ ■ కవిత అరెస్టుతో మరింత షాక్ లో కేడర్ ■ వరుసగా కారు దిగుతున్న బిఆర్ఎస్ నేతలు ■ పోటీ చేయలేమంటూ చేతులెత్తేసిన సిట్టింగ్ ఎంపీలు ■ పోటీచేసి పరాజయం పాలైతే పార్టీకి మరింత ఎఫెక్ట్ ■ ఉద్యమకారులను విస్మరించినందునే కేసీఆర్ కు ఈ పరిస్థితి

భారత రాష్ట్ర సమితి ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు లిక్కర్ కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత అరెస్ట్ కావడంతో కెసిఆర్ కుటుంబం షాక్ గురైంది. ఈడీ అధికారులను అడ్డుకున్నారని నేపం తో కెసిఆర్ కుమారుడు ఎమ్మెల్యే కేటీఆర్ పై కేసు నమోదు అయింది. ఒకవైపు కేసీఆర్ కుటుంబ సభ్యులపై కేసులు నమోదు బిజెపి కాం గ్రెస్ నేతల విమర్శలతో తల్లడిల్లుతోంది కేసీఆర్ కుటుంబం. భారత రాష్ట్ర సమితి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కెసి ఆర్ కుటుంబ సభ్యులే వెనుకాడుతున్నారు. దీంతో సిట్టింగ్ ఎంపీలు పోటీ చేయమని కొందరు, కాంగ్రెస్, బిజెపిలో చేరడంతో ఉద్యమ పార్టీ డీలా పడింది. ముందు ప్రత్యేక రాష్ట్రం అధికారంలోకి వచ్చాక ఫక్తూ రాజకీయ పార్టీ అంటూ ప్రకటించడం ఒకటైతే ఇతర పార్టీలలో గెలుపొందిన ప్రజాప్రతినిధును టిఆర్ఎస్‌లో చేర్చుకోవడంతో అధికారం కోల్పోయాక గెలుపొందిన బిఆర్ఎస్ శాసనసభ్యులు అధికార పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అధికారంలోకి వచ్చి న కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచడంతో ఉద్యమ పార్టీ విలవిలలాడు తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. ప్రతి ఎన్నికలను రాజకీయ అస్త్రంగా మలిచే కేసిఆర్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నట్లు స్పష్టం అవుతుంది 2014 సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేసీఆర్ తొలి ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణస్వీకారం చేశారు. దీంతో మెదక్ పార్లమెంట్ సభ్యునిగా రాజీనామా చేసి కొత్త ప్రభాకర్ రెడ్డి కి అవకాశం కల్పించి గెలిపించారు. ఆ తర్వాత కేసీఆర్ మరదలు కుమారుడు జోగినపల్లి సంతోష్ రావు రాజ్యసభ సభ్యులుగా



నియమితులయ్యారు. 2018 ముందస్తు ఎన్నికల్లో సైతం కేసిఆర్ కేటీఆర్ హరీష్ రావు లు శాసనసభ్యులుగా గెలుపొంది ముఖ్యమంత్రి మంత్రులుగా పదవి ప్రమాణస్వీకారం చేశారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుండి కల్వకుంట్ల కవిత పోటీ చేసి పరాజయం పాలయ్యారు. ఆ తర్వాత స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ గా పోటీచేసి విజయం సాధించారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో సైతం కెసిఆర్ గజ్వేల్ కామారెడ్డిలో పోటీ చేసి గజ్వేల్ లో గెలుపు పొందగా కామారెడ్డిలో పరాజయం పాలయ్యారు. కేటీఆర్ హరీష్ రావు లు గెలుపొందినప్పటికీ అధికారం కోల్పోవడం జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయిన బిఆర్ఎస్ నుండి గెలుపొందిన శాసనసభ్యులు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడంతో పార్టీ శ్రేణుల్లో రకరకాల చర్చలు ప్రారంభమయ్యాయి. మరోవైపు సిట్టింగ్ ఎంపీలు సైతం కొందరు కాంగ్రెస్ మరికొందరు బిజెపిలో చేరిపోయారు. బిఆర్ఎస్ నుండి వెళ్లిన వారికి కాంగ్రెస్ బిజెపి ఎంపీ టికెట్ కేటాయించడంతో భారత రాష్ట్ర సమితి డైలామాలో పడింది. గతంలో మరెన్నో రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ భూ ప్రపంచం ఉన్నంతకాలం భారత రాష్ట్ర సమితి ఉంటుందని పార్టీ అధినేత కేసిఆర్ కరీంనగర్ వేదికగా బహిరంగ సభ లో ప్రకటించినప్పటికీ ఎమ్మెల్యేలు ఎంపీలు ఏమాత్రం టిఆర్ఎస్ లో ఉండడానికి ఇష్టపడడం లేదు. ఏకంగా సిట్టింగ్ ఎంపీలే తమకు టికెట్ వద్దంటూ ప్రకటించి కెసిఆర్ కు మొహం చాటేయడంతో భారత రాష్ట్ర సమితి పరిస్థితి కేవలం 100 రోజుల్లోనే తలకిందులైంది.

ఇలాంటి పరిస్థితుల్లో కేసీఆర్ కుటుంబానికి చెందిన ఎవరైనా పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలైతే ప్రజల్లో మరింత చులకన అవుతామన్న భావనతోనే కేసీఆర్ కుటుంబ సభ్యులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సాహసం చేయడం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవైపు అధికారం కోల్పోయి మరోవైపు పార్లమెంటు సభ్యులను సైతం గెలిపించుకోకపోతే భవిష్యత్తు రాజకీయాలు ప్రశ్నార్థకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారత రాష్ట్ర సమితి రాబోయే ఎంపీ ఎన్నికల్లో ఎంపీలను గెలిపించుకునే స్థితి గతులను బట్టి ఆ పార్టీ మనుగడ ఉంటుందని చెప్పక తప్పదు.

# ఆర్ఎస్పీను గుడ్డిగానే వ్యతిరేకిద్దామా?



■ బహుజన రాజ్యాధికార ఆశాదీపంగా రాజకీయాల్లోకి వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్ ■ రూటే సెపరేటు అన్నట్టు బహుజన్ సమాజ్ పార్టీలో చేరిక ■ తన సిద్ధాంతాలకు అనుగుణంగా 'ఏనుగు' ఎక్కి పొలిటికల్ జర్నీ ఆరంభం ■ అసెంబ్లీ ఎన్నికల్లో జనరల్ సెగ్మెంట్ నుంచి పోటీ ■ బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య పొత్తుకు పార్టీ స్టేట్ చీఫ్‌గా తీవ్ర ప్రయత్నం ■ దేశవ్యాప్తంగా ఒంటరిగానే పోటీ చేయాలని మాయావతి విధాన నిర్ణయం ■ రాజకీయ వ్యూహాలకు గౌరవం లేని చోట ఉండలేనంటూ బీఆర్ఎస్‌లోకీ

**-ఫిరోజ్ ఖాన్**
**9640466464**

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన ఒక బహుజన రాజ్యాధికార ఆశాదీపం.. ఐపీఎస్ అధికారిగా ఇంకా ఏడేండ్ల సర్వీసు ఉన్నా.. వీఆర్ఎస్ తీసుకొని రాజకీయాల్లోకి వచ్చారు. 'తన రూటే సెపరేటు' అన్నట్టు బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. అప్పటి అధికార బీఆర్ఎస్, విపక్ష కాంగ్రెస్ లను కాదనుకొని... తన సిద్ధాంతాలకు అనుగుణంగా 'ఏనుగు' ఎక్కి తన పొలిటికల్ జర్నీని మొదలుపెట్టారు. అయితే మూడేండ్లు కూడా పూర్తి చేసుకోకముందే.. బీఎస్పీతో తన బంధాన్ని తెంచుకున్నారు.

**వృత్తి జీవితంలో అనేక విజయాలు**

ఐపీఎస్ అధికారిగా ఆర్ఎస్పీ వివిధ హోదాల్లో 26 ఏండ్ల పాటు బాధ్యతలు నిర్వర్తించారు. అనేక శాఖల్లో పని చేశారు. తెలంగాణ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా ఆయన సాధించిన విజయాలను ప్రపంచం చూసింది. విద్యార్థులను ఆయన తీర్చిదిద్దిన తీరు ప్రశంసలు అందుకున్నది. ఇ-ప్లస్ క్లబ్‌లు, వాయిస్ ఫర్ గర్ల్స్, హార్స్ రైడింగ్, ఫిల్మ్ మేకింగ్, సంగీతం, డ్యాన్స్, వాటర్ స్పోర్ట్స్, పర్వతారోహణ, ఇగ్నిటర్, డబ్ల్యు ప్లస్ క్లబ్‌లు, ఇంపాక్ట్ ఇలా అనేక వినూత్న కార్యక్రమాలను ఆర్ఎస్పీ చేపట్టారు. ప్రపంచ ప్రఖ్యాతి ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించేందుకు మాలావత్ పూర్ణను ప్రోత్సహించారు. ఆయన హయాంలో ఎందరో మంది బహుజన విద్యార్థులు అమెరికా, ఇతర దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి విదేశాలకు వెళ్లారు.

రాజకీయాల్లోకి రాగానే ఆర్ఎస్పీ బహుజన రాజ్యాధికార యాత్రను ప్రారంభించారు. మారుమూల పల్లెల్లో పర్యటించారు. పేదలు, విద్యార్థులు, ప్రతి సామాజిక వర్గాన్ని కలుస్తూ వారి కష్టసుఖాలు, ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాయావతి సైతం ఆర్ఎస్పీని సీఎం అభ్యర్థిగా ప్రకటించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన రిజర్వుడ్ సెగ్మెంట్ నుంచి పోటీ చేస్తారని అంతా భావించారు. అందరి అంచనాలను తలకిందులుచేస్తూ సిర్పూరు సెగ్మెంట్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య పొత్తుకు పార్టీ స్టేట్ చీఫ్ గా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ప్రయత్నించారు. కేసీఆర్ తో భేటీ అయి చర్చలు జరిపారు. పొత్తులో భాగంగా నాగర్ కర్నూల్, హైదరాబాద్ సీట్లను బీఎస్పీకి కేటాయించినట్లు కూడా ప్రచారం జరిగింది. అయితే పొత్తుకు మాయావతి సమ్మతించలేదు. దేశవ్యాప్తంగా ఒంటరిగానే పోటీ చేయాలని విధాన నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆర్ఎస్పీ తీవ్రంగా వేదనకు గురైనట్లు తెలుస్తున్నది. తన నిర్ణయాలకు, రాజకీయ వ్యూహాలకు గౌరవం లేని చోట ఉండలేనని భావించినట్లు సమాచారం. అంతేకాకుండా బీజేపీ ఒత్తిడితోనే మాయావతి ఈ పొత్తును కాదన్నారని ఆర్ఎస్పీ బహిరంగంగానే చెప్పారు. అందుకే బీఆర్ఎస్ లో చేరేందుకు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. బీఆర్ఎస్ నుంచి ఆయన నాగర్ కర్నూల్ నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

వీఆర్ఎస్ తీసుకున్న సమయంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక బహిరంగ లేఖ రాశారు. అందులో తన శేష జీవితమంతా తన స్ఫూర్తి ప్రదాతలైన జ్యోతిరావు పూలే దంపతులు, అంబేడ్కర్, కాన్షీరాంలు చూపిన మార్గంలోనే నడిచి, పేదలకు, పీడితులకు అండగా ఉంటానని ప్రకటించారు. తద్వారా భావి తరాలను ఒక కొత్త ప్రపంచంలోకి నడిపించే ప్రయత్నం చేస్తానని అన్నారు. అయితే రాజకీయాల్లోకి రాకముందే ఆయన తన పొలిటికల్ బేస్ ను తయారు చేసేందుకు ప్రయత్నించారు. 'స్వేరో' ఏర్పాటు చేసి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు. బహుజనుల్లో మార్పు రావాలంటే అది విద్యతోనే సాధ్యమని నమ్మారు. తాను ఏర్పాటు చేసిన 'స్వేరో' తనకు రాజకీయంగా అండగా ఉంటుందని భావించారు. దాంట్లో ఆయన అంచనాలు కొంతమేర నిజమైనా... రాజకీయంగా మాత్రం.. ప్రస్తుతం అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోయారు.

**మొదటి నుంచీ విమర్శలు..**

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ రంగ ప్రవేశం వెనక బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఉన్నట్టు మొదటి నుంచీ కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు. దళితుల ఓట్లలో చీలిక తెచ్చి బీఆర్ఎస్ కు లాభం చేకూర్చేందుకే ఆయన రాజకీయాల్లోకి వచ్చారని ఆరోపించారు. అయితే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చాక.. ఆర్ఎస్పీ విమర్శలన్నీ కేసీఆర్ టార్గెట్ గానే కొనసాగాయి. కేసీఆర్ నియంత అని, ఆయన్ను గద్దె దించకుంటే తెలంగాణకు భద్రత ఉండదని అనేక సార్లు వ్యాఖ్యానించారు. అయితే ఇప్పుడు.. తెలంగాణ విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ, బహుజనుల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ లో చేరబోతున్నట్లు ఆర్ఎస్పీ ప్రకటించారు. 'బహుజనులు ప్రతిచోటా మహనీయుని సిద్ధాంతాన్ని తమ హృదయాలలో పదిలంగా దాచుకుంటారు. తమ కలలను సాకారం చేసుకునే దిశగా ముందుకు సాగుతారు.' అని ట్విట్టర్ లో పోస్ట్ చేశారు.

ఆర్ఎస్పీ ఎవరిని తీవ్రంగా విమర్శించారో ఆయన పంచనే చేరారు. దీనిపై ఆర్ఎస్పీ వ్యతిరేకులు విమర్శలపర్వం మొదలుపెట్టారు. అయి తే ఒక వ్యక్తి సిద్ధాంతాలు, పొలిటికల్ స్ట్రాటజీని అర్థం చేసుకో కుండా.. ఒక వ్యక్తి పంచన చేరినందుకే గుడ్డిగా విమర్శించడం ఎంత వరకు సమంజసమో విమర్శకులు ఆలోచించాల్సిన అవసరమున్నది. 'పవర్' కావాలనుకుంటే ఆయన కేంద్ర, రాష్ట్రాల్లోని అధికార పార్టీల్లో చేరే చాన్స్ ఉందనేది గమనించాల్సిన అంశం. అంతేకాకుండా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు టీఎస్పీఎస్సీ చైర్మన్ పదవిని ఆఫర్ చేశామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగానే చెప్పారు. ఈ విషయాన్ని ఆర్ఎస్పీ కూడా ధ్రువీకరించారు. కానీ అధికారం కోసం కాకుండా తాను నమ్మిన సిద్ధాంతం ప్రకారం ఆర్ఎస్పీ ముందుకెళ్తున్నారు. రాజకీయాల్లో అడుగు వేశాకే అది తప్పో.. ఒప్పో అనేది తెలుస్తుంది. రాజకీయాల్లో శాశ్వత శతృత్వం, శాశ్వత మిత్రుత్వం అనేది ఎప్పటికీ ఉండదు. మాయావతి నేతృత్వంలోని బీఎస్పీ గతంలో బీజేపీకి సపోర్ట్ చేసిన సందర్భాలు ఉన్నాయి. కాంగ్రెస్ తో కలిసి నడిచినా సమయమూ ఉన్నది. అందుకే ఒకే దగ్గర, ఒకే పార్టీలో గద్ద కట్టుకొని ఉండడం కంటే.. రాజకీయ లక్ష్య సాధనకు ఆర్ఎస్పీ ఎలాంటి వ్యూహాన్ని అమలు చేయాలనుకుంటున్నారో బహుజన వాదులు ఆలోచిం చాల్సిన అవసరమున్నది. అంతేకాకుండా తనకు స్వాతంత్ర్యం లేని పార్టీలో.. తన వ్యూహాలను అర్థం చేసుకోలేని నాయకత్వం వద్ద పని చేయడం వ్యర్థమని ఆర్ఎస్పీ భావిస్తుండొచ్చు. ఒక వ్యక్తి పంచన చేరినందుకు విమర్శించడం కంటే.. కొంత కాలం గడిచాక.. ఆయన వేసిన అడుగు తప్పో, కరెక్టో అప్పుడు విశ్లేషిస్తే బాగుంటుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## టక్‌లో మహిళలను ఎలివేట్ చేయడానికి కలసిన హెచ్‌జిఎస్, నాస్కామ్ ఫౌండేషన్



హైదరాబాద్ : హెచ్జిఎస్, నాస్కామ్ ఫౌండేషన్తో కలిసి, ఆమె చొరవ కోసం నైపుణ్యాలను గణనీయంగా పెంచింది, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో సైన్స్లో బ్యాచిలర్ డిగ్రీలు పొందిన 180 మంది యువతులకు శిక్షణ ఇచ్చింది. ఈ ప్రోగ్రామ్ యొక్క ప్రధాన లక్ష్యం కేవలం ఉద్యోగ తయారీని అధిగమించింది; టెక్ రంగంలో మహిళల ఉనికిని విస్తరించడం దీని లక్ష్యం. కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ఈ మహిళల విజయాలను మార్చి 14న జరిగిన స్నాతకోత్సవం జరుపుకుంది. లో గ్లోబల్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్, మరియు దాని పర్యవేక్షిస్తున్న శ్రీమతి శిల్పా సిన్హా హర్ష్ మరియు నాస్కామ్ ఫౌండేషన్ ఫౌండేషన్లో నైపుణ్యాలు మరియు ఉపాధికి నాయకత్వం వహిస్తున్న మిస్టర్ సలీల్ చతుర్వేది, వారి సంబంధిత బృందాలతో కలిసి ఈ ప్రత్యేక ఈవెంట్ను అలంకరించారు.




## భారీ నష్టాల్లో మార్కెట్లు

### పతనానికి కారణాలు ఇవే..

● సెన్సెక్స్ 700 పాయింట్లు ● నిఫ్టీ 22వేల స్థాయి నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ నిర్ణయం వెలువడనుండటం, అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం మన సూచీలపై పడింది. సూచీల్లో అధిక వెయిటేజీ కలిగిన టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్‌లో అమ్మకాల వల్ల సూచీలు భారీగా పతనమయ్యాయి. ఓ దశలో సెన్సెక్స్ 700 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 21,900 స్థాయికి చేరింది. మధ్యాహ్నం 12.40 గంటలకు సెన్సెక్స్ 628 పాయింట్ల నష్టంతో 72,119 వద్ద, నిఫ్టీ 195 పాయింట్ల నష్టంతో 21,860 వద్ద ట్రేడవుతున్నాయి. సెన్సెక్స్‌లో బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్ మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఎందుకీ పతనం..? వడ్డీ రేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఈ వారమే నిర్ణయం తీసుకోనుంది. ఈ క్రమంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. హాంకాంగ్, దక్షిణ కొరియా షేర్లు నష్టపోవడంతో ఆసియా సూచీలు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. దీని ప్రభావం మన మార్కెట్లపై పడింది. బ్లాక్ డీల్ ద్వారా 2.02 కోట్ల టీసీఎస్ షేర్లను టాటా సన్స్ మంగళవారం విక్రయించనున్న నేపథ్యంలో టీసీఎస్ షేర్లు పతనమయ్యాయి. ఆ కంపెనీ షేరు 3 శాతం మేర క్షీణించింది. ఇతర ఐటీ కంపెనీలైన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ షేర్లు కూడా నష్టాల్లో ట్రేడవుతుండడం సూచీలపై ప్రభావం చూపింది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడమూ మరో కారణం. సోమవారం రూ.2,061 కోట్ల విలువైన దేశీయ షేర్లను వారు విక్రయించినట్లు మార్కెట్ డేటా చెబుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు పెరగడమూ మదుపరుల సెంటిమెంట్ను దెబ్బతీసింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 86 డాలర్ల ఎగువన ట్రేడవుతోంది.

## హైదరాబాద్ మారథాన్‌కు వినూత్న ప్రమోషన్



హైదరాబాద్ : ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ 2024 ప్రమోషన్‌లో భాగంగా హైదరాబాద్ రన్నర్స్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించింది. వారు లా అల్ట్రా: ది హై అనే ప్రత్యేక సినిమాను, ఆకర్షణీయమైన డాక్యుమెంటరీ మూవింగ్ మౌంటెన్స్‌ను ప్రదర్శించారు. అల్ట్రా-రన్నింగ్‌లో ఉండే సవాళ్లు, విజయాల గురించి అవగాహన పెంచడానికి, పాల్గొనేవారికి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ద్వారా ప్రయత్నించారు. ప్రేక్షకులతో పూర్తిగా నిండిన ఈ ప్రదర్శన.. అత్యధిక స్థాయి ఓర్పు ఎలా ఉంటుందో చూపించింది.

కఠినమైన భూభాగాలను, కఠినమైన వాతావరణాలను జయించడానికి అవసరమైన స్థితిస్థాపకత, సంకల్ప బలాలను ఇది ప్రదర్శించింది. సినిమాలో చూపించిన పట్టుదలతో కూడిన కథల్లో పూర్తిగా నిమగ్నమైపోయిన ప్రేక్షకులు.. ఆ తర్వాత తాము తీయబోయే పరుగుల ప్రయత్నాలకు కావల్సిన విలువైన ఇన్‌సైట్లను, కావల్సినంత ప్రేరణను పొందారు. మారథాన్ ప్రమోషన్ కోసం అనుసరించిన ఈ వినూత్న విధానం హైదరాబాద్ రన్నర్స్ వారి నిబద్ధతను నొక్కిచెబుతుంది. శక్తివంతమైన, తగిన సమాచారంతో కూడిన రన్నింగ్ కమ్యూనిటీని పెంపొందించడానికి, అచంచల సంకల్పంతో ఎటువంటి అవరోధాన్ని ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉంది. ఈ సినిమా ప్రదర్శన మార్చి 16 శనివారం సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. లా అల్ట్రా రేస్ డైరెక్టర్ డాక్టర్ రజత్ చౌహాన్‌తో ఒక చర్చా కార్యక్రమాన్ని సినిమా దర్శకుడు బాలా రాజశేఖరుని నిర్వహించారు.

### వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్‌కు

## గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఎ సర్టిఫైడ్

WELSPUN

ముంబై భారతదేశంలో గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఎ సర్టిఫైడ్ (మార్చి 2024 నుండి మార్చి 2025 వరకు) గా వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ గుర్తింపు పొందింది. వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ . అసాధారణమైన ట్రస్ట్ ఇండెక్స్ గ్రాండ్ మీన్ స్కోర్ 96% ను పొందింది మరియు ఉద్యోగుల భావోద్వేగ సెంటిమెంట్‌ను క్యాప్చర్ చేసే ఓవర్ రైడింగ్ సెంటిమెంట్ స్కోర్‌ను (ప్రతిదీ పరిగణనలోకి తీసుకుంటే, వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ పని చేయడానికి గొప్ప ప్రదేశం అని నేను చెబుతాను.) 97% పొందింది. గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఎ అనేది వర్క్‌ప్లేస్ కల్చర్‌పై గ్లోబల్ అథారిటీ. 1992 నుండి, వారు ప్రపంచవ్యాప్తంగా 100 మిలియన్ల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను సర్వే చేశారు. గ్రేట్ వర్క్ ప్లేస్ : ట్రస్ట్‌గా నిర్వచించడానికి ఆ లోతైన పరిజ్ఞానం ను ఉపయోగించారు. తమ ఉద్యోగుల సర్వే ప్లాట్‌ఫారమ్ అభిప్రాయం, వాస్తవ -సమయ రిపోర్టింగ్ మరియు వ్యూహాత్మక వ్యక్తుల నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన పరిజ్ఞానంతో నాయకులకు అధికారం ఇస్తుంది. వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ సీఈఓ ఎండి దిపాలి గోయెంకా మాట్లాడుతూ ఈ గుర్తింపు మాకు లభించినందుకు నేను చాలా గర్వపడుతున్నాను. వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్అంతటా మా బృందాల కృషి, నిబద్ధతకు ఇది నిదర్శనం. వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ వద్ద సంస్కృతి అనేది అన్ని సమయాల్లో మన ప్రవర్తనను నడిపించే వెన్నెముక. ఈ అంశమే మా టీమ్‌ల జీవితాలను తాకినందుకు, వారి నడుమ ప్రతిధ్వనించినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను. మనము ముందుకు వెళ్లేందుకు మార్గదర్శకంగా మన సంస్కృతి కొనసాగుతుంది. దీన్ని సాధ్యం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు" అన్నారు.

## సిట్రోయెన్‌తో బ్లూస్మార్ట్ మొబిలిటీ భాగస్వామ్యం



బెంగుళూరు: ప్రముఖ ఫ్రెంచ్ కార్ల తయారీ సంస్థ సిట్రోయెన్, భారతదేశపు అతిపెద్ద జనన-ఎలక్ట్రిక్, ఫుల్-స్టాక్, నిలువుగా ఇంటిగ్రేటెడ్ ఇమొబిలిటీ రైడ్-హెయిలింగ్ ఈ వి ఛార్జింగ్ సర్వీస్ ప్రొవైడర్ అయిన బ్లూస్మార్ట్ మొబిలిటీతో చేతులు కలిపింది. ఈ నిబద్ధతను నొక్కిచెబుతూ, సిట్రోయెన్ బ్లూస్మార్ట్ మొబిలిటీ 4,000 ఈ-సి3 యూనిట్ల సరఫరాను సురక్షితం చేసే ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ చర్య స్థిరమైన రవాణా ప్రత్యామ్నాయాల కోసం పెరుగుతున్న వినియోగదారుల ప్రాధాన్యతతో సజావుగా సమలేఖనం చేసే కీలక మైలురాయి. ప్రారంభ దశలో భాగంగా, బెంగళూరులోని బ్లూస్మార్ట్ యొక్క ఈ వి ఛార్జింగ్ సూపర్ హబ్ నుండి 125 సిట్రియోన్ ఈ-సి3 ఫ్లాగ్ ఆఫ్ చేయబడింది. మొదటి బ్లూ స్మార్ట్ ఈ- సి 3ని సేవలోకి తీసుకువస్తూ, సిట్రియోన్ బ్రాండ్ డైరెక్టర్ శిశిర్ మిశ్రా మాట్లాడుతూ, సిట్రియోన్ మరియు బ్లూ స్మార్ట్ మొబిలిటీ మధ్య ఈ సహకార ప్రయత్నం విద్యుత్ చలనశీలత రంగంలో స్థిరమైన భవిష్యత్తు కోసం భాగస్వామ్య దృష్టిని సూచిస్తుంది, పరిశుభ్రమైన, పచ్చని రవాణా పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి. ఈ - సి3 యొక్క స్మార్ట్ డిజైన్, కార్యాచరణ పరిధి, వేగవంతమైన ఛార్జింగ్ సామర్థ్యాలు, సహజమైన సాంకేతికత, సౌకర్యవంతంగా, ఆచరణాత్మకంగా ఉంటాయి. ఇది ప్రయాణీకులకు, విమానాల ఆపరేటర్‌కు ఆకర్షణీయమైన ప్రతిపాదన, భాగస్వామ్య ఎలక్ట్రిక్ మొబిలిటీ స్పేస్‌ను కల్పించడం బ్లూ స్మార్ట్ యొక్క ముందడుగు. ఇది ఈవిలను ప్రధాన స్రవంతి చేయడం ద్వారా నగరాలను డీకార్బనైజ్ చేయాలనే మా సామూహిక మిషన్ ను బలపరిచే టెయిల్ పైప్ విడుదల లేకుండా సౌకర్యవంతమైన, సురక్షితమైన పట్టణ చలనశీలతను అందిస్తుంది అని అన్నారు. నెట్-జీరో మొబిలిటీని సాధించడం, ప్రీమియం, నమ్మదగిన, సురక్షితమైన రైడ్ అనుభవాన్ని అందించడం గురించి భాగస్వామ్య దృష్టిని కలిగి ఉన్నందున, సిట్రోయెన్ బ్లూస్మార్ట్ యొక్క అనువైన భాగస్వామి 'డెకార్బోనైజ్ మొబిలిటీ ఎట్ స్కేల్' లక్ష్యంతో, దేశంలోనే అతిపెద్ద ఆల్-ఎలక్ట్రిక్ రైడ్-హెయిలింగ్ సర్వీస్, ఈవి ఛార్జింగ్ సూపర్ హబ్ యొక్క విస్తృతమైన నెట్ వర్క్‌ను కలిగి ఉన్న భారతదేశంలో సమగ్ర ఈ వి మొబిలిటీ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి మేము అంకితభావంతో ఉన్నాము. మరిన్ని ఓ ఈ ఎం లు ఈ మొబిలిటీని స్వీకరిస్తున్నందున, మా విమానాల పరిమాణం విస్తరిస్తున్నందున, రైడర్‌కు విభిన్న శ్రేణి అధునాతన ఈవిలను అందిస్తూనే భారతీయ మెగాసిటీలలో రైడ్-హెయిలింగ్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. అని సిట్రోయెన్‌తో భాగస్వామ్యం గురించి వ్యాఖ్యానిస్తూ, బ్లూస్మార్ట్ సహ-వ్యవస్థాపకుడు సీ ఈ ఓ అన్‌మోల్ జగ్గీ ఇలా అన్నారు.

### ఫోన్‌పే ఇండస్ యాపర్‌లో

## 1 మిలియన్ దాటిన యాప్ ఇన్‌స్టలేషన్లు




బెంగళూరు, 2024: ఆవిష్కరించిన నెలరోజుల్లోపే 10 లక్షలకు పైగా ఇన్‌స్టలేషన్లు జరిగాయని భారతదేశపు స్వదేశీ యాప్ మార్కెట్ ప్లేస్ అయిన ఫోన్‌పే ఇండస్ యాప్‌స్టోర్ ప్రకటించింది. ఫోన్‌పే ఇండస్ యాప్‌స్టోర్‌లోని ఈ త్వరితగతి స్వీకరణ, భారత డెవలపర్లకు ప్రాధాన్యత ఇచ్చి, భారతీయ యూజర్ల భాషా, సాంస్కృతిక అభీష్టాలను నెరవేర్చే ప్రత్యామ్నాయ మార్కెట్ సంసిద్ధతతను సూచిస్తోంది. వైవిధ్యమైన డిమాండ్: ఫోన్‌పే ఇండస్ యాప్‌స్టోర్‌లో అనేక యాప్ విభాగాలు జనాదరణను పొందుతుండగా, డౌన్‌లోడ్ జాబితాలో ఈ ఫైనాన్స్, గేమ్స్, సోషల్, వినోదం, ఉపకరణాలు, కమ్యూనికేషన్, షాపింగ్ విభాగాలు అగ్రస్థానంలో నిలుస్తున్నాయి. ద్వితీయ శ్రేణి నగరాలలో ఆకర్షణ: దీనిని ఇన్‌స్టాల్ చేసుకున్న వినియోగదారుల్లో 45% మంది ద్వితీయ శ్రేణి నగరాలకు చెందిన వారు కావడం ప్రధాన మెట్రో నగరాలను దాటి ఇది జనాదరణ పొందుతున్న విషయాన్ని చాటుతోంది. స్థానిక భాషల్లో విజయవంతం: హిందీ, మరాఠీ, బెంగాలీ, గుజరాతీ, తెలుగు తదితర భాషల్లో ఫోన్‌పే ఇండస్ యాప్‌స్టోర్ అందుబాటులో ఉండడం దీనిని ఎక్కువ మంది వినియోగించుకునేలా చేయడంతో పాటు మాతృాభాషలో యాప్ ఎక్స్‌పీరియన్స్‌కున్న డిమాండ్‌ను నిరూపించడంతో పాటు అందరినీ కలుపుకుని వెళుతున్న భావనను కలిగిస్తోంది. డెవలపర్ స్వీకరణ: ఇటు భారతదేశానికి చెందినవి మాత్రమే కాకుండా వివిధ దేశాలకు చెందిన పలు ప్రముఖ డెవలపర్లు తమ యాప్లను శరవేగంగా ఇండస్‌లో లిస్టింగ్ చేస్తుండడం డెవలపర్ల గెలుపు పట్ల దాని చిత్తశుద్ధిని తెలుపుతోంది.

కమ్యూనిటీ-స్వీకరణ: ఫోన్‌పే ఇండస్ యాప్‌స్టోర్ అనేది యూజర్ల నుండి పాజిటివ్ ఫీడ్‌బ్యాక్‌ను అందుకుంటోంది. యూజర్ల నుండి ఫీడ్‌బ్యాక్‌ను, సూచనలను స్వాగతించి, మెరుగుపరిచే విషయంలో నిరంతరం చురుగ్గా వ్యవహరిస్తోంది. ఈ మైలు రాయిని చేరుకోవడంపై , ఫోన్‌పే ఇండస్ యాప్‌స్టోర్ కో-ఫౌండర్, సిపిఓ ఆకాశ్ దోంగ్రే మాట్లాడుతూ, ఈ అద్వితీయమైన సాధన అనేది మా జట్టు దృఢమైన సంకల్పం, కఠోరశ్రమను ప్రతిబింబిస్తోంది. ఇటు డెవలపర్లు, అటు వినియోగదారులు ఇరువురికీ ఒక మెరుగైన ఉత్పత్తి ఎక్స్‌పీరియన్స్‌ను అందించడంలో ఇలాగే ముందు నిలిచేలా కొత్త హంగులను నిరంతరం కొనసాగిస్తూ, మా యాప్‌స్టోర్ ఎక్స్‌పీరియన్స్‌ను మెరుగుపరుస్తూ ఉంటాము. ఇది కేవలం ఆరంభం మాత్రమే. భారతదేశంలో యాప్ డిస్కవరీ భవిష్యత్ గురించి మేము ఎంతో ఉత్సాహంగా ఉన్నాము. అని అన్నారు.

## జావా యెజ్డీ మోటర్‌సైకిల్స్ మెగా సర్వీస్ క్యాంపు



హైదరాబాద్,మార్చి,2024: జావా యెజ్డీ మోటర్‌సైకిల్స్ తమ అత్యంత విజయవంతమైన మెగా సర్వీస్ క్యాంప్‌ను తెలంగాణలోని హైదరాబాద్‌కు విస్తరించింది. పలు రాష్ట్రాల వ్యాప్తంగా అనేక విజయవంతమైన సేవా శిబిరాలను నిర్వహించిన తర్వాత, రెండు రోజుల ఈవెంట్ హైదరాబాద్‌లో మార్చి 18, మార్చి 19 నుండి జరుగుతుంది, ప్రత్యేకంగా ఈ ప్రాంతంలోని 2019, 2020 మోడల్ల జావా మోటర్‌సైకిల్ యజమానులకు సేవలు అందించబడతాయి. ఈ శిబిరంలో భాగంగా, 2019-2020 జావా మోటర్‌సైకిల్స్ యజమానులు సమగ్ర వాహన తనిఖీకి, ఎంపిక చేసిన విడిభాగాలను ఉచితంగా పొందడానికి అర్హులు. మోతుల్, అమరాన్, సియట్ టైర్లతో సహా ప్రముఖ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ సప్లయర్లు కస్టమర్లకు సహాయం చేయడానికి చురుకుగా పాల్గొంటాయి. దీర్ఘకాలిక కస్టమర్ సంతృప్తి కోసం నిరంతర నిబద్ధతతో, జావా యెజ్డీ మోటర్‌సైకిల్స్, కాంప్లిమెంటరీ పొడిగించిన వారంటీలను అందిస్తోంది.

అదనంగా, మార్పిడి విలువను అంచనా వేయడానికి వారి మోటర్‌సైకిల్స్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి ఆసక్తి ఉన్న యజమానుల కోసం ఒక నిర్దేశిత జోన్ ఏర్పాటు చేయబడుతుంది. 3,455 జావా మోటర్‌సైకిల్స్‌కు సర్వీస్ అందించిన 16 సర్వీస్ క్యాంపుల విజయాన్ని పురస్కరించుకుని, మార్చి చివరి నాటికి దాదాపు 10,000 బైక్‌లకు సర్వీస్ అందించాలని భావిస్తున్నారు, రాబోయే నెలల్లో బ్రాండ్ బహుళ నగరాల్లో మెగా సర్వీస్ క్యాంప్‌లను నిర్వహించనుంది.

ఈ కార్యక్రమం కస్టమర్ సంతృప్తికి ప్రాధాన్యత ఇవ్వడం, అసమానమైన యాజమాన్య అనుభవాన్ని అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.త జావా యెజ్డీ మోటర్‌సైకిల్స్ యజమానులు తమ స్లాట్‌లను సమీపంలోని బ్రాండ్ డీలర్‌షిప్‌లో రిజర్వ్ చేసుకోమని కోరటం జరుగుతుంది.

### శోభిత్ విశ్వవిద్యాలయంతో

## నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఒప్పందం




న్యూఢిల్లీ : మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆధ్వర్యంలోని నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ప్రఖ్యాత ఉన్నత విద్యా సంస్థ, శోభిత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీతో సంయుక్తంగా పనిని అందించడానికి ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఔత్సాహిక విద్యార్థులకు ఐటి, మేనేజ్‌మెంట్ రంగాలలో డిగ్రీ ప్రోగ్రామ్‌లు. పరిశ్రమల అంతటా నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యావిషయక పరిజ్ఞానాన్ని ఆచరణాత్మకంగా బహిర్గతం చేయడం ద్వారా డొమైన్-నిర్దిష్ట నైపుణ్యాలు, అత్యాధునిక సాంకేతికతలతో విద్యార్థులను శక్తివంతం చేయడానికి ప్రోగ్రామ్ రూపొందించబడింది. ఇది భారతీయ యువతకు నిర్మాణాత్మక ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, ఉద్యోగ శిక్షణను అందించడంపై దృష్టి పెడుతుంది, ఇది వారి సామర్థ్యాలను పెంపొందించడానికి వారికి సహాయపడుతుంది. విజయవంతమైన వృత్తిని కొనసాగించడానికి వారికి మార్గాలను తెరుస్తుంది. వేద్ మణి తివారీ, సిఈఓ నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్, శోభిత్ యూనివర్శిటీ సహ వ్యవస్థాపకుడు ఛాన్సలర్, అసోచామ్ నేషనల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ కున్వర్ శేఖర్ విజేంద్ర మధ్య ఎమ్ఒయు మార్పిడి జరిగింది. ఈ సహకారంపై ఎన్ఎస్డిసి సిఇఓ, ఎన్ఎస్డిసి ఇంటర్నేషనల్ ఎండీ వేద్ మణి తివారీ మాట్లాడుతూ, వేగవంతమైన సాంకేతిక పురోగతులు, డిజిటలైజేషన్‌తో గుర్తించబడిన యుగంలో, ఐటి, మేనేజ్‌మెంట్ రంగాలలో నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ కోసం డిమాండ్ గణనీయంగా పెరిగింది. అందువల్ల, ఇది పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలతో యువతను సన్నద్ధం చేయడం అత్యవసరం, ఇది వారి సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని నిజ జీవిత సెట్టింగ్లలోకి వర్తింపజేయడానికి, దేశీయ, ప్రపంచ మార్కెట్లలో ఉద్యోగ అవకాశాల కోసం బహిరంగ మార్గాలను అనుమతిస్తుంది. వర్క్ ఇంటిగ్రేటెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ ఒక పరివర్తనాత్మక చొరవగా నిలుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని అన్నారు.



### లైట్ వెయిట్ 4డబ్ల్యూడి

## మహీంద్రా ఓజేఏ 3140 సెట్ విడుదల

హైదరాబాద్ : మహీంద్రా గ్రూప్‌లో భాగమైన మహీంద్రా ట్రాక్టర్స్, వాల్యూమ్ ప్రకారం ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ తయారీ సంస్థ అయిన మహీంద్రా ట్రాక్టర్స్ ఇటీవల భారతీయ రైతు కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో తమ భవిష్యత్ సిద్ధంగా ఉన్న మహీంద్రా ఓజేఏ 3140ని విడుదల చేసింది. ఖరీఫ్ సీజన్‌లో ప్రవేశపెట్టబడిన కొత్త మహీంద్రా ఓజేఏ 3140 వరి వంటి పంటలకు పుడ్లింగ్ ఆపరేషన్లలో అసాధారణమైన ఫలితాలను అందించింది. ఈ ట్రాక్టర్ విజయవంతంగా ప్రారంభించడంతో, పాటుట రాబోయే రబీ సీజన్‌లో ఈ ఉత్పత్తికి డిమాండ్ ఉంటుందని మహీంద్రా చెబుతోంది. ట్రాక్టర్ డిజైన్ ప్రపంచంలో ఒక నమూనా మార్పును పరిచయం చేస్తూ, కొత్త ఓజేఏ 3140 రైతులకు మరిన్ని సాధించడానికి అధికారం ఇస్తుంది, ఎందుకంటే ఇది దృఢత్వం, ప్రగతిశీలత, అసమానమైన కార్యాచరణ వంటి కీలక లక్షణాల చుట్టూ తిరుగుతుంది, ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తుంది. స్థిరత్వం మరియు ట్రాక్షన్‌తో విభిన్న వ్యవసాయ పనులను నిర్వహించడానికి రూపొందించబడింది, కొత్త ఓజేఏ 3140 4 డబ్ల్యూడి ప్రమాణంగా వస్తుంది, తక్కువ బరువు కలిగి ఉంటుంది, అత్యాధునిక పనితీరును అందించడానికి నిర్మించబడింది.

## 21న ఐక్యూఓఓ నియో9 ప్రో విడుదల




న్యూఢిల్లీ: అసాధారణమైన పనితీరు, విప్లవాత్మక శక్తిని తీసుకువస్తూ, ఐక్యూఓఓ నియో9 ప్రో 8+128 జిబి వేరియంట్ అమెజాన్ ఐక్యూఓఓ ఇ-స్టోర్‌లో21 మార్చి 2024 నుండి అందుబాటులోకి వస్తుంది. ఈ ఐక్యూఓఓ పవర్‌హౌస్ ఐసిఐసిఐ క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగించి ఆకర్షణీయమైన రూ 2,000 తగ్గింపు లేదారూ 4,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్‌తో సహా రూ 32,999 నుండి నికర ప్రభావవంతమైన ధరతో అందుబాటులో ఉంటుంది. ఇది రెండు అద్భుతమైన రంగు ఎంపికలలో అందుబాటులో ఉంటుంది: ఫైరీ రెడ్, కాంకరర్ బ్లాక్. ఐక్యూఓఓ నియో9 ప్రో ప్రత్యేకమైన స్విర్కిల్ కెమెరా మాడ్యూల్, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఫ్లాగ్‌షిప్ 50ఎంపి సోనీ కెమెరాతో అమర్చబడి, ఇది అద్భుతమైన నైట్ ఫోటోగ్రఫీ కోసం అసాధారణమైన తక్కువ-కాంతి పనితీరును అందిస్తుంది. ఐక్యూఓఓ నియో9 ప్రో అసాధారణమైన పనితీరు, యుపవర్-ప్యాక్డ్ సామర్థ్యాలను వాగ్దానం చేస్తుంది, ఇది స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో గేమ్-ఛేంజర్‌గా మారుతుంది. 'మేక్ ఇన్ ఇండియా'కు ఐక్యూఓఓ వివో గ్రేటర్ నోయిడా సదుపాయంలో తయారు చేయబడ్డాయి. మా విలువైన కస్టమర్లకు అవాంతరాలు లేని అనుభవాన్ని అందించడానికి, ఐక్యూఓఓ దేశవ్యాప్తంగా 670కి పైగా కంపెనీ-యాజమాన్య సేవా కేంద్రాలను ఏర్పాటు చేసింది, అమ్మకాల తర్వాత సేవలను దేశవ్యాప్తంగా సులభంగా యాక్సెస్ చేయగలదు.

## కోటక్ గిల్ట్ ఫండ్ 25-సంవత్సరాల గొప్ప పనితీరు




ముంబై – కోటక్ గిల్ట్ ఫండ్, భారతదేశపు మొట్టమొదటి గిల్ట్ ఫండ్1 ఇటీవలే 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ ఫండ్ సార్వభౌమ క్రెడిట్, రోజువారీ లిక్విడిటీ, 25 సంవత్సరాలలో పెట్టుబడిదారులకు ఎటువంటి క్రెడిట్ నష్టం లేకుండా త్రివేణి సంగమంగా కొనసాగుతోంది. 29 డిసెంబర్ 1998న ప్రారంభించబడిన గిల్ట్ ఫండ్ దాని ప్రారంభం నుండి 8.99%2 కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్‌ని అందించింది, మార్కెట్ యొక్క హెచ్చు తగ్గులను విజయవంతంగా నావిగేట్ చేసింది. భారతదేశం వలె డైనమిక్ ఆర్థిక రంగంలో, కోటక్ గిల్ట్ ఫండ్ వృద్ధికి దీటుగా నిలుస్తుంది. భారతదేశం యొక్క ఆర్థిక సరళీకరణ తరువాత, ఆసియా ఆర్థిక సంక్షోభం, డాట్-కామ్ బబుల్, 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం, 2013 యొక్క టాపర్ టాంట్రమ్, సహా అనేక ముఖ్యమైన ప్రపంచ, దేశీయ ఆర్థిక తుఫానులను ఎదుర్కొన్న ప్రయాణాన్ని ఫండ్ ప్రారంభించింది. మహమ్మారి కారణంగా ఏర్పడిన అత్యంత ఇటీవలి ఆర్థిక తిరుగుబాటు.

ఈ కాలంలో కోటక్ గిల్ట్ ఫండ్ కేవలం సాక్ష్యంగా నిలవడమే కాదు; ఇది నమ్మదగిన నావిగేటర్‌గా కూడా పనిచేసింది, దాని పెట్టుబడిదారుల విశ్వాసాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. నీలేష్ షా, మేనేజింగ్ డైరెక్టర్, కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం 1998లో ప్రారంభించబడింది, ఇది రోజువారీ లిక్విడిటీతో పాటు పెట్టుబడిదారులకు బట్వాడా చేయడానికి అనేక రేట్ సైకిల్స్ (పెట్టుబడి గిల్ట్లలో ఉన్నందున క్రెడిట్ నష్టం లేదు) చూసింది.

IIFL FINANCE | గోల్డ్ లోన్స్

PUBLIC NOTICE

The branch of IIFL Finance Ltd. located at Door No.11/461,14/15, Prakasam DT, Opposite RTC Bus Stand, Prakash Nagar, Podili, Andhra Pradesh-523240, will be merging to below mentioned address with effect from 15th April, 2024.

New Address: IIFL Finance Ltd., Door No 1-127, MVS Plaza, Gangavaram Road, Isukavagu Centre, Chimakurthy, Prakasam District, Andhra Pradesh, 523226. Contact No. 7032136823.

All existing services can be availed at the new Location.

పబ్లిక్ నోటీస్

డోర్ నెం.11/461,14/15, ప్రకాశం DT, RTC బస్టాండ్ ఎదురుగా, ప్రకాష్ నగర్, పొదిలి, ఆంధ్రప్రదేశ్ - 523240 వద్ద గల ఐఐఎఫ్ ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్, క్రింద పేర్కొన్న చిరునామా వద్ద 15 ఏప్రిల్ 2024 నుండి మెర్జ్ కానుంది.

కొత్త చిరునామా : ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం 1-127, MVS ప్లాజా, గంగవరం రోడ్, ఇసుకవాగు సెంటర్, చీమకుర్తి, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, 523226.

నంబర్ : 7032136823.


అమలులో ఉన్న ప్రస్తుత అన్ని సేవలను కొత్త ప్రదేశంలో పొందవచ్చు.

# ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌కు కేటీఆర్

● అమెరికాలోని మరో ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీ నుంచి ఆహ్వానం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అమెరికాలోని నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ కు హాజరు కావాలని రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ కు ఆహ్వానం అందింది. ఇల్లినాయ్ రాష్ట్రంలో ఏప్రిల్ 13న జరగబోతున్న ఈ సదస్సులో భారత పారిశ్రామిక రంగంలో నెలకొన్న అవకాశాలు, సవాళ్లు అనే అంశంపై జరిగే చర్చలో పాల్గొని ప్రసంగించాలని ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఐటీ, పారిశ్రామిక శాఖ మంత్రిగా పనిచేసిన సందర్భంగా పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి రూపకల్పన చేసిన పాలసీలు, అవి సాధించిన విజయాలను సదస్సులో వివరించి స్ఫూర్తి నింపాలని కేటీఆర్ ను కోరారు. ఈ మేరకు యూనివర్సిటీలోని కెల్లాగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్ మెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ డైరెక్టర్ శ్వేత మేడపాటి లేఖలో విజ్ఞప్తిచేశారు. అమెరికాలోని ఇవాన్ స్టన్ లో 1908లో నెలకొల్పిన ఈ బిజినెస్ స్కూల్ ప్రపంచవ్యాప్తంగా బెస్ట్ బిజినెస్ ర్యాంకింగ్ లో రెండో స్థానంలో నిలిచిందని ఆమె తెలిపారు. ప్రస్తుతం భారత్ లోని పారిశ్రామిక రంగంలో కొత్త అవకాశాలు ఎలా ఉండబోతున్నాయి, క్షేత్రస్థాయిలో ఎలాంటి సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందనే అంశంపై చర్చించేందుకు ఇండస్ట్రీ లీడర్లను, వ్యాపారవేత్తలను, విధానాల రూపకల్పనలో అనుభవం కలిగిన నాయకులను ఒక్క తాటిపైకి తేవాలన్న ఆలోచనతోనే ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు శ్వేత మేడపాటి తెలిపారు.






### సీఏఏ అమలుకు వ్యతిరేక పిటిషన్ మీద

# కేంద్రం స్పందించాలి

● సీఏఏ అమలు మీద ఇండియన్ ముస్లింలీగ్ పిటిషన్ ● దీనిపై స్పందించాలంటూ కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు ● మూడు వారాలలోపు సమాధానం చెప్పాలని ఆదేశాలు

న్యూఢిల్లీ: సీఏఏ అమలు మీద ఇండియన్ ముస్లింలీగ్ దాకలు చేసిన పిటిషన్ మీద స్పందించాలంటూ సుప్రీంకోర్టు కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. మూడు వారాలలోపు ఈ విషయం మీద కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఏప్రిల్ 8లోగా తమ స్పందన తెలియజేయాలని సుప్రీం కేంద్రాన్ని కోరింది. దీని మీద తదుపరి విచారణ ఏప్రిల్ 9న ఉంటుందని ప్రకటించింది. భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈరోజు వీటి మీద విచారణచేసింది. సీఏఏ చట్టంలో మతపరమైన అన్యాయాలు జరిగే అవకాశం ఉందని ముస్లింలీగ్ పిటిషన్లో పేర్కొంది. దీని మీద సుప్రీంకోర్టులో మొత్తం 237 పిటిషన్లు దాఖలు అయ్యాయి. అందులో ముఖ్యమైనద ఇఇండియన్ ముస్లింలీగ్ దాఖలు చేసిన పిటిషన్. మిగతా పిటిషనర్లలో ప్రధానంగా కేరళకు చెందిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీడ్, డెమోక్రటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, కాంగ్రెస్ నేత




జైరాం రమేష్, తృణమూల్ నాయకురాలు మహువా మొయిత్రా, ఎంఐఎం ఛీఫ్ అసదుద్దీన్ ఓవైసీలు ఉన్నారు. 2019లో ఈ చట్టాన్ని ప్రతిపాదించినప్పుడు కూడా చాలా పిటిషన్లు దాఖలు అయ్యాయి. అయితే ఆ టైమ్లో సీఏఏ నింబధన అమల్లోకి రాకపోవడంతో వాటిని కోర్టు విచారించలేదు. తాజాగా మార్చి 11న సీఏఏ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. దీని ప్రకారం బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చిన ముస్లిమేతర హిందువులు, సిక్కు, బౌద్ధ, జైన్, పార్శీ లేదా క్రిస్టియన్స్ డిసెంబర్ 31, లేదా అంతకంటే ముందు భారతదేశంలోకి ప్రవేశించివారు భారత పౌరసత్వం పొందడానికి అర్హులు. ఇందులో ముస్లింలకు అవకాశం ఇవ్వలేదు. అందుకే ఇప్పుడు దానికి వ్యతిరేకంగా భారతదేశంలో ఉన్న ముస్లిం లీగ్లు పిటిషన్లు దాఖలు చేశారు.

## ఎన్డీఏ కూటమి జోరు

# విపక్షాలకు బేజారు

● తమిళనాట బీజేపీ విస్తరణకు కేఎన్ లక్ష్మణన్ సేవలు నిరుపమానం
● పిఎంకెతో పొత్తు ప్రతిపక్ష పార్టీలకు నిద్రలేకుండా చేస్తోంది ● ఎన్డీఏ కూటమికి తమిళనాడు ప్రజల గట్టి మద్దతు ● ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



సేలం: లోక్సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని 'నరేంద్ర మోదీ' దక్షిణ భారత దేశంపై దృష్టి సారించారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి తమిళనాడు తన మద్దతును గట్టిగా ప్రకటించిందని మోదీ మంగళవారం ప్రకటించారు. తమిళనాడులోని సేలంలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఏప్రిల్ 19న ప్రతి ఒక్క ఓటు బీజేపీ–ఎన్డీఏకు వేయాలని తమిళనాడు నిర్ణయించింది. తమిళనాడులో బీజేపీకి ప్రజలు ఇస్తున్న మద్దతు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ మద్దతు ప్రతిపక్ష పార్టీలకు నిద్రలేకుండా చేస్తున్నాయని అన్నారు.రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షులు దివంగత కేఎన్ లక్ష్మణన్.. రాష్ట్రంలో బీజేపీ విస్తరణకు ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నప్పుడు ప్రధాని ఉద్వేగానికి లోనయ్యారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆడిటర్ 'వీ. రమేష్'ను గుర్తు చేసుకున్నారు. పీఎంకేతో సీట్ల పంపకాల ఒప్పందం తరువాత ఎన్డీఏకు కొత్త శక్తి వచ్చిందని మోదీ అన్నారు. ఏప్రిల్ 19న జరగనున్న లోక్సభ ఎన్నికల కోసం తమిళనాడులోని డాక్టర్ ఎస్ రామదాస్ నేతృత్వంలోని పీఎంకేతో అంతకుముందు రోజు బీజేపీ సీట్ల భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం ప్రాంతీయ పార్టీకి 10 కేటాయించడం జరిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కే అన్నామలై, పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్లు తైలాపురంలోని ఆయన నివాసంలో ఒప్పందంపై సంతకాలు చేయడం ద్వారా ఈ ఒప్పందం అధికారికంగా జరిగింది.

# యుద్ధ ప్రాతిపదికన చర్యలు

● తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి ● నిర్విరామంగా నీరు సరఫరా ● అధికార యంత్రాంగానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి దిశా నిర్దేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ :: రాష్ట్రంలోని రిజర్వాయర్లలో సరిపడా నీరు ఉన్నందున ప్రస్తుత వేసవికాలంలో తాగునీటి అవసరాలకు ఏవిధమైన ఇబ్బందులు లేవని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితులపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, పంచాయతీ రాజ్ కమీషనర్ అనితా రామచంద్రన్, జీ.హెచ్.ఎం.సి కమీషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, మిషన్ భగీరథ ఈ.ఎన్.సి. కృపాకర్ రెడ్డి తదితర అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, యుద్ధప్రాతిపదికన మరమత్తులు చేపట్టి తాగునీటి సరఫరాను నిర్విరామంగా కొనసాగించాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ లోనూ సరిపడా నీటిని అందిస్తున్నామని, ఎవరైనా అదనపు వాటర్ ట్యాంకులు కోరితే వాటిని కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు. మంచినీటి సరఫరా విషయంలో ఏవిధమైన ఆందోళనలు అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో నీటి లభ్యత, వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు తీసుకున్నచర్యలపై సంబంధిత శాఖల కార్యదర్శులతో సమీక్షించారు.



**పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ**

ఇటీవల ముగిసిన ఇంటర్ పరీక్షల స్ఫూర్తితో ప్రస్తుతం జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని సి.ఎస్. తెలిపారు పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ రవీ గుప్తా, విద్య శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, విద్య శాఖ కమీషనర్ దేవసేనలు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ఎస్.ఎస్.సి పరీక్షలు మొదలై రెండు రోజులు అయ్యాయని, మిగిలిన పరీక్షలను కూడా ఏ విధమైన ఇబ్బందులు కలుగ కుండా నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం తోపాటు ప్రతీ కేంద్రం వద్ద కనీసం ఒక కానిస్టేబుల్ లేదా హోమ్–గార్డును నియమించినట్టు తెలిపారు. పరీక్ష పేపర్లను తేవడం తిరిగి పోస్టాఫీసులు తీసుకెళ్లేటప్పుడు తగు బందోబస్తు ఉండాలని పేర్కొన్నారు. ఈవిషయంలో విద్యా శాఖ, పోలీస్ అధికారులు తగు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఇటీవల ముగిసిన ఇంటర్ పరీక్షలను విజయ వంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్లను, అధికారులను సి.ఎస్ అభినందించారు.

# పాపాల పుట్ట బిఆర్ఎస్ పాలన

● కవితకు దేశ విదేశాలలో ఆస్తులు ● చిత్తశుద్ధి ఉంటే సిబిఐతో పూర్తిస్థాయి విచారణ చేయించాలి ● అధికారపక్షంలోకి వస్తున్న వాళ్లంతా పూర్వ కాంగ్రెస్ వాళ్లే
● ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ కేసులో జైల్ కి వెళ్ళిందని, అలాంటప్పుడు రాద్ధాంతం ఎందుకని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత గజ్జల కాంతం ప్రశ్నించారు. కేవలం లీక్కర్ మాత్రమే కాదు, వేలకోట్ల అవినీతి సొమ్ముతో విదేశాలలో పెట్టుబడులు పెట్టిందని, సీబీఐ కి చిత్తశుద్ధి ఉంటే పూర్తి విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గాంధీభవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో గజ్జల ప్రాంతం మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితికి చెందిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి రాజకీయాల మీద పూర్తిగా అవగాహన లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డి కి లేదని, పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ సొంత గూటికి వొస్తున్నారన్నారు. బీఆర్ఎస్ లో ఉన్న ఎమ్మెల్యే లు అందరూ కాంగ్రెస్ పార్టీ నుండి వెళ్లిన వాళ్లేనని, బీజేపీ వాళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతం అంటున్నారన్నారు. బీజేపీ వాళ్లకు సొంత నాయకులు లేరు. ఇతర పార్టీ ఎమ్మెల్యేలను కొనుక్కుంటు రాష్ట్రాలలో అధికారంలోకి వొచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీజేపీ వాలకు నాయకులు దొరకట్లేదు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఎన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమి చేయలేరు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. దేశంలో కాంగ్రెస్ పార్టీ 250 సీట్లు గెలుస్తుంది. తెలంగాణలో 14సీట్లు గెలుస్తుంది. కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని బీజేపీ లో విలీనం చేయడానికి ప్లాన్ చేస్తున్నాడుఅంటూ గజ్జల కాంతం ఎద్దేవా చేశారు. తమ పార్టీ ముందు కేసీఆర్ ఒక దంపుడు చేష్టలు చెల్లవని హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ కాంగ్రెస్ వాళ్ళను అనేక ఇబ్బందులు పెట్టాడని ఆరోపించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను, నాయకులను, శ్రేణులను బెదిరించి, ప్రలోభ పెట్టి బి.ఆర్.ఎస్ వైపు తిప్పుకుని ద్రోహానికి పాల్పడ్డాడని కాంత ధ్వజమెత్తారు. అందువల్లనే ఎన్నికల్లో కేసీఆర్ కు ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. బి.ఆర్.ఎస్ అనేది మునిగిపోతున్న నావ అన్నారు. అందువల్లనే పాత కాంగ్రెస్ వాళ్లు అందరూ కూడా అధికార పక్షంలోకి వస్తున్నారని గజ్జల కాంతం చెప్పారు. కవిత అక్రమ సంపాదన పై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సంస్థ చేత పూర్తిస్థాయిలో విచారణ జరిపితే దేశ విద్దేశాలలో ఎక్కడ డబ్బులు దాచింది కూడా బయటపడుతుందని ఆయన అన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారుపై కసరత్తు

● కాంగ్రెస్ సిఈసి భేటీకి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ● తెలంగాణ ఎంపీ అభ్యర్థులపై ముఖ్యమంత్రి ముద్ర

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: లోక్సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆచితూచి వ్యవహరిస్తోంది. మిగతా పార్టీలు ఇప్పటికే అభ్యర్థులను ఖరారు చేయగా, కాంగ్రెస్ పార్టీ నుండి విజయ అవకాశాలు ఉన్నవారికి కేటాయించి, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు విజయం సాధించి రాహుల్ గాంధీకి గిఫ్ట్ గా ఇవ్వాలని టిపిసిసి చీఫ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ క్రమంలో 17 స్థానాలకు గాను నాలుగు సీట్లు ప్రకటించగా, నేడు మిగతా 13 స్థానాలలో మెజారిటీ స్థానాల అభ్యర్థులను ఖరారు అయినట్టుగా సమాచారం. తెలంగాణ లోక్సభ అభ్యర్థులను ఖరారు.

చేస్తున్న నేపథ్యంలో టికెట్ ఎవరికి ఇస్తారు అన్న దానిపైన తీవ్ర ఉత్కంఠ నెలకొంది. లోక్సభ ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల మూడో జాబితాను ప్రకటించడానికి సీఈసీ రెండు రోజులపాటు భేటీ కానుంది. ఇప్పటికే 82 పార్లమెంట్ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం ఇప్పుడు మూడవ జాబితాను ఫైనల్ చేయనుంది. దేశవ్యాప్తంగా పొత్తుల లో భాగంగా భాగస్వామ్య పక్షాలకు పోను, మిగిలిన సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేయవలసి ఉంది. సీఈసీ భేటీలో అగ్ర నేతలు పాల్గొని లిస్టు ఫైనల్ చేస్తున్నారు. కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ భేటీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసి వేణుగోపాల్, అధిర్ రంజన్ చౌదరి, అంబికా సోనీ తదితరులు పాల్గొన్నారు. భాగస్వామ్య పక్షాలకు పోనూ, మిగిలిన సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేయవలసి ఉంది.

ఈ భేటీలోనే తెలంగాణలో గతంలో ప్రకటించిన స్థానాలకు మినహాయించి, మిగిలిన స్థానాలకు కూడా అభ్యర్థులను కమిటీ ఖరారు చేస్తున్నది. ఒకటి రెండు రోజుల్లో మూడవ జాబితాను విడుదల చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. సమావేశంలో అభ్యర్థుల ఖరారు చేయడంతో పాటు ఎన్నికల ముసాయిదా మేనిఫెస్టో పై కూడా ఈ భేటీలో చర్చించి ఆమోదిస్తున్నారు.

# ప్రధాని వ్యాఖ్యలు విడ్డూరం

● ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడారని మండిపాటు ● ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం ● మతపరమైన ఆరోపణలు అర్థరహితం
● టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రధానమంత్రి మోడీ రాహుల్ గాంధీ గారిపై అబద్దాలు మాట్లాడారు అనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్ మండిపడ్డారు. మంగళం లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగిత్యాల లో జరిగిన సభలో మోడీ మత పరమైన అంశాలు మాట్లాడారన్నారు. జగిత్యాలలో మోడీ మాట్లాడిన అంశాలు ఎన్నికల కోడ్ కు విరుద్ధం అని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాం అని ఆయన స్పష్టం చేశారు. మత పరమైన ఆరోపణలు చేయవద్దు అని ప్రధాన మంత్రికి గోపిశెట్టి నిరంజన్ హితవు పలికారు. రాజకీయ స్వార్థం కోసం సున్నితమైన అంశాలను వివాదాస్పదం చేయడం విడ్డూరంగా ఉన్నదని ఆయన మండిపడ్డారు. రాహుల్ హిందు మతంలో శక్తి అనే పదం ఉందని అన్నారు. ఆ వ్యాఖ్యలను మోడీ వక్రీకరించి మాట్లాడుతూ మత పరంగా రెచ్చగొట్టారన్నారు. ఈ విషయాలపై ఫిర్యాదు చేస్తాం అని నిరంజన్ పేర్కొన్నారు.

## అక్రమంగా ఒక్క రూపాయీ లేదు

● రూ.100కోట్ల చెల్లింపులపై ఈడీ ప్రకటనపై ఆప్ మండిపాటు ● భారాస ఎమ్మెల్సీ కవిత తమ నేతలకు చెల్లింపు ఆరోపణలు కుట్రలో భాగమే

ఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానం లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ విడుదల చేసిన పత్రికా ప్రకటనపై ఆమ్ ఆద్మీ పార్టీ ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. లోక్సభ ఎన్నికల ముందు తమ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తోందని దుయ్యబట్టింది. ఈ దర్యాప్తు సంస్థ భాజపా పొలిటికల్ వింగ్లా పనిచేస్తోందని మండిపడింది. 2021-22 ఢిల్లీ మద్యం విధాన రూపకల్పన, అమలు ద్వారా ప్రయోజనాలు పొందడానికి భారాస ఎమ్మెల్సీ కవిత, అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా తదితరులు కుట్ర పన్నారని ఈడీ తమ ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రయోజనాలకు ప్రతిఫలంగా ఆ పార్టీ నేతలకు రూ.100 కోట్లు చెల్లించడంలో కవిత భాగస్వామి అయ్యారని పేర్కొంది. ఈ సందర్భంగా ఆప్ నేతలు మనీశ్ సిసోదియా, సంజయ్సింగ్ అరెస్టు విషయాన్ని ఇందులో ప్రస్తావించింది.

**ఆప్ నేతలకు రూ.100 కోట్ల చెల్లింపులో కవిత పాత్ర**

దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా స్పందించింది. గతంలోనూ ఈడీ ఇలాంటి అవాస్తవ ప్రకటనలు విడుదల చేసింది. ఈ కేసులో 500 లకు పైగా సోదాలు జరిపినా.. వేల మంది సాక్ష్యులను విచారించినా దర్యాప్తు సంస్థకు అక్రమంగా ఉన్నట్లు నిరూపించేలా ఒక్క రూపాయి కూడా లభించలేదు. చిన్న సాక్ష్యాన్ని కూడా రికవరీ చేయలేదు. అందుకే విసుగెత్తిపోయి ఇలాంటి ఆరోపణలు చేస్తోంది. తాజాగా విడుదల చేసిన ప్రకటనలో ఒక్క కొత్త విషయం లేదు. ఇవన్నీ చూస్తుంటే కేసులో తటస్థ దర్యాప్తు విధానాన్ని వదిలేసి.. భాజపాకు పొలిటికల్ వింగ్లా ఈడీ పనిచేస్తున్నట్లు అనిపిస్తోంది. ఎన్నికల ముందు కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారు అని ఆ పార్టీ మండిపడింది.

# ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్

● నలుగురు మావోయిస్టు కీలకనేతలు మరణించినట్టు సమాచారం
● మిగిలిన మావోయిస్టుల కోసం పోలీసులు కూంబింగ్ కొనసాగింపు



హైదరాబాద్: తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దుల్లో మావోయిస్టుల మీద పోలీసులు మరోసారి విరుచుకుపడ్డారు. ఈరోజు తెల్లవారుఘామున బారీ ఎన్కౌంటర్ నిర్వహించారు. ఇందులో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు చనిపోయారని కీలక సమాచారం అందుతోంది. మిగిలిన వారిని కూడా పట్టుకునేందుకు పోలీసులు ఇంకా కూంబింగ్ నిర్వహిస్తున్నారని తెలుస్తోంది.

గడ్చిరోలిలోని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న పోలీసులకు మావోయిస్టులు ఎదురుపడ్డప్పుడు కాల్పులు జరిగాయి. చనిపోయిన వారంతా మావోయిస్టు అగ్రనేతలని.. తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులని అధికారులు ధృవీకరించారు. మంచిర్యాల డివిజన్ కమిటీ సెక్రటరీ వర్గీస్, చెన్నూరు ఏరియా కమిటీ సెక్రటరీ మగ్తూ, కుర్సంగ్ రాజు, కుడిమెట్ట వెంకటేశ్ చనిపోయిన వారిలో ఉన్నారు.

ఇక చనిపోయిన మావోయిస్టుల మీద 36 లక్షల రివార్డులు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. తెలంగాణలోని ప్రాణహిత నదిని దాటి గడ్చిరోలి వైపు వెళ్ళారు మావోయిస్టులు. అప్పుడే కూంబింగ్లో ఉన్న పోలీసులకు వీరు కనిపించారు. దీంతో ఇరువైపులా కాల్పులు జరిగాయి. మహారాష్ట్రలోని రేపన్పల్లికి 5 కిలోమీటర్ల దూరంలోని కొలమార్క కొండల్లో ఈ ఎన్కౌంటర్ జరిగింది.

మావోయిస్టుల దగ్గర నుంచి ఏకే 47, ఒక కార్బైన్, రెండు కంట్రీ మేడ్ పిస్టల్స్, నక్సల్ సాహిత్యం, వస్తువులు, భారీ పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# రిట్ పిటిషన్‌ను వెనక్కి తీసుకున్న ఎమ్మెల్సీ కవిత


ఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ తనకు సమన్లు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టు దాఖలు చేసిన రిట్ పిటిషన్ ను విత్ డ్రా చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే కవిత అరెస్టై ఈడీ కస్టడీలో ఉన్నారు. ఇక రిట్ పిటిషన్ పై విచారణ చేయాల్సిన అవసరం లేకపోవడంతో దానిని వెనక్కి తీసుకున్నట్లు కవిత తరవు న్యాయవాది విక్రమ్ చౌదరి తెలిపారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో రిలీఫ్ పొందేందుకు చట్టప్రకారం తదుపరి స్టెప్ తీసుకుంటామని ఆయన తెలిపారు.

కాగా.. రిట్ పిటిషన్ విత్ డ్రా కు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ తో కూడిన ధర్మాసనం అనుమతించింది. ఇక కవితను అరెస్ట చేయడం అక్రమంగా జరిగిందని దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మొదలైంది. కాగా.. మనీలాండరింగ్ కేసులో తీహార్ జైలులో ఖైదీగా ఉన్న సుకేశ్ చంద్రశేఖర్ కవితను ఉద్దేశించి రాసిన లేఖ సంచలనమైంది. తీహార్ జైలుకు స్వాగతం అక్కా అంటూ సుకేశ్ లేఖ రాశాడు. విదేశాల్లో దాచిన సొమ్మంతా ఈడీ విచారణలో బయటకు వస్తుందని, అరవింద్ కేజ్రీవాల్ కూడా త్వరలోనే అరెస్ట్ అవుతారని ఆ లేఖలో పేర్కొన్నాడు సుకేశ్.



# మార్చి 23న ఎర్త్ అవర్ పాటింపు

### సాయంత్రం 8.30-930 మధ్య మధ్య లైట్లు ఆఫ్ చేయండి



తెలంగాణ బ్యూరో ప్రతి నిధి: హైదరాబాద్:: ఎర్త్ అవర్ లో భాగంగా దేశ వ్యాప్తంగా మార్చి 23న సాయంత్రం 8.30 9.30 దాకా ఒక గంట పాటు లైట్లు ఆఫ్ చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఎర్త్ అవర్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎర్త్ అవర్ అనేది గ్రహం ఎదుర్కొంటున్న ట్రిపుల్ సంక్షోభాన్ని గుర్తించడానికి, వాతావరణ మార్పులు, జీవ–వైవిధ్య నష్టం, పర్యావరణం రక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, స్విచ్ ఆఫ్ పవర్ ద్వారా ఎర్త్ అవర్ పాటించాలని ప్రజలకు పిలువునిచ్చారు. ఈ ఉద్యమం వ్యక్తులు, సంస్థలు, వివిధ సంఘాలు అనవసరమైన లైట్లను ఒక గంట పాటు ఆఫ్ చేయాలని ఈ కార్యక్రమాన్ని నిర్దేశించారు. మార్చి 23, 2024న రాత్ర 8.30- 930 గంటల సమయంలో హైదరాబాద్లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్, దుర్గం చెరువు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం, బుద్ధ విగ్రహం, గోల్కొండ కోట, చార్మినార్, స్టేట్ లైబ్రరీ, రాష్ట్రంలోని ఇతర స్మారక చిహ్నాలన్నింటిలో లైట్లు ఆర్పాలని ఆమె కోరారు.



## మంగళగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధే నా లక్ష్యం!

మంగళగిరి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : మంగళగిరి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు నావద్ద ఉన్నాయి, ఎమ్మెల్యేగా ఎన్నికైన ఏడాదిలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీరు, రోడ్లు, డ్రైనేజి, పార్కులు, హెల్త్ సెంటర్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని యువనేత నారా లోకేష్ చెప్పారు. తాడేపల్లిలోని అమరావతి ఐకాన్ అపార్ట్ మెంట్ లో నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ... జగన్ మూడు రాజధానుల నిర్ణయం వల్ల తాడేపల్లి ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. కృష్ణానది చెంతనే ఉన్నా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత పదేళ్లుగా ఈ ప్రాంతంలో ఎలాంటి మౌలిక సదుపాయాలు, అభివృద్ధి లేదు. భవిష్యత్ లో తాడేపల్లి రూరల్ అభివృద్ధికి కృషిచేస్తాం. గత ఎన్నికల్లో నేను ఓడిపోయినా నియోజకవర్గాన్ని వదిలిపెట్టలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నియోజకవర్గంలో 29 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా. చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం టాటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నాం. వీవర్స్ శాలను ఏర్పాటుచేసి వారికి అండగా నిలుస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నా మంగళగిరిలో ఐటీ పరిశ్రమ తెచ్చి 150 మంది ఉద్యోగాలు కల్పించా. మంగళగిరిని ప్రపంచస్థాయి ఆభరణాల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దుతాం, నియోజకవర్గంలో 30వేల మందికి పైగా స్వర్ణకారులు ఉన్నారు. గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుచేసి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తాం. జెమ్స్ అండ్ జ్యుయలరీ కేంద్రంగా మంగళగిరిని అభివృద్ధి చేస్తాం. చేనేతలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పిస్తామని తెలిపారు. 2017-18లో తాడిపత్రి మున్సిపాలిటీ దేశంలోనే పరిశుభ్రమైన పట్టణంగా అవార్డు పొందింది. అదే విధంగా మంగళగిరిని కూడా తయారు చేయాలన్నది నా లక్ష్యం. తాడేపల్లి, మంగళగిరి కార్పోరేషన్ ఏర్పాటుచేసి ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు, వారి కుట్రలను తిప్పకొడతాం.

# 27 నుంచి జగన్ బస్సు యాత్ర



- ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర ప్రారంభం
- తొలుత ఇడుపుల పాయ వైఎస్సార్ ఘాట్ వద్ద సీఎం జగన్ నివాళులు
- ఉదయం కార్యకర్తలతో ఇంటరాక్షన్, సాయంత్రం బహిరంగ సభలు
- 27న ప్రొద్దుటూరులో వైఎస్ జగన్ తొలి బహిరంగ సభ
- 28న నంద్యాలలో సీఎం జగన్ బస్సు యాత్ర, సాయంత్రం సభ
- 30న ఎమ్మిగనూరులో సీఎం జగన్ బహిరంగ సభ

అమరావతి : బస్సు యాత్ర ప్రారంభానికి ముందు.. ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్ను సీఎం జగన్ సందర్శిస్తారు. వైఎస్సార్కు నివాళులర్పించిన అనంతరం అక్కడి నుంచి బస్సు యాత్రను మొదలుపెడతారు.
మేమంతా సిద్ధం యాత్ర ద్వారా సీఎం జగన్ పులివెందుల, కమలాపురం నియోజకవర్గాల మీదుగా ప్రొద్దుటూరుకు చేరుకుంటారు. ప్రొద్దుటూరులోనే తొలి బహిరంగ సభ ఉండనుంది. కడప పార్లమెంట్ స్థానం పరిధి నుంచి జన సమీకరణ చేస్తారు. ఆ మరుసటి రోజు అంటే 28న నంద్యాల, 29న కర్నూలు, 30న హిందూపురం పార్లమెంటరీ స్థానాల పరిధిలో మేమంతా బస్సు యాత్ర కొనసాగనుందని వైఎస్సార్సీపీ వర్గాలు వెల్లడించాయి. అలాగే సిద్ధం సభలు జరిగిన చోట్ల.. బస్సు యాత్ర, బహిరంగ సభలు ఉండవని స్పష్టం చేసింది. ప్రజలందరితో ఇంటరాక్షన్ కార్యక్రమం ఉంటుందని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఎన్నికల సమయంలో సీఎం జగన్ జనంలోనే ఉంటారన్నారు.
ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకూ బస్సు యాత్ర ఉంటుందని ఆ తర్వాత ప్రచారాన్ని ఎలా చేయాలన్నది ఖరారు చేసుకుంటున్నారు. ఏప్రిల్ పద్దెనిమిదో తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు.
ఆ రోజు వరకూ బస్సు యాత్ర చేపడతారు. ఇరవై ఏడో తేదీ నుంచి పద్దెనిమిదో తేదీ వరకూ అంటే దాదాపుగా ఇరవై రోజుల పాటు బస్సు యాత్ర చేస్తారు. సిద్ధం సభలు నాలుగు చోట్ల జరిగినందున ఆ నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలు తప్పించి.. మిగిలిన ఇరవై చోట్ల జగన్బస్సు యాత్ర నిర్వహించే అవకాశం ఉంది.

## ఈ ఎన్నికల్లో జగన్‌కు తగిన బుద్ధి చెప్తాం

- ఈ ఐదేళ్లలో మాదిగలకు సంక్షేమం లేకుండా చేసారు
- ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ విమర్శ



ఒంగోలు: రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో మాదిగలకు సంక్షేమం లేకుండా చేసిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విమర్శించారు. ఈ ఎన్నికల్లో జగన్కు వ్యతిరేకంగా పోరాటం చేసి తగిన బుద్ధి చెప్తామన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని అంబేద్కర్ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. మాదిగల సంక్షేమం పట్ల సీఎంకు చిత్తశుద్ధి లేదని, ఇటీవల ప్రకటించిన పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల అభ్యర్థుల్లో కూడా మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వలేదని మండిపడ్డారు.
జగన్ ప్రభుత్వంలో దళిత, గిరిజనులకు సంక్షేమ పథకాలు పూర్తిగా రద్దయ్యాయి. గతంలో ఉన్న విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తీసేసి జగన్ పేరు పెట్టడమేంటి? గత ప్రభుత్వం మాదిగ కులానికి ప్రాధాన్యమిచ్చింది. నరేంద్ర మోదీ కూడా మమ్మల్ని గుర్తించారు. అందుకే ఈ ఎన్నికల్లో తెదేపా-జనసేన-భాజపా కూటమికి మద్దతు ఇస్తాం. త్వరలో కూటమి అగ్ర నేతలను కలిసి మాట్లాడతాఅని మందకృష్ణ తెలిపారు.

## మూడు పార్టీల సభ అట్టర్ ప్లాప్



సత్తెనపల్లి సూర్య బ్యూరో ప్రతినిధి : మూడు పార్టీల సభ అట్టర్ ప్లాప్..ప్రధాని హాజరైన సభను కూడా సరిగ్గా నిర్వహించలేకపోయారంటూ మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2014లో ఇదే కూటమి కలిసి పోటీ చేసి అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత రాష్ట్రాన్ని ఎంత ఆగం చేశారో అందరికీ తెలుసు అంటూ మండిపడ్డారు. నాడు విడిపోయి ఒకరినొకరు తిట్టుకున్నారు. ప్రధానిని ఆనాడు చంద్రబాబు ఏమన్నారో ప్రజలకు గుర్తుంది. పొరపాటున ఓటు వేసిన పాపానికి రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారు. ప్రజాగళం ఏం సందేశం ఇచ్చింది?. ముగ్గురు కలిసి పోటీ చేసినా సీఎం జగన్ను ఓడించలేరు. చంద్రబాబు జీవితమంతా అభద్రతాభావంతో బతుకుతున్నారు. ప్రజాగళం సభలో మైక్ మూగబోయింది. మైక్ కూడా సరిచేసుకోని వారు రాష్ట్రాన్ని ఎలా నడువుతారు? అంటూ ప్రశ్నించారు. సీఎం జగన్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని సీఎం జగన్ పరుగులు పెట్టించారు. సీఎం జగన్ సభలకు ప్రజలు తరలివస్తున్నారు. ఆ మూడు పార్టీల సభలను జనం పట్టించుకోవడం లేదు. పవన్తో కాదని తెలిసి మోదీతో పొత్తు పెట్టుకున్నారు. చంద్రబాబు అండ్కో ఎంత బురదజల్లినా ప్రజల గుండెల్లో ఉన్న జగన్ను ఏమీ చేయలేరని మంత్రి అంబటి రాంబాబు తేల్చి చెప్పారు.

## సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరికలు



అమరావతి నుంచి 'సూర్య' ప్రధాన ప్రతినిధి : ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైఎస్సార్సీపీలోకి చేరికలు ఊపందుకున్నాయి. రోజురోజుకీ పార్టీలో చేరేవారి సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో మంగళవారం ఏపీసీసీ జనరల్ సెక్రటరీ మద్దిరెడ్డి జగన్మోహన్రెడ్డి, ఏపీసీసీ సెక్రటరీ రావూరు లక్ష్మీనారాయణ శాస్త్రీ వైఎస్సార్సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీ కండువా కప్పుకున్నారు. కాగా మద్దిరెడ్డి కాంగ్రెస్ పార్టీ బాపట్ల పార్లమెంట్ ఇంఛార్జిగా పనిచేశారు. లక్ష్మీనారాయణ శాస్త్రి గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా షేక్, ఆయన కుమార్తె షేక్ నూరి ఫాతిమా (వైఎస్సార్సీపీ గుంటూరు ఈస్ట్ కోఆర్డినేటర్) పాల్గొన్నారు. అలాగే సీఎం జగన్ సమక్షంలో నెల్లూరుకు చెందిన మలిరెడ్డి కోటారెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ కండువాను కప్పి మలిరెడ్డిని వైఎస్సార్సీపీలోకి ఆహ్వానించారు సీఎం జగన్. నెల్లూరు రూరల్, అర్బన్తో పాటు జిల్లాలోని అనేక నియోజకవర్గాల్లో కోటారెడ్డికి కీలక పట్టున్ననేతగా గుర్తింపు ఉంది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్రెడ్డి పాల్గొన్నారు.

## ఏపీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న
# వాలంటీర్లు ఔట్

- ఈసీ నిబంధనలు బేఖాతరు చేసిన వారిపై పలు జిల్లాల కలెక్టర్లు చర్యలు
- విధుల నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ





అమరావతి : చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా, నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ముఖ్యంగా వాలంటీర్లు ఈసీ నిబంధనలు బేఖాతరు చేస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ విషయంపై ప్రతిపక్ష నేతలు గత కొన్ని నెలల నుంచి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ఉంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వారిని చిత్తూరు జిల్లా కలెక్టర్ విధుల నుంచి తొలగించారు. చిత్తూరు జిల్లా గుడిపల్లి మండలం చీకటపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఎం వెంకటేష్, కుప్పం మండలం టెక్నికల్ అసిస్టెంట్ జి.మురగేష్ లను జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు.
అనకాపల్లి జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వాలంటర్లపై కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. ఆ ఇద్దరు వాలంటీర్లను తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వైసీపీ నేతలు వారితో ప్రచారం చేయిస్తున్నారా, లేక వీరికి ఎన్నికల ప్రచారం పని అప్పగించిన ఉన్నతాధికారుల వివరాలపై ఈసీ ఆరా తీస్తోంది. దేశవ్యాప్తంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. అదే రోజు ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా మీడియాతో మాట్లాడుతూ.. వాలంటీర్లతో ఎన్నికల ప్రచారం చేయించవద్దని, వారికి ఎన్నికల విధులు సైతం అప్పగించేది లేదన్నారు.
ఈసీ నిబంధనలు ఉల్లంఘించిన వాలంటీర్లు!
ఏపీ ప్రభుత్వం నియమించిన గ్రామ, వార్డు వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈసీ ఆదేశాలను ఏపీలో వాలంటీర్లు బేఖాతరు చేస్తున్నారు. పైగా ఇంటింటి ప్రచారానికి వెళ్లి వైఎస్ జగన్కు, వైసీపీకి ఓటు వేయాలని ప్రచారం చేస్తుండటంతో స్థానికులు షాకవుతున్నారు. జగనన్నను గెలిపించుకోవాలని తాము ప్రచారం చేస్తున్నామంటూ ప్రచారానికి వెళ్లిన వాలంటీర్లు బహిరంగంగానే చెబుతున్న వీడియోలు వైరల్గా మారాయి. ప్రభుత్వం అందించిన పథకాలు, చేస్తున్న సంక్షేమం గురించి వాలంటీర్లు ప్రచారం చేయవచ్చు కానీ, పలానా పార్టీకి, పలానా నేతలకు ఓటు వేయాలని ప్రచారం చేసే హక్కు మీకు లేదంటూ వాలంటీర్లను స్థానికులు నిలదీశారు. ఏ కుటుంబానికి ఎంత లబ్ది జరిగిందో చెప్పడంతో పాటు, ఫోన్ ద్వారా లబ్దిదారుల ఫొటోలు తీసి, సేవ్ చేస్తున్నారు. కలెక్టర్ దృష్టికి రావడంతో ఆ ఇద్దరు వాలంటీర్లను సస్పెండ్ చేశారు.

## కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థిగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్



గుంటూరు, 'సూర్య' ప్రధాన ప్రతినిధి : టీడీపీ , బీజేపీతో పొత్తులో భాగంగా జనసేనకు రెండు పార్లమెంట్, 21 అసెంబ్లీ నియోజక వర్గాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాకినాడ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అభ్యర్థిని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గ నేతలతో పవన్ సమావేశమయ్యారు. కాకినాడ ఎంపీ అభ్యర్థిగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పోటీ చేస్తారని ప్రకటించారు. ఉదయ్ తన కోసం ఎంతో త్యాగం చేశారని, భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. నన్ను ఎంపీగా పోటీ చేయమని ప్రధాని మోదీ, అమిత్ షా చెబితే ఆలోచిస్తా. అప్పుడు పిఠాపురం నుంచి ఉదయ్, కాకినాడ ఎంపీగా నేను పోటీ చేస్తాం అని పవన్ తెలిపారు.

### పార్లమెంట్ ఎన్నికల్లో
## అత్యధిక సీట్లు గెలవడమే లక్ష్యం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం ఈరోజు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ జీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ మోర్చా నాయకులు అనుసరించాల్సిన వ్యూహాలపై పలు సూచనలు చేయడం జరిగింది. 17 పార్లమెంటు నియోజకవర్గాలకు ఎస్సీ మోర్చా తరఫున 17 మంది ప్రభారీలను (ఇంచార్జ్) నియమించి, ప్రతి పార్లమెంటు కేంద్రంలో ఐదువేల మంది ఎస్సీ ప్రతినిధులతో సమ్మేళనాలు నిర్వహించి మోదీని మూడవసారి ప్రధానమంత్రిని చేయడానికి కృషి చేయాలన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు యువకులు మహిళలు వివిధ రంగాలకు చెందిన గొప్ప వ్యక్తులను, తెలంగాణలో కచ్చితంగా 12 కు పైగా పార్లమెంటు సీట్లు, దేశంలో 400కు పైగా సీట్లు బిజెపి గెలుస్తుందని కనుక కార్యకర్తలంతా ఆత్మవిశ్వాసంతో పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేయాలని అంతిమ విజయం బిజెపిదే అవుతుందన్నారు. ఈ యొక్క సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్సీ మోర్చా ఇన్చార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు చింతా సాంబమూర్తి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కుమ్మరి శంకర్, బచ్చిగళ్ల రమేష్, సతీష్, పాల్గొన్నారు.

### 'రజాకార్' మూవీ కోసం
## సీఎం రేవంత్‌కి బీజేపీ నేత బండి సంజయ్ లేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి;'రజాకార్' మూవీ విషయమై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ నేత బండి సంజయ్ తాజాగా ఓ లేఖ రాశారు. ఈ సినిమాకు వినోదపు పన్ను నుండి మినహాయింపు ఇవ్వడంతో పాటు స్కూల్, కాలేజీ విద్యార్థులకు మూవీని చూపించాలని బండి సంజయ్ తన లేఖ ద్వారా సీఎంను కోరారు. రజాకార్ల రాక్షస పాలనలో తెలంగాణ ప్రజలు పడ్డ బాధలను కళ్లకు కట్టినట్లు చూపిన చిత్రం 'రజాకార్' అని అన్నారు. అలాగే నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించి స్వేచ్ఛా వాయువును అందించేందుకు జరిగిన పోరాటాలు, రజాకార్ల రాక్షసత్వంపై పోరాడి ప్రాణాలు విడిచిన యోధుల చరిత్ర, తెలంగాణ ప్రజలకు విమోచన కల్పించేందుకు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని ఈ మూవీలో అద్భుతంగా చూపించారని బండి సంజయ్ కితాబునిచ్చారు. ఇలాంటి అద్భుతమైన చిత్రాన్ని తెలంగాణ ప్రజలకు అందించిన సినిమా దర్శక, నిర్మాతలకు, చిత్ర బృందానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఇలాంటి మంచి మూవీని తీసిన వారికి ప్రభుత్వపరంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బండి సంజయ్ గుర్తు చేశారు. తద్వారా ప్రజల్లోకి మంచి సందేశం పంపినట్లవుతుందని చెప్పుకొచ్చారు. ప్రధానంగా ఎన్నో ఆటుపోట్లను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని నిర్మించిన రజాకార్ సినిమాకు వినోదపు పన్ను నుండి మినహాయింపు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. థియేటర్లలో ప్రత్యేక షోలు వేసి, పాఠశాల, కళాశాల విద్యార్థులకు చూపించాలని కోరడం జరిగింది. దాంతో నాటి మహనీయులను స్మరించుకోవడంతో పాటు వారి పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచే అవకాశం ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఇంతటి చారిత్రాత్మక నేపథ్యం ఉన్న 'రజాకార్' సినిమాను థియేటర్లలో ప్రదర్శించే అవకాశం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టేందుకు యత్నిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే కల్పించుకుని ఇలాంటి సందేశాత్మక చిత్రాలను వీలైనంత ఎక్కువ థియేటర్లలో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ తన లేఖలో పేర్కొన్నారు.

# అకాల వర్షాలతో అతలాకుతలం

- నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతను అతలాకుతలం చేసింది. పంటలు చేతికి రానున్న సమయంలో కురిసిన వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చిందని మంత్రి హరీష్ రావు అన్నారు.వరి, మొక్కజొన్న, జొన్న పంటలతోపాటు బొప్పాయి, మామిడి సహా ఇతర ఉద్యాన పంటలు దెబ్బతినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన చేస్తూ గతంలో అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోతే, అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ స్వయంగా వెళ్లి రైతులను పరామర్శించి భరోసా కల్పించారన్నారు. అక్కడికక్కడే ఎకరాకు రూ. 10 వేల నష్టపరిహారం ప్రకటించి అమలు చేశారని తెలిపారు.రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదు. రాజకీయాలు తప్ప, రైతు ప్రయోజనాలు పట్టని కాంగ్రెస్.. ఇప్పటికైనా మేల్కొని అన్నదాతకు అండగా నిలవాలి.జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేయడంతో పాటు, ఎకరాకు రూ. 10 వేల నష్ట పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాంఅని హరీష్ రావు స్పష్టం చేశారు.

# కెసిఆర్‌పై వ్యతిరేకమే కాంగ్రెస్‌ను గెలిపించింది



- కాంగ్రెస్ ప్రభుత్వం నీటి బుడగ
- కోపంలో నీకు అధికార భిక్షపెడితే కళ్లు నెత్తికి ఎక్కాయి
- తురుంఖాన్ కేసీఆరే లక్ష రుణమాఫీ చేయలేకపోయాడు
- రేవంత్ రెండులక్షల రుణమాఫీ ఎలా చేయగలడు ?
- ఎప్పటిలోగా చేస్తారో చెప్పమని ఈటల రాజేందర్ డిమాండ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:రైతుబంధు ఇచ్చేటప్పుడు నేను కూడా అక్కడ మంత్రిగా ఉన్న. ఏ రైతు వ్యవసాయం చేస్తారో ఆయనకే రైతుబంధు ఇవ్వాలి అని చెప్పాను. అట్లలేదు అందరికీ ఇవ్వాల్సిందే అన్నారు కేసీఆర్. బిఆర్ఎస్ నాయకుడు వినోద్ కుమార్ తండ్రి చెప్పిన మాట మా గుట్టకు కూడా పైసలు వచ్చాయి మీ కేసీఆర్ కి డబ్బులు ఎక్కువ అయ్యాయా అని అడిగారు. గ్రామాల్లో తిండికిలేక ఉన్నవారికి ఆరోగ్యం పాడయితే ఐదువేల రూపాయలు కూడా దొరకవు కానీ, వ్యవసాయం చేయనివారికి, గుట్టలకు, 150 ఎకరాల ఆసామికి సంవత్సరానికి 15 లక్షలు ఇవ్వడం ఎంత బాధాకరం. బెంజ్ కార్లలో వచ్చి చెక్కులు తీసుకుపోతుంటే పేదవారి కళ్లల్లో ఎంత బాధ ఉంటుంది. అవి ప్రజల పైసలు. నేను ఆర్థిక మంత్రిగా ఒక మాట చెప్పిన ఇది రాజుల సొమ్ము కాదు రాళ్లపాలు కావడానికి, ప్రజలు చెమటోడ్చి కట్టినపన్నులు. పేదోళ్ల కన్నీళ్లకు పరిష్కారం చూపాలి అని రాసిన కానీ కేసీఆర్ ఇచ్చింది ఉన్నోళ్లకి. మోడీ గారు మాత్రం వ్యవసాయం చేసున్న రైతుకు నేరుగా డబ్బులు ఇస్తున్నారు. లిమిట్ పెట్టి లేనివాళ్లకు మాత్రమే ఇచ్చారు. వడ్లుకొనేది కేంద్రం, ఎరువులమీద సబ్సిడీ ఇచ్చేది కేంద్రం, పంటనష్టపోతే పరిహారం ఇచ్చేది కేంద్రం. కానీ అన్ని నేనే ఇచ్చా అని కేసీఆర్ చెప్పుకున్నారు. పంటనష్టపరిహారం ఇంతకు ముందు మండలం యూనిట్ గా ఉండేది, మోదీ గారు వచ్చాక ఎకరం యూనిట్ గా పరిహారం ఇస్తున్నారు. మోదీగారు వచ్చాక ఎరువుల బాధ పోయింది, విత్తనాల బాధ పోయింది. కానీ ఆ ఘనత కేసీఆర్ ది అని చెప్పుకున్నారు.
ఈ భూమి పుట్టినప్పటి నుండి రైతుకు ఫలానా పంట వేయాలని ప్రభుత్వాలు శాసించలేదు. కాని అలా శాషించిన వ్యక్తి కేసీఆర్. సన్నవడ్లు పెడితే క్వింటాల్ కి మూడు వందలు ఎక్కువ ఇస్తా అని చెప్పే.. నమ్మి వేసిన రైతులు మోసపోయారు. కేసీఆర్ తుగ్లక్ లాగా వ్యవహరించారు తప్ప నిజంగా రైతుబాగు కోసం పనిచేయలేదు. చివరి అసెంబ్లీలో కేసీఆర్ కేటీఆర్ హరీష్ మాట్లాడుతూ తెలంగాణ అన్నిట్లో నంబర్ వన్ అని చెప్పుకున్నారు. దానితో పాటుగా అప్పుల్లో కూడా నంబర్ వన్ అని చెప్పండి అని నేను చెప్పిన. తెలంగాణ లో ఉన్న ప్రతి ఒక్కరిమీద 1 లక్షా 20 వేల అప్పు ఉంది. పుట్టే బిడ్డ మీద కూడా లక్ష అప్పు ఉంది. కళ్లముందు నిజాన్ని కూడా అదరగొట్టి బ్రతికినవాడు కేసీఆర్. అప్పట్లో పుట్టెడు వడ్లు పండితే గొప్ప బర్కత్ ఉండేది, ఇప్పుడు నాలుగు పుట్లు పండినా బర్కత్ లేదు. అది గమనించే మోదీ పాతవిధానాలు తీసుకురావాలి అని ప్రయత్నం చేస్తున్నారు.
వ్యవసాయంలో విచ్చలవిడిగా వాడుతున్న పురుగుమందులను అరికట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆ విధానాలే మనలను రోగాలనుండి కాపాడబోతున్నాయి. రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అని చెప్పారు కానీ 66 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తా అన్నారు.. ఎలా చేయగలరు? మద్యం అమ్మితే తప్ప జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు.





# అంతా ఆపద్ధర్మ సీఎంలే

- ఎన్నికల కోడ్ రావటంతో దేశంలో ముఖ్యమంత్రుల పరిస్థితి
- ఎన్నికల కమిషన్ అనుమతి లేనిదే ఏ సంక్షేమ ప్రకటనా ఉండదు

**దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా... ఆ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలని, ప్రజలు తమకు ఇష్టమైన నేతను, పార్టీని ఎంచుకునే అవకాశాన్ని ఇవ్వాలన్న సదుద్దేశంతో ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేసిన రాజ్యాంగ రచయితలు... ఎన్నికల సమయంలో దానికి సర్వాధికారాలు కట్టబెట్టారు. ఎన్నికలు జరుగుతున్నప్పుడు ప్రజా ప్రభుత్వాలు ఎలా వ్యవహరించాలి. అధికారుల పాత్ర ఏమిటి? ఈసీ పరిధి ఎంత? ఈ తరహా అంశాలన్నింటినీ క్లిస్టర్ క్లియర్‌గానే ప్రస్థావించింది. ఎన్నికల సమయంలో అప్పటిదాకా కొనసాగిన ప్రభుత్వంపై పూర్తి స్థాయిలో ఆంక్షలు ఉన్నాయి. సాధారణ సమీక్షలు కూడా చేపట్టరాదని, కొత్త నిర్ణయాలు తీసుకోరాదని, అధికారం యంత్రాంగం మొత్తం ఈసీ ఆదేశాలనే పాటించాలని, రాజ్యాంగం చెబుతోంది. మొత్తంగా ఓటరును ప్రభావితం చేసే ప్రజా ప్రభుత్వాలను దాదాపుగా రద్దు సుప్త చేతనావస్థలో పెట్టేసినట్టేనని చెప్పాలి. ఏదేని అత్యవసర పరిస్థితి వస్తే తప్పించి సీఎం సమీక్షలు నిర్వహించడానికి వీల్లేదని కూడా చాలా స్పష్టంగానే చెప్పింది. మొత్తంగా కోడ్ అమల్లోకి వచ్చిందంటే... ప్రజా ప్రభుత్వం అధికారాలకు భారీ కోతలు పడిపోయినట్టేనన్న మాట. అయితే ఇలాంటి పరిస్థితికి రాజ్యాంగ నిర్మాతలు ఓ నిర్దిష్టమైన పేరును మాత్రం సూచించలేదు. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ప్రతి సారి ఈ తరహా పరిస్థితి కనిపిస్తున్న నేపథ్యంలో నిపుణులు దీనికి ఆపద్ధర్మం అనే పదం సరిపోతుందని భావించారు. అదే పదాన్ని వాడుతూ వచ్చారు. సీఎంగా ఉన్నా... అధికారాలన్నీ కత్తెర పడిపోయిన సీఎంను ఆపద్ధర్మ సీఎంగానే పిలుస్తున్నారు. ఇప్పటిదాకా దీనిపై ఏ ఒక్కరు కూడా అభ్యంతరం చెప్పిన దాఖలా కూడా లేదనే చెప్పాలి. అసలు ఆపద్ధర్మం అనే పదం రాజ్యాంగంలో ఎక్కడుందో చూపించాలంటూ తమదైన వాదనలు వినిపిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఆసక్తికర చర్చకు తెర లేవగా... ఆసలు ఆపద్ధర్మంపై మనమూ ఓ లుక్కేద్దాం పదండి.**

రాజ్యాంగం ప్రకారం ప్రజలు ఎన్నుకున్న లోక్‌సభ లేదా శాసనసభ కాల పరిమితి ముగియక ముందే రద్దు అయితే తిరిగి ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం కొలువు తీరేంత వరకు అప్పటిదాకా ఉన్న ప్రధానమంత్రి లేదా ముఖ్యమంత్రి ఆపద్ధర్మంగా కొనసాగుతారు. పాలనాపరంగా ప్రజలకు ఏ ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సభ లు రద్దయ్యే సమయానికి ప్రధాని లేదా సీఎంగా కొనసాగిన వ్యక్తిని అదే పదవిలో కొనసాగాలని రాష్ట్రపతి లేదా గవర్నర్ కోరుతారు. ఇలా వారి కోరిక మేరకు సీఎం పదవిలో కొనసాగిన వ్యక్తి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అవుతారు. అప్పటివరకు పని చేసిన మంత్రు లు కూడా అవే బాధ్యతలను నిర్వర్తిస్తారు.

### విధాన నిర్ణయాలకు తావు లేదు

అసాధారణ, అత్యవసర పరిస్థితుల్లో తప్ప సాధారణంగా కీలక విధానపరమైన నిర్ణయాలేవీ కూడా ఈ ఆపద్ధర్మ ప్రభుత్వం తీసుకోవడానికి వీల్లేదు. ఎన్ని కలు జరగాల్సి ఉన్న నేపథ్యంలో ఓటర్లను ప్రభావితం చేసే నిర్ణయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోరాదు. రోజువారీ వ్యవహారాలు, కార్యకలాపాలకు సంబంధించిన నిర్ణయాలు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది.

బడ్జెట్ తయారీ, ఆర్డినెన్స్‌ల జారీ, పన్నుల పెంపు, తగ్గింపు, భారీ ప్రాజెక్టుల ప్రకటన, నామినేటెడ్ పదవుల భర్తీ, కీలక పోస్టుల్లోని ఉన్నతాధికారుల బదిలీలు వంటి విషయాల్లో నిర్ణయాలు తీసు కోవడానికి వీల్లేదు. వీటికి సంబంధించిన నిర్ణయాల ను ఎన్నికల తర్వాత కొత్తగా ఏర్పాటయ్యే ప్రభుత్వ మే తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఆపద్ధర్మ ప్రభుత్వం ఏదైనా కీలక విధానపరమైన నిర్ణయం తీసుకుంటే.. ఆ నిర్ణయం సబబా? కాదా? అన్న విషయంపై న్యాయ సమీక్ష చేసేందుకు అవకాశం ఉంది. ఆపద్ధర్మ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలపై న్యాయస్థానాలు జోక్యం చేసుకున్న సందర్భాలు ఉన్నాయి.



### నీలం సంజీవరెడ్డి తొలి అధికారిక ప్రకటన

1979లో లోక్‌సభ రద్దయినప్పుడు అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి ఆపద్ధర్మ ప్రభుత్వం విషయంలో తొలిసారి అధికారిక ప్రకటన చేశారు. ఆపద్ధర్మ ప్రభుత్వం కొత్త విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి వీల్లేదని ఆ ప్రకటనలో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే అప్పటి ప్రధాని చరణ్‌సింగ్ దీన్ని వ్యతిరేకించారు. ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకోవచ్చని, ఈ విషయంలో రాజ్యాంగంలో ఎలాంటి నిబంధన లేదని స్పష్టం చేశారు. అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనారిటీ హోదా, ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఆర్థిక సాయం వంటి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

1991లో నాటి ప్రధాని చంద్రశేఖర్ కూడా ఇలాంటి నిర్ణయాలే తీసుకున్నారు. న్యాయవ్యవస్థలో పలు బదిలీలను చేపట్టారు. కొందరు అధికారులను కూడా బదిలీ చేశారు. వీటిపై ఎన్నికల సంఘం అభ్యంతరం చెప్పినా పట్టించుకోలేదు. అయితే పార్లమెంట్ రద్దు చివరి రోజు ఎంపీలకు పెన్షన్ జారీ విషయంలో తీసుకొచ్చిన బిల్లు వివాదాస్పదమైంది. నాటి రాష్ట్రపతి వెంకటరామన్ ఆ బిల్లులకు ఆమోదం తెలపలేదు. 1997లో ఐకే గుజ్రాల్ నేతృత్వంలోని ఆపద్ధర్మ ప్రభుత్వం కూడా వివాదాస్పద నిర్ణయాలే తీసుకుంది.

ఏకంగా గవర్నర్ల నియామకాలు చేపట్టింది. పంజాబ్ రాష్ట్రంలో రూ.కోట్ల రుణాలను మాఫీ చేసింది. తర్వాత వాజ్‌పేయి నేతృత్వంలోని ఆపద్ధర్మ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలే తీసుకుంది. రాష్ట్రపతి అభిప్రాయాలతో విభేదించేందుకు సైతం వాజ్‌పేయి ప్రభుత్వం వెనుకాడలేదు. ఆశ్రీత పక్షపాతానికి, ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు విధానపరమైన నిర్ణయాలను ఉపయోగించరాదన్న ఉద్దేశంతోనే ఆపద్ధర్మ ప్రభుత్వానికి కీలక నిర్ణయాల విషయంలో ఆంక్షలు విధించారు.

నిన్నటిదాకా ముఖ్యమంత్రిగా పని చేశా.. ఇక కోడ్ వచ్చింది కాబట్టి ఇవాల్టి నుంచి పీసీసీ అధ్యక్షునిగా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పని చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో చెప్పారు. నిజానికి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావు. అయినా రేవంత్ రెడ్డి అలా అనడానికి కారణం.. ఎన్నికల కోడ్ అంత పవర్‌ఫుల్ కావడమే. ముఖ్యమంత్రి అయినప్పటికీ .. ఎన్నికల కోడ్ అమల్లో ఉంటే ఆపద్ధర్మ సీఎంలాగే వ్యవహరించాల్సి ఉంటుంది. ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి నిర్ణయం తీసుకోకూడదు. అంటే..దాదాపు పాలన అంతా.. అంతర్గతంగా జరిగిపోవాలి కానీ.. పబ్లిసిటీ రాకూడదు. అందుకే రేవంత్ రెడ్డి ఇక పీసీసీ చీఫ్గా పని చేస్తానంటున్నారు. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి అక్కడ కూడా సేమ్ రూల్స్. అయితే అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి కాబట్టి మరింత జాగ్రత్తగా ఉండాలి. తేడా వస్తే అధికారులే ముందుగా బలైపోతారు.

### కోడ్ ఆఫ్ కండక్ట్ అంటే ?

లోక్‌సభ ఎన్నికలతో పాటు అసోం, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ కూడా విడుదల కానుంది. ఎన్నికలు ఏఏ రాష్ట్రాలలో ఎన్ని దశల్లో, ఏయే తేదీల్లో నిర్వహిస్తారనే వివరాలను ఇవాళ ఈసీ ప్రకటించనుంది. అయితే ఎన్నికల షెడ్యూల్‌ని ఈసీ ప్రకటించగానే దేశవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అమలులో ఉంటుంది. అంటే కొత్త అసెంబ్లీలు, పార్లమెంట్ ఏర్పాటు అయిందని రాష్ట్రపతి, గవర్నర్లకు ఈసీ నివేదికలు సమర్పించిన తర్వాత ఈసీ కోడ్ ను ఎత్తివేస్తుంది. అప్పటి వరకూ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక పాటించాల్సి ఉంటుంది.

### సీఎం సహా అధికారంలో ఉన్న ఎవరికీ ప్రోటోకాల్ ఉండదు !

మంత్రులు, ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ లేదు. ప్రధాని మినహా ఎవరికీ సెక్యూరిటీ, ప్రోటోకాల్ ఉండేందుకు వీల్లేదు. వ్యక్తులు, సంస్థలకు భూ కేటాయింపులపై ఈసీ అనుమతి కావాల్సిందే. సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇచ్చేందుకు వీల్లేదు. అంటే ఒక్క ప్రధానమంత్రికి మాత్రమే ప్రోటోకాల్ ఉంటుంది. ముఖ్యమంత్రులుగా ఉన్న రేవంత్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిలకు కూడా ప్రోటోకాల్ ఉండదు. వారు సాంకేతికంగా ఆ పదవిలో ఉంటారు.. కానీ ఆ పదవితో పెత్తనం చేయడానికి మాత్రం అవకాశం ఉండదు. ప్రజల డబ్బులు ఖర్చు పెట్టి ప్రచారం చేసుకోకూడదు. ఎంపీ గానీ, మంత్రి గానీ అధికారిక పర్యటనను, పార్టీ పర్యటనను వేర్వేరుగా ఉండేలానే చూసుకోవాలి. రెండింటినీ కలపకూడదు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నప్పుడు వాటిని ఉల్లంఘించిన రాజకీయ పార్టీలు, నేతలపై దర్యాప్తు చేయడానికి, వారికి శిక్ష విధించేందుకు ఎన్నికల కమిషన్‌కు పూర్తి అధికారం ఉంది.



### పోలింగ్ ముగిసిన తర్వాత కౌంటింగ్‌కు సమయం ఉంటే ఈసీ అనుమతితో సమీక్షలు

2019 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏపీలో ఎన్నికలు మొదటి విడతలోనే పూర్తయ్యాయి. కానీ కౌంటింగ్‌కు రెండు నెలలకుపైగా సమయం ఉంది. ఏడు విడతలు పూర్తయిన తర్వాత కౌంటింగ్ షెడ్యూల్ ఖరారు చేశారు. అందుకే.. పోలింగ్ పూర్తయ్యాక.. ఆపద్ధర్మ సీఎం చంద్రబాబు కొన్ని సమీక్షలు నిర్వహించారు. అయితే అది కూడా వివాదాస్పదమయింది. కొంత మంది అధికారులు ఆయనకు సహకరించలేదు కూడా. ఎందుకంటే.. చంద్రబాబు హయాంలో ఉన్న ఉన్న కీలక శాఖల ఉన్నతాధకారుల్ని ఈసీ మార్చేసింది. అందుకే షెడ్యూల్ వచ్చే సరికి సీఎం పేరుకే ..మళ్లీ ఎన్నికల్లో గెలిస్తేనే ఆ పదవి తిరిగి వస్తుంది.

**బి.వి. రమణ,94407 40015**

### 1975లో దేశంలో తొలిసారి..



మన దేశం విషయానికొస్తే డాక్టర్ జయప్రకాశ్ నారాయణ 1974లో ఎన్నికల సంస్కరణలపై జస్టిస్ వీఎం తర్కుండే నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 1975లో ఇచ్చిన తన నివేదికలో తొలిసారి ఆపద్ధర్మ ప్రభుత్వం గుర్తించి ప్రస్తావించింది. ఎన్నిక ల సమయంలో ఉండే ప్రభుత్వం కేవలం ఆపద్ధర్మ ప్రభుత్వంగానే బాధ్యతలు నిర్వర్తించేలా చూడాల్సిన అవసరం ఉందని ఆ కమిటీ సిఫారసు చేసింది. తర్వాత 1989లో అప్పటి న్యాయశాఖ మంత్రి దినేశ్ గోస్వామి నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ.. ఆపద్ధర్మ ప్రభుత్వం విషయంలో 1975లో జస్టిస్ తుర్కుండే కమిటీ చేసిన సిఫారసును వ్యతిరేకించింది.



### ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలే లక్ష్యంగా కోడ్ !

దేశంలో అయినా, రాష్ట్రాల్లో అయినా ఎన్నికల సమయంలో పోలింగ్, కౌంటింగ్‌ను పారదర్శకంగా, సక్రమంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం కొన్ని నిబంధనలను రూపొందించింది. వీటినే ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్ లేదా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంటారు. రాజకీయ పార్టీలు అధికార, ఆర్థిక దుర్వినియోగాన్ని అరికట్టడమే ఎన్నికల కోడ్ లక్ష్యం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో పనులను పర్యవేక్షించే అధికారం ఎలక్షన్ కమిషన్‌కి ఉంటుంది. ఇతర నిబంధనలు ఎలా ఉన్నా అధికారంలో ఉన్న వారు ఓటర్లను ప్రభావితం చేయకుండా.. దుర్వినియోగం చేయకుండా కోడ్ ను పటిష్ఠంగా అమలు చేస్తారు. అందుకే ఈసీకి సంపూర్ణ హక్కులు దఖలు పడతాయి.




### సీఎం హోదాలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేరు !

ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి కానీ జగన్మోహన్ రెడ్డి కానీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేరు. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాక అభ్యర్థులు ఆర్థిక గ్రాంట్లు ప్రకటించడం కోడ్ ఉల్లంఘన అవుతుంది. ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులను ప్రారంభించకూడదు. కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయకూడదు. రోడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యాల వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామంటూ అధికారులు వాగ్దానాలు చేయకూడదు. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ సంస్థలలో తాత్కాలిక నియామకాలు చేపట్టకూడదు. ఎన్నికల్లో పోటీ చేసే మంత్రులు లేదా అభ్యర్థులు తమ పరిధిలోని నిధులను మంజూరు చేయకూడదు. ఎన్నికల ప్రచారం కోసం ప్రభుత్వ వనరులను ఉపయోగించకూడదు. రవాణా, యంత్రాలు, భద్రతా సిబ్బందితో సహా దేనిని ఉపయోగించకూడదు. ప్రభుత్వ గెస్ట్ హౌస్లు, భవనాలు, ఇతర ప్రభుత్వ వసతులను ఏ రాజకీయ పార్టీ లేదా అభ్యర్థులు ఎన్నికల్లో తమ ప్రయోజనం కోసం ఉపయోగించుకోవడానికి వీలుండదు.





# రింకు సింగ్ ధోనీకి లెఫ్టాండ్ వర్షన్

టీమిండియా నయా ఫినిషర్, కోల్కతా నైట్రైడర్స్ సెన్సేషన్ రింకూ సింగ్పై వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. అతను మహేంద్ర సింగ్ ధోనీకి లెఫ్టాండ్ వర్షన్ అని కొనియాడాడు. ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో తన యూట్యూబ్ చానెల్ వేదికగా కేకేఆర్ టీమ్ గురించి మాట్లాడిన రవిచంద్రన్ అశ్విన్.. రింకూ సింగ్ను ఆకాశానికెత్తాడు. గతేడాది కంటే ఈ సారి రెట్టించిన ఆత్మవిశ్వాసంతో రింకూ సింగ్ ఐపీఎల్ బరిలోకి దిగుతున్నాడని చెప్పాడు. 'ముందుగా గత ఐపీఎల్ నుంచి అప్కమింగ్ సీజన్ వరకు రింకూ సింగ్ ఎదిగిన తీరు అద్భుతం. గతేడాది అతను అసాధారణమైన ప్రదర్శన కనబర్చాడు. ఈ ఏడాది టీమిండియా తరఫున బరిలోకి దిగి మరింత ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకున్నాడు. ప్రస్తుతం అతని ఆలోచన విధానం చాలా భిన్నంగా ఉంటుంది. 'మీరు ఎలాగైనా బంతులు వేయండి.. నేను ఆఖరి బంతి వరకు నిలబడి పరుగులు చేస్తాను'అనే ఆలోచన ధోరణితో రింకూ సింగ్ ఉన్నాడు.

చంద్రముఖి సినిమా క్లైమాక్స్లో గంగ ఎలా చంద్రముఖిలా మారుతుందో.. రింకూ సింగ్ కూడా ధోనీకి లెఫ్టాండ్ వర్షన్గా మారిపోతాడు.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. గతేడాది కేకేఆర్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా రింకూ సింగ్ నిలిచాడు. 14 ఇన్నింగ్స్లో 59.25 సగటు.. 149.52 స్ట్రైక్రేట్తో 474 పరుగులు చేశాడు. గుజరాత్ టైటాన్స్తో జరిగిన ఓ మ్యాచ్లో చివరి 5 బంతుల్లో 5 సిక్సు బాది సంచలన విజయాన్ని అందించాడు. ఈ ప్రదర్శనతో అతను యావత్ క్రికెట్ ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు.

# ఆటతోనే కాదు.. అందంతోనూ క్లీన్ బౌల్డే




శ్రేయాంక పాటిల్.. గత కొన్ని రోజులుగా ఈ పేరు మార్మోగుతోంది. మీరు సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటే లేదా క్రికెట్ అభిమాని అయితే.. శ్రేయాంక పాటిల్ సుపరిచితమే. 21 ఏళ్ల శ్రేయాంక బౌలింగ్ ఆల్రౌండర్. ఆఫ్స్పిన్తో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టడమే కాకుండా బ్యాటుతోనూ సత్తాచాటే సామర్థ్యం ఆమె సొంతం. పిచ్ కాస్త స్పిన్కు అనుకూలిస్తే తనలో బీస్ట్ మోడ్ యాక్టివ్ అవుతుంది. ఇటీవల రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉమెన్స్ టీమ్ ఛాంపియన్గా నిలవడంలో శ్రేయాంకది కీలక పాత్ర. ఢిల్లీ క్యాపిటల్స్తో జరిగిన ఫైనల్లో నాలుగు వికెట్లతో సత్తాచాటింది. అంతేగాక టోర్నీలో 13 వికెట్లు సాధించిన ఆమె అత్యధిక వికెట్ల వీరవనితగా రికార్డు సాధించింది. పర్పుల్ క్యాప్తో పాటు 'ఎమెర్జింగ్ ప్లేయర్' అవార్డు సొంతం చేసుకుంది. ఇక కరేబియన్ లీగ్లో ఆడిన ఏకైక భారత ప్లేయర్గా శ్రేయాంక అరుదైన ఘనత సాధించింది. వెస్టిండీస్ పిచ్లపై తన సత్తా ఏంటో చాటిచెప్పింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్లోనూ మెరిసింది. ఆర్సీబీ 16 ఏళ్ల ట్రోఫీ కలను నెరవేర్చడంలో ముఖ్య పాత్ర పోషించింది.



అంతేగాక మరికొన్ని నెలల్లో జరగనున్న మహిళా టీ20 ప్రపంచకప్కు భారత అమ్ములపొదిలో కొత్త అస్త్రంగా మారింది అయితే ఇదంతా ఆట పరంగా. ఆమె వ్యక్తిగత విషయానికొస్తే..2002లో కర్ణాటకలోని బెంగళూరు జన్మించింది. క్రికెట్లో అడుగుపెట్టిన తర్వాత ఆమె వెలుగులోకి రాలేకపోయింది. కానీ డబ్ల్యూపీఎల్ స్టార్ అయిన తర్వాత ఆమె లైఫ్ ఛేంజ్ అయిపోయింది. తొలి సీజన్లో ఆర్సీబీ ఉమెన్స్ టీమ్తో విరాట్ కోహ్లి మాట్లాడినప్పుడు శ్రేయాంక పాటిల్ శ్రద్ధగా వినడం నెటిజన్లను ఆకట్టుకుంది. ఆ తర్వాత నెట్టింట్లో క్రమంగా ఫేమస్ అయిపోయింది. ఈ సీజన్లో గుజరాత్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో ఓ అభిమాని ప్లకార్డ్తో శ్రేయాంకకు ప్రపోజ్ చేశాడు. దీంతో ఈ కన్నడ అమ్మాయి గురించి తెలుసుకోవాలని యువత శోధన మొదలుపెట్టింది. ఆటతో పాటు అందంతోనూ క్లీన్ బౌల్డ్ చేసే శ్రేయాంకకు ఫ్యాన్స్ భారీగా పెరిగిపోయారు. నేషనల్ క్రష్ అంటూ ముద్దుగా పిలుచుకుంటున్నారు. గత కొన్ని రోజుల నుంచి ఇన్స్టాగ్రామ్లో తన క్రేజ్ ఊహకు అందని విధంగా మారిపోయింది.

# మెరుగైన స్థితిలో ఉంచుతా



కోల్కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీతో తనకు ఉన్న అనుబంధాన్ని టీమిండియా మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ వివరించాడు. ఇటీవల కేకేఆర్ మెంటార్గా గంభీర్ బాధ్యతలు అందుకున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2024 టైటిల్ రేసుకు కోల్కతాను సిద్ధం చేస్తున్నాడు. గత సీజన్లో లక్నో సూపర్ జెయింట్స్కు గంభీర్ మెంటార్గా పనిచేశాడు. లక్నో జట్టు ప్లేఆఫ్స్ చేరడంలో అతడు కీలకపాత్ర పోషించాడు. కానీ, గతేడాది డిసెంబర్లో జరిగిన వేలానికి ముందే లక్నో ఫ్రాంచైజీని గంభీర్ వదిలిపెట్టాడు. తిరిగి కేకేఆర్ గూటికి చేరాడు. కెప్టెన్గా కోల్కతాకు గంభీర్ రెండు సార్లు టైటిల్ అందించాడు. 2012, 2014 సీజన్లలో జట్టును విజేతగా నిలిపాడు. ఇప్పుడు అదే మ్యాజిక్ను ఈ సీజన్లోనూ రిపీట్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. అయితే తాను కేకేఆర్లో అడుగుపెట్టినప్పుడు బాలీవుడ్ స్టార్ హీరో, కేకేఆర్ యజమాని షారుక్ ఖాన్ చెప్పిన మాటలను గంభీర్ గుర్తుచేసుకున్నాడు. విజయాన్ని అందించినా, విచ్ఛిన్నం చేసినా.. ఏదైనా ఫర్వాలేదని షారుక్ ఖాన్ తనతో అన్నాడని గంభీర్ తెలిపాడు. తమ మెంటార్ బాధ్యతల నుంచి తప్పుకునే సమయానికి కేకేఆర్ను మెరుగైన స్థితిలో ఉంచుతానని మాట ఇచ్చాడు. "నేను కఠినమైన వ్యక్తిని. అయితే ముందుగా కేకేఆర్ యజమాని షారుక్ ఖాన్, సీఈవో వెంకీ మైసూర్కు థ్యాంక్స్ చెప్పాలి. ఎందుకంటే వాళ్లు ఎంతోకాలం నా కుయుక్తులను, మొండితనాన్ని భరించారు. నిజాయితీతో మేం పోరాడతామని వాళ్లకి తెలుసు. ఎలా ఓడాలో, ఎలా గెలవాలో తెలుసు. షారుక్ ఖాన్ గతంలోనూ ఇప్పుడూ నాతో ఒకే మాట చెబుతున్నాడు. 2011లో కేకేఆర్కు వచ్చిన నాతో 'ఇది నీ ఫ్రాంచైజీ, విజయం లేదా విచ్ఛిన్నం అయినా ఫర్వాలేదు' అన్నాడు. భవిష్యత్తులో ఏమవుతుందో నాకు తెలియదు. కానీ నేను ఇక్కడ నుంచి వెళ్లే సమయానికి కేకేఆర్ మెరుగైన స్థితిలో ఉంటుంది" అని గంభీర్ పేర్కొన్నాడు.

# నాణ్యమైన ప్లేయర్లు ఉన్నారు



మరో మూడు రోజుల్లో ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ టీమ్స్ బలబలాల గురించి మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. టీమిండియా మాజీ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ఆర్సీబీ, సీఎస్కే, ఎస్ఆర్హెచ్ జట్ల గురించి మాట్లాడాడు. స్టార్ క్రికెటర్లు ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లి ఈ సీజన్లో సత్తాచాటుతారని పేర్కొన్నాడు. మరోవైపు మాజీ క్రికెటర్ మిథాలీ రాజ్ సన్రైజర్స్ హైదరాబాద్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. టీ20 ప్రపంచకప్లో భారత జట్టు నుంచి కోహ్లిని తప్పిస్తారని వస్తున్న వార్తలపై ఎమ్మెస్కే ప్రసాద్ పరోక్షంగా బదులిచ్చాడు. వరల్డ్ కప్లో కోహ్లి తప్పక ఉంటాడని పేర్కొన్నాడు. "టీ20 వరల్డ్ కప్లో భారత్కు కోహ్లి ఎంతో కీలకం. అతడి నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఐపీఎల్ వేదికగా సెలక్టర్లు భావించరు. కోహ్లి ఫామ్ కారణంగా ఎప్పుడూ జట్టుకు దూరం కాలేదు. కుటుంబ కారణాలతోనే అతడు టీమిండియాకు దూరమయ్యాడు.

సుదీర్ఘకాలం నుంచి అతడు ఫామ్లో ఉంటున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్లోనూ అతడు సత్తాచాటుతాడు. సన్రైజర్స్ హైదరాబాద్ గురించి మిథాలీ రాజ్ మాట్లాడుతూ .. ఎస్ఆర్హెచ్లో ఎంతో మంది నాణ్యమైన విదేశీ ప్లేయర్లు ఉన్నారని, వాళ్లలో నలుగురును ఎంపిక చేయడమే అసలైన సమస్య అని అన్నారు."కొత్త కెప్టెన్, కొత్త ప్లేయర్లపై ఎస్ఆర్హెచ్ యాజమాన్యానికి అంచనాలు భారీగా ఉంటాయి.

కానీ వాళ్లలో మ్యాచ్కు నలుగురు విదేశీ ప్లేయర్లను ఎంపిక చేయడమే చాలా ముఖ్యం. జట్టులో ఎంతో మంది నాణ్యమైన ప్లేయర్లు ఉన్నారు" అని మిథాలీ రాజ్ పేర్కొంది. విదేశీ ప్లేయర్లతో పాటు దేశీయ ప్లేయర్ల బౌలింగ్ యూనిట్ స్ట్రాంగ్గా ఉంటే సన్రైజర్స్కు తిరుగుండదని పేర్కొన్నది.

# ముంబయి ఇండియన్స్కు వుడ్



మరో మూడో రోజుల్లో ఐపీఎల్ సందడి మొదలుకానుంది. మార్చి 22న నుంచి ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభంకానుంది. అయితే ఆటగాళ్ల గాయాలతో ఫ్రాంచైజీలు అయోమయంలో పడ్డాయి. ప్రారంభంలో కొన్ని మ్యాచ్లకు దూరమైనా తర్వాతి మ్యాచ్లకు గాయపడ్డ ఆటగాళ్లు తిరిగికోలుకుని వస్తారని కొన్ని ఫ్రాంచైజీలు భావిస్తున్నాయి. మరోవైపు అప్పటివరకు ఎదురుచూడకుండా రిప్లేస్మెంట్తో కొత్త ఆటగాళ్లను మరికొన్ని ఫ్రాంచైజీలు జట్టులోకి తీసుకుంటున్నాయి. తాజాగా ముంబై ఇండియన్స్ ఇలాంటి నిర్ణయాన్నే తీసుకుంది. గాయపడిన ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ బెరెన్డార్ఫ్ స్థానంలో ఇంగ్లండ్ పేసర్ ల్యూక్ వుడ్ను జట్టులోకి తెచ్చింది. దీని గురించి సోమవారం అధికారిక ప్రకటన చేసింది. కనీస ధర రూ.50 లక్షలతో ల్యూక్ వుడ్ను ముంబయి సొంతం చేసుకుంది. 28 ఏళ్ల ల్యూక్ వుడ్ ఎడమ చేతి వాటం పేసర్. రెండు వన్డేలు, మూడు టీ20లు ఆడాడు. ఎనిమిది వికెట్లు తీశాడు. ల్యూక్ ఎకానమీ రేటు అంత గొప్పగా ఏమీ లేదు. 9.67తో పరుగులు సమర్పించుకున్నాడు. కానీ లెఫ్ట హ్యాండర్ పేసర్ అవ్వడం, పాకిస్థాన్ సూపర్ లీగ్లో ఫర్వాలేదనిపించే ప్రదర్శన చేయడంతో ల్యూక్ను ముంబై జట్టులోకి తీసుకుంది. ల్యూక్ను తీసుకోవడానికి మరో కారణం కూడా ఉంది. శ్రీలంక ప్లేయర్ దిల్షాన్ మధుశంక గాయపడటం. ఇటీవల రూ. 4.60 కోట్లు వెచ్చించి సొంతం చేసుకున్న ఈ ఎడమచేతి వాటం పేసర్ మధుశంక తొడకండరాల సమస్యతో బాధపడుతున్నాడు.

# సన్రైజర్కు బ్యాడ్ న్యూస్

## నయా ఆల్రౌండర్ హసరంగ ఐపిఎల్కు దూరం?

మరో మూడు రోజుల్లో క్రికెట్ పండగ మొదలుకానుంది. మార్చి 22 నుంచి ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభంకానుంది. ఈ ఏడాది ట్రోఫీని ముద్దాడాలని సన్రైజర్స్ హైదరాబాద్ కసిగా బరిలోకి దిగుతోంది. జట్టు కూర్పుపై కసరత్తులు మొదలుపెట్టింది. ఆటగాళ్ల కఠోర సాధన చేస్తున్నారు. ప్రాక్టీస్ మ్యాచ్లతో సన్నద్ధమవుతున్నారు. అయితే ఎస్ఆర్హెచ్కు భారీ షాక్ తగిలింది. నయా ఆల్రౌండర్ వానిందు హసరంగ ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్లకు దూరం కానున్నాడు. ఈ శ్రీలంక ఆల్రౌండర్ ఏప్రిల్ 5వ తేదీ వరకు జట్టుకు అందుబాటులో ఉండట్లేదు. బంగ్లాదేశ్తో జరగనున్న టెస్టు సిరీస్ నేపథ్యంలో లీగ్కు కొన్ని రోజులు దూరంకానున్నాడు. గతేడాది ఆగస్టులోనే హసరంగ టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చాడు. కానీ ఏమైందో తెలియదు, మనసు మార్చుకుని తన రిటైర్మెంట్ను వెనక్కి తీసుకున్నాడు. దీంతో బంగ్లాదేశ్ టెస్టు సిరీస్కు హసరంగను శ్రీలంక బోర్డు ఎంపిక చేసింది. మార్చి 22 నుంచి బంగ్లా-లంక మధ్య రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది.

రెండో టెస్టు మార్చి 30 నుంచి ఏప్రిల్ 3వరకు కొనసాగుతుంది. మరోవైపు ఆ లోపు సన్రైజర్స్ హైదరాబాద్ మూడు మ్యాచ్లు ఆడనుంది. మార్చి 23న కోల్కతా నైట్ రైడర్స్, మార్చి 27న ముంబై ఇండియన్స్, మార్చి 31 గుజరాత్ టైటాన్స్తో ఎస్ఆర్హెచ్ పోటీపడనుంది. ఏప్రిల్ 5న చెన్నై సూపర్ కింగ్స్తో మ్యాచ్ ఉంది. టెస్టు సిరీస్ ముగిసిన వెంటనే హసరంగ హైదరాబాద్తో చేరినా పనిభారం దృష్ట్యా అతడు సీఎస్కే పోరుకు కూడా అందుబాటులో ఉండటం కష్టమే. బంతి, బ్యాటుతో మ్యాచ్ను మలుపు తిప్పే సామర్థ్యం ఉన్న హసరంగ జట్టుకు దూరమవ్వడం ఎస్ఆర్హెచ్కు ప్రతికూలాంశమే. ఆర్సీబీ వదులుకోవడంతో వేలానికి వచ్చిన హసరంగ కోసం సన్రైజర్స్ రూ.1.50 కోట్లు ఖర్చు పెట్టింది. భారీ డిమాండ్ ఉన్న అతడిని హైదరాబాద్ జాక్పాట్తో తక్కువ ధరకే సొంతం చేసుకుంది. కానీ కీలక మ్యాచ్లకు అతడు దూరమవ్వడం జట్టుకు ఎదురుదెబ్బే. సన్రైజర్స్ హైదరాబాద్: ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), ఎయిడెన్ మార్క్రమ్, అబ్దుల్ సమద్, రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, హెన్రిచ్ క్లాసెన్, మయాంక్ అగర్వాల్, అన్మోల్ప్రీత్ సింగ్, ఉపేంద్ర యాదవ్, నితీష్ రెడ్డి, షాబాజ్ అహ్మద్ (ట్రేడ్), అభిషేక్ శర్మ, మార్కో జేన్సన్, వాషింగ్టన్ సుందర్, సాన్విర్సింగ్ , భువనేశ్వర్ కుమార్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, నటరాజన్, ఫజహక్ ఫరూఖీ, ట్రావిస్ హెడ్, వానిందు హసరంగ, జయదేవ్ ఉనద్కత్, ఆకాశ్ మహరాజ్ సింగ్, జాతవేద్ సుబ్రమణ్యన్.





## సబలెంక భాగస్వామి

# హఠాన్మరణం

టెన్నిస్ స్టార్ అరెనా సబలెంక వ్యక్తిగత జీవితంలో విషాదం చోటుచేసుకుంది. ఆమె బాయ్‌ఫ్రెండ్ ఐస్ హాకీ మాజీ ఆటగాడు కొన్‌స్టాంటిస్ కోల్‌స్తోవ్ హఠాన్మరణం చెందాడు. 42 ఏళ్ల వయసులో అతను కన్నుమూసాడు. బెలారస్ హాకీ ఫెడరేషన్ మంగళవారం ఈ వార్తను ధృవీకరించింది. కోల్త్సోవ్ ఆకస్మిక మరణం తమను తీవ్ర విషాదంలో ముంచివేసిందని పేర్కొంది. అతడి కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది.

# టైటిల్ గెలవకపోతేనేం..

## స్మృతి మంధాన ఆసక్తికర వ్యాఖ్యలు



టీమిండియా దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లితో తనను పోల్చడం సరికాదని భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన పేర్కొంది. జాతీయ జట్టు తరఫున కోహ్లి సాధించిన విజయాలు వెలకట్టలేనివని కొనియాడింది. కేవలం టైటిల్ గెలవడం ఒక్కటే గొప్ప కెప్టెన్ అన్న పదానికి నిర్వచనం కాదంటూ తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టింది. కాగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంఛైజీకి అందని ద్రాక్షగా ఉన్న ట్రోఫీని స్మృతి మంధాన అందించిన విషయం తెలిసిందే. ఐపీఎల్తో పాటు మహిళల కోసం బీసీసీఐ నిర్వహిస్తున్న వుమెన్ ప్రీమియర్ లీగ్లో ఆర్సీబీని విజేతగా నిలిపింది. 2024లో ఆర్సీబీకి టైటిల్ అందించింది. పదహారేళ్లుగా ఆర్సీబీతోనే ఉన్న విరాట్ కోహ్లికి సాధ్యం కాని ఘనతను స్మృతి సాధించింది. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య పోలికల గురించి ప్రస్తావనకు రాగా స్మృతి మంధాన హుందాగా స్పందించింది. మా ఇద్దరిని పోల్చి చూడటం సరైంది కాదు. ఆయన సాధించిన విజయాలు గొప్పవి. ఎంతో మందికి కోహ్లి ఆదర్శం. టైటిల్ గెలిస్తేనే గొప్ప కెప్టెన్ అంటే ఒప్పుకోను. విరాట్ని గౌరవించడం కూడా మనకు గౌరవం లాంటిదేనని భావిస్తా. ఇక మా ఇద్దరి జెర్సీల వెనకాల 18 ఉండటాన్ని కూడా పెద్దగా పోల్చి చూడాల్సిన పనిలేదు. అది కేవలం వ్యక్తిగత ఎంపిక మాత్రమే. నా పుట్టినరోజు 18న కాబట్టి నేను ఆ నంబర్ను నా జెర్సీ మీద వేయించుకున్నా. అంతేగానీ ఆ నంబర్ వేసుకున్నంత మాత్రాన నా ఆటను విశ్లేషించే తీరు మారకూడదు. టైటిల్ గెలవనంత మాత్రానా వారి ప్రదర్శనను తక్కువ చేసి చూడకూడదు. ఆర్సీబీ అనేది ఒక ఫ్రాంఛైజీ. ఇక్కడ మహిళా, పురుష జట్లను వేర్వేరుగానే పరిగణించాలి అని స్మృతి మంధాన మంగళవారం మీడియాతో వ్యాఖ్యానించింది.



# ధోని ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ కెప్టెన్

చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) సారథి ఫాఫ్ డుప్లెసిస్ ప్రశంసల జల్లు కురిపించాడు. ధోనీ ఆల్టైమ్ గ్రేటెస్ట్ కెప్టెన్ అని కొనియాడాడు. 2024 సీజన్ నేపథ్యంలో అధికారిక బ్రాడ్కాస్టర్తో మాట్లాడిన ఫాఫ్ డుప్లెసిస్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ధోనీ సారథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడటం తన కెరీర్ను మలుపు తిప్పిందని గుర్తు చేసుకున్నాడు. ధోనీపై విజయం సాధించాలనుకున్నా.. అతనిపై ఉన్న గౌరవంతో ఓడించలేమని చెప్పుకొచ్చాడు. 'మహేంద్ర సింగ్ ధోనీ ఆల్టైమ్ గ్రేటెస్ట్ కెప్టెన్. కొన్నేళ్ల పాటు అతని సారథ్యంలో ఆడే అవకాశం వచ్చినందుకు అదృష్టంగా భావిస్తున్నాను. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడటం నా కెరీర్ను మలుపు తిప్పింది. ధోనీని చూసినప్పుడల్లా ఆయన నాకు ఓ పెద్దన్నలా అనిపిస్తాడు. ఎవరైనా ఆయనను ఓడించాలనుకుంటారు. కానీ ఓడించలేరు. ఎందుకంటే అతనిపై ఉన్న గౌరవం అలాంటిది.'అని ఫాఫ్ డుప్లెసిస్ చెప్పుకొచ్చాడు. మార్చి 22న ఐపీఎల్ 2024 సీజన్కు తెరలేవనుండగా తొలి మ్యాచ్లోనే ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్ కింగ్స్తో ఆర్సీబీ తలపడనుంది. ఈ క్రమంలోనే ధోనీపై ఫాఫ్ డుప్లెసిస్ ( ) ప్రశంసల జల్లు కురిపించాడు. ఇక గతేడాదిలానే తమ జట్టు విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ మ్యాక్స్ వెల్ చెలరేగుతాడని ఫాఫ్ డుప్లెసిస్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఐపీఎల్కు ముందు ఎప్పుడూ మ్యాక్స్వెల్ అసలు సత్తాను చూడలేదని చెప్పాడు. ఆర్సీబీ తరఫున గతేడాది అతను నిలకడగా బ్యాటింగ్ చేశాడని, ఈ ఏడాది కూడా అదే జోరును కొనసాగిస్తాడని ఆశిస్తున్నట్లు పేర్కొన్నాడు.

# టిల్లు స్క్వేర్ నుంచి పాట



స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ 'డీజే టిల్లు' చిత్రంతో సంచలన బ్లాక్బస్టర్ను అందుకున్నాడు. ఆ సినిమాలో ఆయన పోషించిన టిల్లు పాత్ర యువతలో కల్ట్ ఫాలోయింగ్ను సంపాదించుకుంది. టిల్లుగా సిద్ధు పంచిన వినోదాన్ని ప్రేక్షకులు అంత తేలికగా మరిచిపోలేరు. టిల్లు మాటలు, చేష్టలు ప్రేక్షకుల హ్యాఎదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఇప్పుడు 'డీజే టిల్లు' చిత్రానికి సీక్వెల్ గా 'టిల్లు స్క్వేర్' వస్తోంది. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి.. టిల్లుని, అతని చేష్టలను తిరిగి వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచాయి. 'టిల్లు స్క్వేర్' నుంచి ఇప్పటికే విడుదలైన 'టికెటే కొనకుండా', 'రాధిక' పాటలు విశేష ఆదరణ పొందాయి. యూట్యూబ్ లో మిలియన్ల కొద్దీ వ్యూస్ తో సంచలనం సృష్టించాయి. తాజాగా ఈ చిత్రం నుంచి 'ఓ మై లిల్లీ' అనే పాట విడుద లైంది. సోమవారం వారం సాయంత్రం హైదరాబాద్లోని ఏఎంబీ మాల్లో అభిమానుల కోలాహలం మధ్య జరిగిన వేడుకలో ఈ పాటను విడుదల చేశారు. అచ్చు రాజమణి స్వరపరిచిన 'ఓ మై లిల్లీ' మెలోడీ సాంగ్ కట్టి పడేస్తోంది. గాయకుడు శ్రీరామ్ చంద్ర తన మధుర స్వరంతో ఆలపించారు. చేశాడు.



# అదరగొట్టిన భగత్ బ్లేజ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ పేరు వింటేనే చాలు ఫ్యాన్స్లో ఫుల్ క్రేజ్ . ప్రస్తుతం పవన్ ప్రధాన పాత్రలో, డాషింగ్ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్టైనర్ ఉస్తాద్ భగత్ సింగ్. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన గబ్బర్ సింగ్ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు అదే రిజల్ట్ ను రిపీట్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.తాజాగా భగత్ స్ బ్లేజ్ అంటూ వీడియో ను రిలీజ్ చేశారు. పొలిటికల్ టచ్ తో కూడిన ఈ పవర్ ఫుల్ వీడియో లో డైలాగ్స్ బాగున్నాయి. ఫ్యాన్స్ కి ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఈ చిత్రం కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో శ్రీ లీల హీరోయిన్ గా నటిస్తుంది. ఫుల్ మాస్ డైలాగ్స్ అన్నీ పొలిటికల్ డైలాగులతో అదిరిపోయింది. నీరేంజ్ ఇది అంటూ విలన్ పవన్ కి గ్లాస్ పడేసి డైలాగ్ చెప్పగా పవన్ దానికి ధీటుగా గాజు పగిలేకొద్ది పదునెక్కుద్ది అంటూ డైలాగ్ చెప్పి ఫ్యాన్స్ని హుసారెక్కిస్తున్నారు. గ్లాస్ అంటే సైజ్ కాదు సైన్యం కనిపించని సైన్యం.

# కంగువ టీజర్ రిలీజ్



నేషనల్ అవార్డ్ విన్నర్, స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ పాన్ వరల్డ్ మూవీ 'కంగువ' టీజర్ రిలీజైంది. ఈ టీజర్ విజువల్ వండర్ గా ప్రేక్షకుల్ని సర్ ప్రైజ్ చేసింది. కంగువ పాత్రలో సూర్య పోరాట యోధుడిగా కనిపించి ఆకట్టుకున్నారు. పులితో సూర్య చేసిన ఫైట్ సీక్వెన్స్ స్క్రీన్ మీదే చూడాలని అనిపించేలా ఉంది. హార్స్ ఫైటింగ్, బిగ్ షిప్ వార్ సీన్స్ తో వరల్డ్ సినిమా హిస్టరీలోని ఎపిక్ వార్ మూవీస్ ను 'కంగువ' టీజర్ గుర్తు చేసింది. హై క్వాలిటీ విజువల్స్ ను దేవిశ్రీ ప్రసాద్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ మరింత ఎలివేట్ చేసింది. ఉధిరన్తో కంగువ చేసిన రూత్ లెస్, ఫెరోషియస్ ఫైట్ టీజర్లో హైలైట్ గా నిలిచింది. ఈ సినిమా కోసం హీరో సూర్య పడిన శ్రమంతా ఆయన మేకోవర్, క్యారెక్టర్లో రిఫ్లెక్ట్ అయ్యింది. 'కంగువ' సినిమాను భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంత ర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ డేట్ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.

# ఓం భీమ్ బుష్ సెన్సార్ పూర్తి

శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, శ్రీ హర్ష కొనుగంటి, యువి క్రియేషన్స్ , వి సెల్యులాయిడ్ కాంబినేషన్లో మోస్ట్ అవైటెడ్ మూవీ ఓం భీమ్ బుష్ మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్కి సిద్ధంగా ఉంది, ఓవర్సీస్ , కొన్ని ఇతర



ప్రాంతాలలో 21న ప్రీమియర్లు ప్రదర్శించబడతాయి. ఈలోగ ఈ చిత్రం సెన్సార్ ఫార్మాలిటీ ని పూర్తి చేసి / సర్టిఫికేట్ను అందుకుంది. ఓం భీమ్ బుష్ పర్ఫెక్ట్ సమ్మర్ ఔటింగ్, ఇది యూత్ అండ్ ఫ్యామిలీ ఆడియన్స్ను సమానంగా ఆకట్టుకోనుంది. కాలేజ్లో బ్యాంగ్ బ్రోస్ ఫన్ ధమా కాతో సినిమా ప్రారంభమవు తుంది, ఆ తర్వా త భైరవపురం గ్రామంలో క్రేజీ రైడ్ ఉంటుంది. ఎంటర్టైన్మెంట్తో పాటు, సినిమా చివర్లో భారీ ఎమోషన్తో ఊహించని ట్విస్ట్తో అద్భుతంగా వుంటుంది. సినిమాలో హై ఎంటర్ టైన్ మెంట్ తో పాటు కాన్సెప్ట్ చాలా కొత్తగా ఉంటుంది. హిలేరియస్ వన్-లైనర్లు మరింతగా అలరించను న్నాయి. శ్రీవిష్ణు కామిక్ టైమింగ్, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ హిలేరియ పాత్రలు మేజర్ ఎట్రాక్షన్స్. రిపోర్ట్స్ పూర్తిగా పాజిటివ్గా ఉండడంతో మరో 3 రోజుల్లో సమ్మర్ ట్రీట్ అందించేలా భారీ అంచనాలతో సినిమా విడుదల కానుంది.

# ఏప్రిల్ మూడో వారంలో టెనెంట్



పొలిమేర2 బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత సత్యం రాజేష్ కథానాయకుడిగా నటిస్తున్న ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్ 'టెనెంట్'. వై.యుగంధర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ బ్యానర్ పై మోగుళ్ళ చంద్రశేఖర్ రెడ్డి నిర్మిస్తున్నారు. రవీందర్ రెడ్డి .ఎన్ సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ట్రైలర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రజెంట్ జనరేషన్లో మహిళలు ఎంత అప్రమంతంగా ఉండాలో తెలియజేసేలా చాలా విలువైన కంటెంట్తో పాటు ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లింగ్ ఎలిమెం ట్స్తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. సమ్మర్ స్పెషల్ గా ఏప్రిల్ మూడో వారంలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. మేఘా చౌదరి, చందన పయావుల, భరత్ కాంత్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సాహిత్య సాగర్ సంగీతం అందిస్తున్నారు. జెమిన్ జోమ్ అయ్యనేత్ డీవోపీ కాగా విజయ్ ముక్తవరపు ఎడిటర్.

## ఎఫ్ టీ పీ సి ఇండియా, తెలుగు సినిమా వేదికగా

# మురళీమోహన్ స్వర్ణోత్సవ వేడుక



సీనియర్ నటులు మురళీ మోహన్ చలన చిత్ర పరిశ్రమలో అడుగిడిగి 50 సంవత్సరాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ అఫ్ ఇండియా మరియు తెలుగు సినిమా వేదిక సంస్థలు ఘనంగా సత్కరించాయి. సంస్థ అధ్యక్ష కార్యదర్శులు చైతన్య జంగా, వీస్ విజయ్ వర్మ పాకలపాటి, నిర్మాతల మండలి అధ్యక్షులు దామోదర ప్రసాద్, సెక్రటరీ ప్రసన్న కుమార్, వ్యాపార వేత్త కోగంటి సత్యం మరియు 20 మంది యువ కథానాయకుల సమక్షంలో పండితుల వేదమంత్రాల మధ్య మురళి మోహన్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మురళి మోహన్ మాట్లాడుతూ... అట్లూరి పూర్ణచంద్రరావు గారి చేతుల మీదుగా 33 వ ఏట కళామతల్లి ఆశీస్సులు పొందిన తాను నటునిగా, వ్యాపార వేత్తగా విజయవంతంగా రాణించానని, ఈ క్రమంలో తనకు తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృజ్ఞతలు తెలువుకొంటున్నాని అన్నారు. ఇదే వేదికపై ఇటీవల జరిగిన ఎన్నికలలో వీరశంకర్ అధ్యక్షునిగా విజయం సాధించిన తెలుగు దర్శకుల సంఘం కార్యవర్గాన్ని మరియు శుభోదయం సుబ్బారావు నేతృత్వంలో విజయం సాధించిన తెలంగాణ మూవీ టెలివిజన్ అండ్ డిజిటల్ ఆర్టిస్టు యూనియన్ నూతన కార్యవర్గాన్ని మురళి మోహన్ సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

# ఐదు భాషల్లో ఆదిపర్వం ట్రైలర్






లక్ష్మీ మంచు ప్రధాన పాత్రలో నటించిన సోషియో ఫాంటసీ మల్టీ లింగ్యుల్ ఫిలిం "ఆదిపర్వం". ఈ చిత్రానికి సంజీవ్ మేగోటి దర్శకుడు. రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్విికా ఆర్ట్స్, ఎ.ఐ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్త నిర్మాణంలో ఐదు భాషల్లో ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఈ చిత్రం 1974 నుంచి 1992 మధ్య జరిగే పీరి యాడిక్ డ్రామాగా తెరకెక్కింది. సోమవారం ఐదు భాషల్లో ట్రైలర్ విడుదల చేశారు. తెలంగాణ ఎఫ్.డి.సి ఛైర్మన్ ఎన్. గిరిధర్ చేతుల మీదుగా ఆదిపర్వం తెలుగు ట్రైలర్ విడుదలైంది. జడ్చర్ల ఎమ్మెల్యే జె అనిరుధ్ రెడ్డి తమిళ ట్రైలర్, ప్రముఖ దర్శకులు నీలకంఠ కన్నడ ట్రైలర్, ప్రముఖ రియల్టర్ శిల్పా ప్రతాప్ రెడ్డి మలయాళ ట్రైలర్, చిత్ర సమర్పకులు రావుల వెంకటేశ్వర్ రావు హిందీ ట్రైలర్ విడుదల చేశారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్, బిల్డర్ కైపా ప్రతాప్ రెడ్డి, నటీనటులు ఢిల్లీ రాజేశ్వరి, సత్య ప్రకాష్, శివ కంఠమనేని, వెంకట్ కిరణ్, జెమినీ సురేష్, ఆదిత్య ఓం, శ్రీజిత ఘోష్, సీనియర్ జర్నలిస్టులు ప్రభు, ఆర్.డి.ఎస్ ప్రకాష్, సినిమాటోగ్రాఫర్ ఎస్.ఎస్. హరీష్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఘంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అతిధులంతా సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. లక్ష్మీ మంచు మాట్లా డుతూ... "నాకు సంజీవ్ గారు కథ చెప్పినప్పుడు ఇంత పెద్ద సినిమా తక్కువ సమయంలో ఎలా చేస్తారని అనుకున్నా. పోస్టర్ చూస్తుంటే నేను ఇన్ని క్యారెక్టర్లు చేశానా అనిపిస్తుంది. నవ రసాలు, అన్ని రకాల ఎమోషన్స్ ఈ సినిమాలో ఉన్నాయి. అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. మా దర్శకుడు చాలా స్వీట్ పర్సన్. మా నిర్మాతలు కోరుకున్న దాని కంటే ఎక్కువ విజయం సాధించాలని కోరుతున్నా" అని అన్నారు.

# కలియుగం పట్టణంలో ట్రైలర్



నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం కలియుగం పట్టణంలో. డిఫరెంట్ కాన్సెప్ట్తో రాబోతోన్న ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్ రెడ్డి చూసుకున్నారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్లు నిర్మించిన ఈ చిత్రం మార్చి 29న రాబోతోంది. ఈ క్రమంలో సోమవారం నాడు ట్రైలర్ను ఘనంగా లాంచ్ చేశారు. వీడు ఉండాల్సింది ఇక్కడ కాదు.. మెంటల్ హాస్పిటల్లో అంటూ సాగే ఈ ట్రైలర్లో యాక్షన్, లవ్, క్రైమ్, థ్రిల్లర్ ఇలా అన్ని అంశాలను చూపించారు. నంద్యాలలో జరిగే హత్యల చుట్టూ ఈ కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. నల్లమల ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్లో ఏదో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ను అల్లుకుని కథను రాసినట్టుగా కనిపిస్తోంది. ఏ యుగంలో అయినా తల్లిని చంపే రాక్షసుడు పుట్టలేదమ్మా అని హీరో చెప్పే ఎమోషనల్ డైలాగ్ బాగుంది. అన్ని రకాల ఎమోషన్స్తో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఈ ట్రైలర్ ఉంది. ఇక ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో.. నిర్మాతలు కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్లు మాట్లాడుతూ.. మా కలియుగం పట్టణంలో సినిమా అంతా కూడా కడపలోనే తీశాం. దర్శకుడు రమాకాంత్ రెడ్డి చెప్పిన కథ నచ్చడంతో ఈ ప్రాజెక్ట్ను నిర్మించాం. మా సినిమా చాలా బాగా వచ్చింది. మా హీరో విశ్వ కార్తికేయ మాకు ఎంతో సపోర్ట్గా నిలిచారు. ఆయుషి పటేల్ పాత్రకు ప్రాణం పోశారు. మా చిత్రం మార్చి 29న విడుదల కానుంది. మా సినిమాను ప్రేక్షకులు చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



అనన్య అందాలు

# మెర్సి కిల్లింగ్ ఫస్ట్ లుక్




సాయి సిద్ధార్థ్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్1 గా తెరకెక్కిన సినిమా మెర్సి కిల్లింగ్ సాయి కుమార్, పార్వతీ శం, ఐశ్వర్య, హారిక ప్రధాన పాత్రల్లో సిద్ధార్థ్ హరియల, మాధవి తాలబత్తుల నిర్మిస్తున్న ఈ సినిమాకు శ్రీమతి వేదుల బాల కామేశ్వరి సమర్పిస్తున్నారు. సూరపల్లి వెంకటర మణ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకు జి.అమర్ సినిమాటోగ్రాఫి అంది స్తుండగా ఎం.ఎల్. రాజా సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ను యువ హీరో ఆకాష్ పూరి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆకాష్ పూరి మాట్లాడుతూ... మెర్సి కిల్లింగ్ టైటిల్ చాలా ఆసక్తికరంగా ఉంది, మోషన్ పోస్టర్ లో కాన్సెప్ట్ బాగుంది, ఇలాంటి కాన్సెప్ట్తో వస్తోన్న సినిమాలు తప్పకుండా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. మంచి ప్రొడక్షన్ వాల్యూస్తో రాబోతున్న ఈ చిత్రం హైదరాబాద్, కాకినాడ, ఉప్పాడ, అరకు వంటి అందమైన లొకేషన్స్లో చిత్రీకరించడం జరిగింది.

# సంజన అన్నే దర్శకత్వంలో క్రైమ్ రీల్

అన్నే క్రియేషన్స్ బ్యానర్ పై సంజన అన్నే దర్శకత్వం వహిస్తున్న సినిమా క్రైమ్ రీల్. పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించిన సంజన అన్నే ఈ సినిమాతో దర్శకురాలిగా మారడం విశేషం. ఇటీవల ఈ చిత్ర పోస్టర్ ను సినిమాటోగ్రఫీ మినిష్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విడుదల చేశారు. ఇటీవల విడుదలైన క్రైమ్ రీల్ మూవీ పోస్టర్ కు విశేష స్పందన లభించింది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ డబ్బింగ్ వర్క్స్ స్టార్ట్ అయ్యాయి. త్వరలో ఈ సినిమా టీజర్ ను యూనిట్ విడుదల చేయనున్నారు. సిరి చౌదరి, పింక్ పాక్ సూర్య, జబర్దస్త్ అభి, భారత్ ప్రధాన పాత్రలో తెరకెక్కబోతున్న ఈ సినిమా సీట్ ఎడ్జ్ థ్రిల్లర్గా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది, బాబు కొల్లాబత్తుల సినిమా టోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాకు సాగర్ ఉదగండ్ల ఎడిటర్గా వర్క్ చేస్తు న్నారు. రచన, దర్శకత్వం సంజన అన్నే గా వ్యవహరిస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.